స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/Vj NO.49
ఉదయం
• • •

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ మంగళవారం 3-4-90 సంపుటం: 77 సంచిక: 3 పుటలు: 8 వెం:రు.1.30పైసలు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

322242



రేపే భద్రాద్రి రాముని కళ్యాణ మహోత్సవం! ఫొటో : కొల్లూరి వెంకట్

ఆరుమాసాలలోగా పంజాబ్ ఎన్నికలు

ఐ.ఎ.ఎఫ్.విమానప్రయాణంలో, ఏప్రిల్ 2: ఆరు నెలలలోగా పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రయత్నం చేస్తుంది. ఈలోగా ఆ రాష్ట్రంలో, రాష్ట్రపతి పాలన పొడిగించేందుకు ప్రయత్నించాము, అని ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ తెలియజేశారు.

పునేలో స్వల్పవ్యవధి పర్యటన అనంతరం ప్రధాని రాత్రి బాగా పొద్దుపోయిన మీదట ఐ.ఎ.ఎఫ్. విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ విలేఖర్లతో సంభాషిస్తూ, యిందు నిమిత్తం అన్ని వర్గాల సహకారం అవశ్యకం అని పేర్కొన్నారు.

పంజాబులో ఇటీవలి వర్గాలలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే, రాజకీయ కార్యకలాపాలు పెచ్చిన ప్రోత్సాహకర సూచనలు కూడా వ్యక్తం అయినై " చిట్ట చివరికి ప్రాధాన్యం పొందే అంశం అదే" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

పరిపాలనా నిర్వహణ వ్యవస్థా, పోలీస్‌వారూ నిరంతర అప్రమత్తత నిఘా వహించవలసి వుంది. "టెర్రరిస్టు గ్రూప్‌లను బలపరిచే విదేశీ శక్తులు, హింసా దౌర్జన్యకాండను ఉధృతం చేయవలసిందిగానూ, మతోద్రిక్త పరిస్థితి ఏర్పడేట్లు చేయవలసిందిగానూ వారికి ప్రబోధించినట్లు కూడా మాకు సమాచారం చేరింది. " అని ప్రధానమంత్రి వివరించారు.

టెర్రరిస్టు హింసాకాండ విషయంలో మద్దతుతో వ్యవహరించాలని పాలనా నిర్వహణ యంత్రాంగానికీ, పోలీస్ వారికీ ఆదేశించడంజరుగుతోంది. సరే, అది అలా వుంచి, విచ్ఛిన్నకర

శక్తుల దుష్టపన్నగాలను వమ్ము చేసేందుకు జాతీయ శక్తులన్నీ సమీకరించబడటం చాలా అవశ్యకం అని ప్రధాని వివరించారు.

జాతీయ ప్రంట్ ప్రభుత్వానికి తన పార్టీ మద్దతును ఉపసంహరించాలని అకాలీదళ్ (మాన్) అధ్యక్షుడు శ్రీ సిమ్రంజిత్‌సింగ్ మాన్ నిర్ణయాన్ని గురించి వ్యాఖ్యానించమని కోరగా, ప్రధాన మంత్రి "ఆ మర్నాడే శ్రీ మాన్ ప్రభుత్వాన్ని గురించి ఏదో మంచి మాట అనిన సంగతి మీరు గమనించలేదా?" అని అన్నారు.

అకాలీదళ్‌లోని ఒక వర్గంలో ప్రభుత్వం "సంభాషణలు" జరుపుతున్నదనే అభిప్రాయం "తప్పు" అని ప్రధాని అన్నారు. "శ్రీ బాదల్ తదితరులతోనూ, మేము మాట్లాడుతున్నాము" అని అన్నారు.

కాశ్మీర్ విషయంలో మెరుగైన పరిస్థితి తీసుకుని రావటానికి ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తున్నదని చెప్పి అంతకుమించి వివరించేందుకు మాత్రం నిరాకరించారు. అక్కడ రాజకీయ కార్యకలాపాలు ఏవయినా సాగించేందుకు ఇంకా కొంత కాలం పడుతుంది, అని ప్రధాని చెప్పారు.

హింసాకాండ పోలింగ్ కేంద్రాల దురాక్రమణ సంఘటన దిరవిలా ఎన్నికల నిర్వహణను రద్దు చేసిన మేఘాలయ అసెంబ్లీ నియోజకవర్గం వ్యవహారంలో జనతాదళ్ దృఢవైఖరి అవలంబించలేదనే మాటను, ప్రధాని అంగీకరించలేదు.

ప్రప్రథమంగా అధికార పార్టీయే మొత్తం ఆ నియోజకవర్గంలో "రీపోలింగ్" జరపాలనే కోర్కెను గట్టిగా కోరిందని ఆయన చెప్పారు. హింసాకాండ జరిగిన ఆరోపణల గురించి దర్యాప్తునకు ఉత్తర్వు చేయవలసిందిగా దేశీయాంగ మంత్రి, హర్యానా ప్రభుత్వానికి వ్రాశారు కూడా అని ప్రధాని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి జవాబుకోసం, ప్రభుత్వం ఎంతకాలం వేచి

(మిగతా 8వ పేజీలో)

స్పీకర్‌పై ఆగ్రహంతో మైసూరారెడ్డి రాజీనామాయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : శాసన సభలో స్పీకర్ శ్రీ పి. రామచంద్రారెడ్డి తనను మాట్లాడనీయకుండా ఆక్షేపణకరంగా ప్రవర్తించారని నిరసనను ప్రకటిస్తూ కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యుడు శ్రీ ఎమ్.వి. మైసూరారెడ్డి సోమవారంనాడు రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు.

పెట్రోలు ధర పెంపు గురించి సభలో మాట్లాడబోతుండగా స్పీకర్ తనను మాట్లాడనీయకుండా అడ్డుకున్నారని నిరసన ప్రకటిస్తూ సభ బైటకు వచ్చిన శ్రీ మైసూరారెడ్డి రాజీనామాకు రంగం సిద్ధం చేశారు. ఆయన రాజీనామా పత్రాన్ని టైప్ చేయించిదానిని తెలిపేందుకు విలేకర్ల సమావేశం కూడా ఏర్పాటు చేశారు.

విశాఖ 'దేశం'లో ముదిరినముసలం

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (నవ వార్త): విశాఖనగర పాలక సంఘానికి శనివారం జరిగిన స్థాయీసంఘం ఎన్నికల్లో పాలక తెలుగుదేశం కార్పొరేటర్ల ఓటమి ఫలితాలు విశాఖ నగర తె.దే.ను ఒక కుదుపుకుదుపే పేశాయి.

ఈ సంఘటనపై మేయర్ శ్రీ డి.వి. సుబ్బారావు రాజీనామా చేయడం ఆ పార్టీలో భూకంపం సంభవించినట్లయింది. సర్వత్రా కలకలం బయలుదేరింది.

ఈసందర్భంగా ఆదివారంసాయంత్రం జరిపిన తె.దే. పార్టీ సమావేశంలో గందరగోళం చెలరేగింది. పార్టీలో క్రమశిక్షణ కొరవడిందని కార్పొరేటర్లందరినీ ఒక త్రాటిపైన నడిపించడంలో నాయకత్వం విఫలమయ్యిందని కార్యకర్తలు

కార్పొరేటర్ల రాజీనామా?

ఆరోపించారు. పార్టీ అయోమయంలో పడిందని వాపోతున్నారు.

కార్యకర్తలు కార్పొరేటర్లను నిందలు, తిట్లతో దుమ్మెత్తిపోశారు. ఈ నిందల మధ్య కార్పొరేటర్లు మాట్లాడలేక రాజీనామాకు పూనుకున్నారు. కార్పొరేటర్ల రాజీనామాలు మున్సిపల్ కమిషనర్‌కు అందచేస్తారని నగర తె. దే. అధ్యక్షుడు శ్రీ గంగిరెడ్డి చెప్పారు. పార్టీలో క్రమశిక్షణా రాహిత్యానికి బాధ్యత వహిస్తూ నగర తె.దే. పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శ్రీ గంగిరెడ్డి ప్రకటించారు.

ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో శ్రీ గంగిరెడ్డికి అవగాహన కొరవడినట్లున్నది. ఏ విషయంలోనూ ఆయన నిర్దిష్టంగా చెప్పలేకపోతున్నారు.

ఈలోగా మేయరు రాజీనామా వార్త దావానంలా ఢిల్లీ రాజధానికి కూడా ప్రాకింది.

హైదరాబాద్ నుండి 'దేశం' నేత శ్రీ ఎన్.టి. రామారావు, తె.దే. నాయకులు శ్రీ చంద్రబాబునాయుడు, మేయర్ శ్రీ సుబ్బారావును రాజీనామా చేయవద్దన్నారని, అయినా మేయర్ తన రాజీనామాను అంగీకరించవలసిందిగా వారిని కోరినట్లు తెలిసింది.

ఉపసంహరణకు డి.వి.పై సర్వత్రావత్తిడి

మరో పైపు ఈ విషయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి శ్రీ చెంగారెడ్డి తొలుత కమిషనర్‌తోను, తరువాత మేయర్‌తోనూ సంభాషించారని, విశాఖ నగరాభివృద్ధికి అత్యున్నత సేవలందిస్తున్న శ్రీ సుబ్బారావును రాజీనామా చేయవద్దని ముఖ్యమంత్రి కోరుతున్నారని మంత్రి శ్రీ చెంగారెడ్డి చెప్పినట్లు తెల్సింది.

ఇదిలా ఉండగా ఢిల్లీ నుంచి రాజ్యసభ సభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారయణ మేయర్ శ్రీ సుబ్బారావుతో టెలిఫోన్‌లో మాట్లాడినట్లు, రాజీనామా ఉపసంహరించుకోనవలసిందిగా కోరినట్లు కూడా తెల్సింది. గతంలో శ్రీ సుబ్బారావుపై శ్రీ ద్రోణంరాజు మేయర్ పదవికి పోటీ పడిన విషయం పాఠకులకు విదితమే.

కమిషనర్‌వి కార్యాలయంలో విచారించగా కార్పొరేటర్ల రాజీనామాలు తనకు చేరలేదని చెప్పారు. కాగా నగరంలో సర్వత్రా మేయర్ రాజీనామా ఉపసంహరించుకోవాలని, స్థాయీ సంఘం ఎన్నికల్లో మేయర్‌కు ప్రమేయం లేదని అభిప్రాయపడుతున్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. పదవతి రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ

(మిగతా 8వ పేజీలో)

కాశ్మీర్‌పై ప్రధానికి జగ్‌మోహన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ పేడిక్కడ ప్రధాని శ్రీ వి పి సింగ్‌ను కలుసుకొని రాష్ట్రంలో శాంతి భద్రతల తాజా పరిస్థితిని వివరించారు

ప్రధాన మంత్రితో ఆయన 45 నిముషాల సేపు సమావేశం జరిపారు రాష్ట్రంలో తిరుగుబాటు కార్యకలాపాలను అణచివేయడానికి భద్రతా యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేస్తూ తాను గైకొన్న చర్యలను శ్రీ జగ్‌మోహన్ ప్రధానమంత్రికి వివరించినట్లు తెలుస్తోంది

జమ్మూ-కాశ్మీర్ విమోచన వ్రతంటుకులాలు చెందిన 12 మంది విద్రోహాల కోసం తీవ్రంగా వేటాడుతున్నారు ఈ విద్రోహాలు 12 మంది మార్చి 27 రాత్రి శ్రీనగర్ సెంట్రల్ జైలు నుండి పరారయ్యారు

కాశ్మీర్ పరిస్థితి గురించి కేంద్ర నాయకులతో చర్చించడానికి శ్రీ జగ్‌మోహన్ ఆదివారం వాడిక్కడికి చేరుకున్నారు

దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్‌ను గవర్నర్ విన్నవే కలుసుకొని చాలాసేపు మాట్లాడారు సరిహద్దులలో భద్రతా దళాలు గట్టిగా నిఘా వేసి వున్నాయనీ, పాక్ ఆక్రమిత కాశ్మీరులో శిక్షణ పొందుతున్న విద్రోహులపై కూడా భద్రతాదళాలు కన్నువేసివుంచాయనీ శ్రీ జగ్‌మోహన్ ప్రధానమంత్రికి చెప్పినట్లు తెలుస్తోంది

పెట్రోలుపై అమ్మకంపన్నుతగ్గదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : కేంద్ర ప్రభుత్వం పెట్రోలుధర పెంచినందుకు పెట్రోలుపై అమ్మకం పన్నును తగ్గించాలని అధికార, ప్రతిపక్ష సభ్యులు చేసిన డిమాండ్‌ను సోమవారంనాడు శాసనసభలో వాణిజ్యపన్నులు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి తోసిపుచ్చారు.

పెట్రోలుపై అమ్మకంపన్ను పెంచకుండా ప్రస్తుతం వున్న పన్నురేటునే కొనసాగిస్తామని మంత్రి సభకు హామీ యిచ్చారు.

శాసనసభ 304 నిబంధనక్రింద శ్రీయుతులు ఎన్. సంతోష్‌రెడ్డి, పి. వెంకటరావు, వి. రామభూపాల్ చౌదరి, శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, ఎర్రంనాయుడు, కె. రామిరెడ్డి, శ్రీమతి ఎన్. ఉమా వెంకట్రామిరెడ్డి ప్రభృతులు యిచ్చిన నోటీసుకు మంత్రి సమాధానంగా పై విషయాన్ని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెట్రోలుపై అమ్మకం పన్నును తగ్గించడం ఎంతమాత్రం సమంజసంకాదని, మన రాష్ట్రానికి ఆదాయవనరులలో అమ్మకంపన్ను ప్రధానమైందని, కేంద్రప్రభుత్వం పెట్రోలు ధరలు పెంచిన తరువాత ఏ రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్నును తగ్గించలేదని మంత్రి తెలిపారు.

మన రాష్ట్రానికి, కర్నాటక రాష్ట్రానికి పెట్రోలు అమ్మకంపన్ను లీటరుకు 26 పైసలు తేడా వుందని మంత్రి తెలిపారు.

పెట్రోలు లీటరుధర మద్రాస్‌లో రు. 11-10 పైసలు, బెంగుళూరులో రు. 11-27 పైసలు, కొచ్చిన్‌లో రు. 10-86 పైసలు, విశాఖపట్నంలో రు. 11-56 పైసలు, హైద్రాబాద్‌లో రు. 11-93 పైసలు ఉన్నదని మంత్రి వివరించారు.

శ్రీమతి ఉమా వెంకట్రామిరెడ్డి పెట్రోలు ధర లీటరుకు రు. 1-25 పైసలు పెరిగినందున ద్విచక్ర, త్రిచక్ర వాహనాలవారు ఇబ్బందులు పడుతున్నారని లీటరుకు రు. 12-50 పైసలు అయిందని, మధ్యతరగతి సామాన్య ప్రజలకు భారం లేకుండా ఉండటానికి అమ్మకంపన్ను తగ్గించాలని కోరారు.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అమ్మకపువన్ను మన రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నదని, దానిని తగ్గిస్తే అందరికీ మేలు కలుగుతుందని అన్నారు.

శ్రీ ఎర్రమ నాయుడు (కాంగ్రెస్) కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్‌లో పెట్రోలుధర విపరీతంగా పెంచడంవల్ల మధ్యతరగతివారు ఇబ్బంది పడుతున్నారని, పెట్రోలుధర తగ్గించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని అన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ	ఏప్రిల్ 2:	102.2

అక్కినేనికి అవార్డు

హైదరాబాద్, ఏప్రిల్ 2: ప్రముఖ సినీ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ రంగానికి చేసిన సేవలకుగాను 1989వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాకరమైన రమణమతి వెంకయ్య అవార్డు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవార్డు క్రింద రు. 50వేలు నగదు బహుమతి అందజేస్తారు.

ఈనెల 7వ తేదిన విశాఖపట్నంలో జరుగనున్న వార్షిక చలనచిత్ర అవార్డుల ఉత్సవంలో డాక్టర్ అక్కినేనికి ఈ అవార్డు ప్రదానం చేస్తారు.

ఎం.పి.మనుమని కిడ్నాప్‌పై దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2: మాజీ మంత్రి, పెదపల్లి లోక్‌సభ సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి మనుమడు వికాస్ కిడ్నాప్ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నదని, ఈ కేసు దర్యాప్తు దశల విషయాలను వెల్లడించటం సమంజసంగా ఉండదని రెవెన్యూ, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ కె. సమరసింహారెడ్డి సోమవారం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ శంకరరావు మాజీ మంత్రి శ్రీ వెంకటస్వామి మనుమడు వికాస్ కిడ్నాప్ సంఘటనను సభ దృష్టికి తీసుకురాగా మంత్రి పై విధంగా ఒక ప్రకటన చేసారు.

గతనెల 31వ తేదీన ఉదయం 8.20గంటల ప్రాంతంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 3వ తరగతి చదువుతున్న వికాస్ కిడ్నాప్‌కు గురైన విషయం వాస్తవమని, ఈ విషయంలో దర్యాప్తు జరుగుతున్నదని, దుండగులు 3చక్రాల వాహనంలోను, నాలుగుచక్రాల వాహనంలోను వచ్చారని అంటున్నారని, ఈ విషయంలో సందేహాలు ఉన్నాయని, ఈరోజు ఎం.పి. శ్రీ వెంకటస్వామితో తాను మాట్లాడానని, దర్యాప్తు ఎట్లా ఆయన సంతృప్తిని వ్యక్తం చేసారని మంత్రి తెలిపారు.

వడగళ్ల వానపై రేపు ప్రకటన:

రాష్ట్రంలో వడగళ్లవాన ఎక్కడెక్కడ సంభవించిందో వివరాలను తెప్పించుకొని రేపు శాసనసభలో ప్రకటన చేస్తానని రెవెన్యూ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి తెలిపారు.

జీరో అవర్‌లో ఎం.సి.పి.ఐ. సభ్యుడు శ్రీ ఎం. ఓంకార్ వరంగల్ జిల్లాలో వడగళ్ల వానను సభ దృష్టికి తీసుకువచ్చారు.

వరంగల్ జిల్లా రంగసాయిపేటలో ఈనెల 1వతేదీ రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి సత్యసాయి అబ్రాసీ ఫ్యాక్టరీలో 4గురు వ్యక్తులు మరణించారని, ఒక లక్ష 50వేల రూపాయల విలువగల సారా దగ్ధం అయిందని, ఈ విషయంలో దర్యాప్తు జరుగుతున్నదని రెవెన్యూ మంత్రి శ్రీ సమరసింహారెడ్డి శాసనసభలో తెలిపారు.

వికాస్ కేసులో క్లూలు దొరికాయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 2: ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన ఎం.పి. శ్రీ జి. వెంకటస్వామి మనుమడు వికాస్ కిడ్నాప్ కేసులో కొన్ని 'క్లూ'లు దొరికాయని పోలీసులుతెలిపారు. అతి త్వరలో కిడ్నాప్ సస్పెన్స్ తొలగిపోతుందని వారు చెప్పారు.

ఇదిలా ఉండగా, వికాస్ క్షేమంగా ఉంటాడని పోలీసు అధికారులు భావిస్తున్నారు.

పంజాబ్‌లో 13 మంది మృతి

చండీగర్, ఏప్రిల్ 2 : పంజాబ్‌లో గతరాత్రి 10 మంది తీవ్రవాదులతో సహా 13 మంది మరణించారు.

చనిపోయిన తీవ్రవాదులలో 5 గురి మృతదేహాలను సోమవారం ఉదయం ఫిరోజ్‌పూర్ జిల్లా లమోరాగ్రామం వద్ద పోలీసులు కనుగొన్నారు.

తరన్ తరన్ పోలీసుజిల్లా అలో ఖర్ గ్రామంలో ఒకసింగ్ అనే వ్యక్తిని తీవ్రవాదులు కాల్చివేసారు.

సహకారఎన్నికల్లో హస్తం పైచేయి

నెల్లూరు, ఏప్రిల్ 2 (నవ వార్త): కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా శ్రీ తాతా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

పాలకవర్గానికి ఎన్నుకొన్న ముగ్గురు కోఆప్షన్ సభ్యుల్లో నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జె.కె. రెడ్డి అభ్యర్థికి ఒకటి, మంత్రి శ్రీ జనార్దనరెడ్డి అభ్యర్థికి ఒకటి, శ్రీ చంద్రమోహన్‌రెడ్డికి చెందిన అభ్యర్థికి ఒకటి దక్కాయి.

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గానికి సోమవారం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 'ఎ', 'బి' గ్రూపులకు ఉన్న 4స్థానాల్లో, 18స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. వీటిల్లో 15 కాంగ్రెస్‌కు, 2 తెలుగుదేశానికి, 1 సి.పి.ఎం.కు దక్కాయి.

'ఎ' గ్రూపు 10 డైరెక్టర్ల స్థానాలకు శ్రీయుతులు తాళ్ళూరి రమణయ్య నాయుడు, మామిళ్ళపల్లి శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పోతల వెంకటకృష్ణారెడ్డి, దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, చిల్లకూరు చెంచు కృష్ణారెడ్డి, అల్లంపాటి పార్థసారథిరెడ్డి, లేపూరు పరమేశ్వరరెడ్డిలు ఎన్నికయ్యారు. వీరంతా కాంగ్రెస్‌వారు. కాగా రెండు స్థానాల్లో తె.దే.కు చెందిన శ్రీ రొడ్డ వెంకట రమణారెడ్డి, శ్రీ వాలి వెంకటయ్య చౌదరిలు ఎన్నికయ్యారు.

'ఎ' గ్రూపులో బి.సి.కి ఉన్న రెండు స్థానాల్లో శ్రీ శాయిరాజు వెంకటసుబ్బరాజు, శ్రీ కె. రంగయ్యలు గెలిచారు. వీరు కాంగ్రెస్ వారు. 'ఎ'గ్రూపు ఎస్.టి.కి ఎవరూ నామినేషన్ వేయలేదు. 'ఎ'గ్రూప్ ఎస్.సి.కి కేటాయించిన ఒక్కస్థానంలో శ్రీ పాపయ్య అనే వ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నికయిన సంగతి తెలిసిందే.

'బి' గ్రూపు ఇతరులకు కేటాయించిన ఒక్క స్థానంలో శ్రీ జి. జయప్రకాష్‌రెడ్డి, ఒక్క ఎస్.సి. స్థానానికి శ్రీ పాముల రమణయ్య, ఎస్.టి. ఒక్కస్థానానికి శ్రీ భూపతి నరశింహం, బి.సి. రెండుస్థానాల్లో శ్రీ తాతా నాగేశ్వరరావు, శ్రీ పముజుం దశరథరామయ్య (సి.పి.ఐ.)లు గెలిచారు.

ఈ ఎన్నికల్లో ఆనం వివేకానందరెడ్డి వర్గీయులు ఘోర పరాజయాన్ని చవిచూశారు. అలాగే వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి సోదరుడు శ్రీ ఎన్. పద్మనాభరెడ్డి కూడా పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ ఎక్కువగా జరిగింది. ఇది తెలుగుదేశంలో ఎక్కువ వోటు చేసుకుంది. ముఠా తగాదాలే దీనికి కారణం. అలాగే కాంగ్రెస్‌లోకూడా క్రాస్ ఓటింగ్ జరిగింది.

సోమిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

ముగాబే విజయం

హారారే, ఏప్రిల్ 2 : గత వారం జరిగిన సాధారణ ఎన్నికలలో రాబర్ట్ ముగాబే జింబాబ్వే అధ్యక్ష పదవికి తిరిగి ఎన్నికయ్యారు.ఆయనకు 78.3 శాతం ఓట్లు పడ్డాయని ఆదివారం ఇక్కడ అధికారికంగా ప్రకటించారు. ఆయన మరో ఐదేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.

ముగాబే ప్రత్యర్థి ఎడ్గార్ టెకెరెకె 16 శాతం ఓట్లు పడ్డాయని టాప్ చెల్లడించింది. ఎడ్గార్ ప్రధాన ప్రతిపక్షమైన జింబాబ్వే ఐకోద్యమ స్టీరింగ్ కమిటీ నాయకుడు.

మహారాష్ట్రకు చెందిన ఉల్కాన్‌లో ఎన్.ఎస్.సి. పరీక్ష రాస్తున్న సంగీతాపాటిల్‌ని కొందరు యువకులు పెట్రోల్‌పోసి చంపారు. ఏ 'చిత్రంలో సంగీతాపాటిల్, విచారంతో ఉన్న తల్లి, తండ్రి, చెల్లెలు, బంధువులను చూడవచ్చు. మహారాష్ట్ర పోలీసులు సంగీతాపాటిల్ బాయ్‌ఫ్రెండ్ అయిన హరీష్‌పాటిల్‌కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

హరిష్‌పాటిల్‌తో కొంతకాలంగా చనువుగా ఉన్న సంగీత, పేరొక యువకునిపట్ల ప్రేమగా ఉండడంతో హరీష్‌పాటిల్ ఇంతటి అకృత్యానికి పాల్పడ్డాడని మహారాష్ట్ర పోలీసులు అనుకుంటున్నారు. ఈ ఘోరకృత్యానికి ఏ విధమైన రాజకీయ సంబంధాలు లేవని మహారాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ వి.కె. సరాట్ అన్నారు. సంగీతా తండ్రి విజయ్ ఒక ప్రముఖ కాంట్రాక్టర్.

-శాంతి

సంగీతాపాటిల్ హత్య మనసంస్కృతికిమచ్చ

బొంబాయి, ఏప్రిల్ 2 : ఉల్కాన్‌నగర్‌లో ఎస్.ఎస్.సి. పరీక్ష వ్రాయలో శుక్రవారం సంగీతా పాటిల్ (16) దారుణహత్యానంతం మన సంస్కృతిపై చిమ్మిన నెత్తురని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

ఇది సెక్స్ మాఫియాలు విసిరిన సవాల్ అని ఆయన అన్నారు.

పట్టపగలు బహిరంగ ప్రదేశంలో జనం మౌనప్రేక్షకులుగా వున్న సమయంలో ఒక విద్యార్థినిని సజీవదహనం చేయడం అందోళనకరమని,సిగ్గుచేటని అన్నారు.

ఈ ఘోరకృత్యం పాంతకులు హరీష్ పటేల్, అతని సహచరులు చేసిన నేరం మాత్రమే కాదని, భారత పౌరులందరూ ఈ దారుణహత్యకు ఏకోక్ష బాధ్యులని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ హత్య అత్యంత వికృతరూపంలో మానవ హక్కుల ఉల్లంఘన అని, రతదేశంలో, విదేశాల్లో, మానవ హక్కుల కోసం పోరాడే సంస్థలన్నీ, స్త్రీ పురుష సమానత్వం కోసం కృషి చేసే సంస్థలన్నీ, ప్రభుత్వ, పోలీసు, న్యాయ శాఖలన్నీ తమ అంతరాత్మలో ఈ ఎన్కౌంటర్ బాధ్యతను వహించాలని, ఈ విష సంస్కృతిని వారు మూలమూపాలని ఆయన కోరారు.

ఈ అకృత్యానికి కారకులను కనుగొని, వారిని శిక్షించే వరకు సంగీతా పాటిల్ ఆదుర్యం 'మనల్ని వెంటాడుతూనే వుంటుందని ఆయన అన్నారు. ఈ దారుణ హత్యను ముఖ్యమంత్రి ప్రభుత్వ యంత్రాంగంపై సవాల్‌గా భావించడం కొంత ఉపశమనాన్ని కలిగించిందన్నారు'

మన సోదరుల పట్ల ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించడంలో మనం విఫలమైనామని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు. దోషులపై సరైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వాస్కోడిగామా పంచశతజయంతి

లిస్బన్, ఏప్రిల్ 2 : అతిత్వరలో పోర్చుగల్, సుప్రసిద్ధ నావికుడు వాస్కోడిగామా 500 వ జయంత్యుత్సవాలను ఎనుపుతుందని పోర్చుగీసు అధ్యక్షుడు శ్రీ మారియో సోర్స్ తెలిపారు.

వాస్కోడిగామా 1498 మే 20న తేదీన కాలికట్ తీరంలో అంగుళ పెట్టాడని, భారతదేశం గడ్డమీద మొదటిసారి కాలుపెట్టిన యూరోపియన్‌గా గామా ప్రసిద్ధి చెందాడని, దీనివల్ల యూరప్, ఆసియాల అభివృద్ధికి, సాంస్కృతిక విషయాల సమీపానికి స్వభావాలే ఘర్షణగా మారిపోయాయని శ్రీ సోర్స్ అన్నారు. గత రాత్రి భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ ఆయన పై విషయాలు తెలిపారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ పోర్చుగల్‌ను దర్శించిన భారతదేశనేతలలో మొట్టమొదటి వ్యక్తి. అక్కడి ఆయన వాస్కోడిగామా యాత్రా విశేషాలకు సంబంధించిన చిరాలను పరిశీలించారు.

పోర్చుగల్‌లో దిగిన వెంటనే శ్రీ ఆర్. వెంకట్రామన్ తన యాత్రను 'వాస్కోడిగామా భారతదేశాల సందర్శన ఎంతకాలం తిరిగి రావడంగా' అభివర్ణించారు. పోర్చుగీస్ అధ్యక్షుడు శ్రీ సోరెస్ గామా జ్ఞాపకార్థం ఒక ఓడ నమూనాను శ్రీ ఆర్. వెంకట్రామన్‌కి బహూకరించారు.

6న పి.సి.సి. అధ్యక్షునినియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : ఢిల్లీలో ఈ నెల 6న జరుగనున్న ఎ. ఐ. కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని నిర్ణయిస్తామని ఏ. ఐ. సి. సి. (ఐ) అధ్యక్షుడు, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తెలిపారు.

ఆదివారం రాత్రి బెంగుళూరులోని మంగుళూరు నుంచి ఢిల్లీ వెడుతూ హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో కొద్దిసేపు విలేకరులతో ముచ్చటిస్తూ పై విషయం తెలిపారు.

రాజ్యసభ ఎన్నికలలో మాజీ మంత్రి శ్రీ ఎమ్. ఎస్. హాషిం ఎన్నిక గురించి రాష్ట్రానికి వెందిన పార్లమెంటు సభ్యుడు డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి చేసిన విమర్శలు పేరు ప్రస్తావికి ఎచ్చాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు అటువంటిదేమీ లేదని శ్రీ రాజీవ్ అడుబిచ్చారు.

ఇటీవల శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ) పార్టీ అధికారం కోల్పోయిన రాష్ట్రాలలో పార్టీని పునర్వ్యవస్థీకరిస్తారా అని అడిగిన ప్రశ్నకు కొన్ని రాష్ట్రాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను తిరిగి ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

కాశ్మీర్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను, ఆ రాష్ట్ర సమస్య విషయంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ విధాన మేమిటని విలేకరులు ప్రశ్నించగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికే లనలు విధానముందా? వున్నదా? అని శ్రీ రాజీవ్ ప్రశ్నించారు. ఈ సమస్యపై తాను

రాష్ట్రపతికి, ప్రధానికి సలహాలు యిచ్చానన్నారు. 'ఫ్రంట్' ప్రభుత్వం ఎన్నాళ్ళుంటుందని అనుకుంటున్నారని అడుగగా 'నాకు తెలియదని' ఆయన సమాధానం ఇచ్చారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రెండు నెలలు అధికారంలో వుంటుందని మీరు ఒక సందర్భంలో అన్నారుకదా అని అడుగగా నేను చెప్పాను అని శ్రీ రాజీవ్ అంటూ రెండున్నర నెలలు నాటింది. అయితే ఆ ప్రభుత్వ తీరు తెన్నులను ప్రజలు చూస్తున్నారుకదా అని అన్నారు.

హర్యానాలోని మేహం ఎన్నికల విషయాన్ని గురించి ఆయనను ప్రశ్నించగా ఆ నియోజకవర్గం ఎన్నికలు జరిగినప్పటినుండి ఏదో ఒక రకమైన ఆందోళనను తమ పార్టీ చేస్తూనే వున్నదని శ్రీ రాజీవ్‌గాంధీ సమాధానం యిచ్చారు.

ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ కాంగ్రెస్(ఐ) పార్టీలో చేరబోతున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. శ్రీ దేవీలాల్‌ను ఎప్పుడైనా కలిశారా అని అడుగగా కాకతాళీయంగా ఆయన ఎదురుబడటం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వ పాలన తీరు తెన్నులను గురించి అడిగిన ప్రశ్నకు సంతృప్తికరంగానే వున్నదని సమాధానం యిచ్చారు.

ఈ రోజు రాత్రి 7-20 నిమిషాలకు భారత ఉపరాష్ట్రపతి డా. శంకర్ దయాళ్‌శర్మతో శ్రీ రాజీవ్‌గాంధీ వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో నగరానికి వచ్చారు.

విమానాశ్రయంలో యువజన కాంగ్రెస్ (ఐ) నాయకులు శ్రీ రాజీవ్‌గాంధీ జిందాబాద్, దేశ కీ నేత శ్రీ రాజీవ్ అంటూ నినాదాలు చేశారు. తొలుత ఉపరాష్ట్రపతి డా. శంకర్‌దయాళ్‌శర్మ, ఆయన సతీమణి ముకుళిత హస్తాలతో అభివాదం చేస్తూ కారులో రాజ్‌భవన్‌కు వెళ్లారు.

తర్వాత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రమంత్రులను, పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను కాంగ్రెస్ (ఐ) నాయకులను వలుకరిస్తూ, చిరునవ్వుతో పుష్పగుచ్చాలు స్వీకరిస్తూ లాంజ్ వైపుకు వస్తూండగా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు పెద్దయెత్తున స్వాగతం పలుకటానికి రావటంతో త్రొక్కిసలాట జరిగింది. పోలీసులు వారిని ప్రక్కకు నెట్టివేసారు.

ఆ తర్వాత టాప్‌లెస్ జీపులో శ్రీ రాజీవ్ ఎక్కారు. ఆయన ప్రక్కన ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి, మంత్రి శ్రీ వి. హనుమంతరావు, పి.సి.సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకరరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్ ప్రభృతులు నిలబడ్డారు.

ఆ తర్వాత ఆయన విమానాశ్రయంలో వి.ఐ.పి. లాంజ్‌లోకి వెళ్లి దాదాపు గంటలేపు రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులతోను, కాంగ్రెస్ నాయకులతోను చర్చలు జరిపారు. పార్లమెంటు సభ్యులు శ్రీమతి ఉమాగజపతి రాజు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు, శ్రీ కోట వున్నయ్య, శ్రీ కేశవరావు ప్రభృతులు శ్రీ రాజీవ్‌ను కలిశారు. చర్చలు జరిపినంత వరకు ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆయన వెంటే ఉన్నారు. అక్కడ నుండి విమానం వద్దకు వెళ్తూ ఆయన కొద్దిసేపు పత్రికా విలేకరులతో ముచ్చటించారు. ఆ సమయంలో ఆయన వెంట ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి, మంత్రి శ్రీ వి. హనుమంతరావు వున్నారు.

రాష్ట్ర మంత్రివర్గ సభ్యులతో ఏమి చర్చించారని పత్రికా విలేకరులు పదేపదే వేసిన ప్రశ్నలకు చాలా విషయాలు మాట్లాడాము. ప్రభుత్వ, పార్టీ సమస్యలను చర్చించాం. అన్ని సవ్యంగానే వున్నాయని ఆయన జవాబు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వపాలన గురించి పదేపదే విలేకరులు అడిగిన ప్రశ్నకు సంతృప్తి కరంగానే వుందని శ్రీ రాజీవ్ అంటున్నప్పుడు ముఖ్యమంత్రి చిరునవ్వులు చిందించారు.

విమానాశ్రయం చుట్టూ, వెలుపల కాంగ్రెస్ (ఐ) పార్టీ జెండాలు కన్పించాయి. శ్రీ రాజీవ్‌కు పటిష్టమైన బందోబస్తునేర్పాటు చేశారు.

తొలుత శ్రీ రాజీవ్‌కు రాష్ట్రమంత్రిమండలి, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

దళాధిపతి ఎన్నికకు వి.పి.వ్యూహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : జనతాదళ్ అధ్యక్షుడిని పార్టీ ఎం.పి.లు, ఎమ్మెల్యేలతో కూడిన ఎలక్ట్రోరల్ కాలేజీ ఎన్నుకుంటే బాగుంటుందని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ప్రతిపాదించారు.

తన ప్రతిపాదనపై అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరుతూ శ్రీ సింగ్ ఎంపీలందరికీ ఒక లేఖ రాశారు. తాను ఈ విషయమై వారిని విడివిడిగాను, ఒకేసారి అందర్ని కలుస్తానని ఆయన చెప్పారు. ఏకకాలంలో రెండు పదవులు నిర్వహించకూడదని భావించి పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఎంపీలకు తెలిపారు.

ప్రధానిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే, పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్ సింగ్, ఆహార పౌర సరఫరాల మంత్రి శ్రీ నాథూరామ్ మీర్దా, పార్టీ పదవుల్లో కూడా ఉన్న ఇతరులు తన దారినే నడిచారని శ్రీ సింగ్ తెలిపారు.

పార్టీ పదవుల ఖాళీలను ఎన్నికల ద్వారా భర్తీ చేయడం మంచి పద్ధతి అని ప్రధాని పేర్కొన్నారు. పార్టీ ఎన్నికలకు ఖచ్చితమైన తేదీని ప్రకటించాల్సి ఉందని అన్నారు. అయితే ఈ పని పార్లమెంటు సమావేశాలు అయిపోయిన తర్వాత చేయాలని ఆయన చెప్పారు. ఈ లోపుగా అధ్యక్ష పదవిని ఎవరో ఒకరు నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఖాళీగా ఉన్న అధ్యక్ష పదవులను వెంటనే భర్తీ చేయాలని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

పార్టీకి సంఖ్య కన్నా ప్రజా విశ్వాసమే పెద్ద ఆస్తి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రజా విశ్వాసాన్ని నిలుపుకోవడానికి అందరం నిజాయితీగా కలసి కృషి చేయాలని శ్రీ సింగ్ కోరారు.

ప్రధాని లేఖ సారాంశం

గౌరవనీయులైన పార్లమెంటు సభ్యులు ప్రభుత్వ విషయాలలో పాటు పార్టీ విషయాలలో చురుకుగా వ్యవహరించాల్సిన సమయమిదని నేను భావిస్తున్నాను. అందుకనే కొద్ది రోజుల్లో నేను పార్టీ ఎం.పి.లతో విడివిడిగానూ, అందరినీ ఒకేసారి కలుసుకోవాలనుకుంటున్నాను.

ఏక కాలంలో ప్రభుత్వ, పార్టీ పదవులను నిర్వహించరాదని పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన విషయం మీకు తెలుసు. శ్రీయుతులు రామకృష్ణహెగ్డే, అజిత్‌సింగ్, నాథూరామ్ మీర్దా, ఇతరులు కూడా తను పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన పదవులను వెంటనే భర్తీ చేయాల్సి ఉంది. ఇది ఎన్నికల ద్వారా చేయడం మంచి పద్ధతి. జాతీయ స్థాయిలో పార్టీ పదవులను 1989 జనవరిలో చేపట్టారు. వెంటనే అలహాబాద్ ఎన్నికలు, తర్వాత లోక్‌సభ, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఛాలెంజ్‌ను ఎదుర్కోవలసి వచ్చింది. అందువల్ల గత సంవత్సరంలో కొద్ది నెలలపాటు ఎన్నికల సవాళ్ళనెదుర్కోవడం, పార్టీ టిక్కెట్లపై నిర్ణయాలు తీసుకోవడం, ప్రచారం చేయడం జరిగింది.

దాంతో పార్టీ ఎన్నికలు నిర్వహించడానికి సమయం చిక్కలేదు. అయితే ఏర్పడి సంవత్సరం అన్నా కాని పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో నిలబడడం సంతృప్తి నిచ్చింది.

ప్రస్తుతం పార్టీ ఎన్నికలకు ఖచ్చితమైన తేదీని వెంటనే ప్రకటించాల్సి ఉంది, అది పార్లమెంటు సమావేశాల తర్వాత జరగాలి. దీనికి తగిన సమయం కోసం మీ అభిప్రాయాలను అర్థిస్తున్నాను. ఈ లోపుగా ఎవరో ఒకరు అధ్యక్షుడుగా వెంటనే భార్తీ తీసుకోవాలి. అసాగే రాష్ట్ర స్థాయిలో కూడా అధ్యక్షపదవులను వెంటనే భర్తీ చేయాలి.

ఈ రకంగా కోరుకున్నట్లయితే అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి పార్టీ ఎం.పి.లు ఎమ్మెల్యేలతో కూడిన ఎలెక్ట్రోరల్ కాలేజీని ఏర్పాటు చేయవచ్చును. అలాగే రాష్ట్రస్థాయిలో పార్టీ అధ్యక్షుడి ఎంపిక కోసం అక్కడి ఎం.పిలు ఎమ్మెల్యేలు ఎలెక్ట్రోరల్ కాలేజీని ఏర్పాటు చేయాలి.

సంగీతాపాటిల్ హత్య కేసులో 4గురి అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 2 : ఉల్వాస్‌నగర్‌లో 16 ఏళ్ల సంగీత పాటిల్‌ను సజీవదహనం చేసిన కేసులో పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

అయితే ప్రధాన నిందితుడు హరిష్ పాటిల్ ఇప్పటికీ పరారీలో వున్నాడు. అతని ఆచూకీ తెలుసుకోవడానికి ఒక పోలీసు బృందాన్ని గుజరాత్‌లోని వల్సాడ్‌కు పంపారు. హరిష్ తల్లిదండ్రులు, బంధువులను పోలీసులు ప్రశ్నించారు.

ఇద్దరు వ్యక్తులను ఆదివారం పూనేలో అరెస్టు చేశామని ఉల్వాస్‌నగర్‌లో మరో ఇద్దర్ని ముంబాయి శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మనోహర్ జోషి సమక్షంలో ఆదివారం అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

సహకారచట్టాలను సవరిస్తాం

రాజమండ్రి, ఏప్రిల్ 2 : సహకార బ్యాంకులు సమర్థవంతంగా పని చేసేందుకు సహకార వ్యవస్థ పరిధిలోకి వచ్చే చట్టాలను సవరిస్తామని సహకార శాఖ మంత్రి శ్రీ జె. సి. దివాకరరెడ్డి అన్నారు.

రాష్ట్ర సహకార రంగంలో అన్ని బ్యాంకుల్లో అవినీతి, దుర్వినియోగం ఎక్కువగా ఉంటుందన్న అపవాదును తొలగించటానికి చిత్తశుద్ధితో సహకార బ్యాంకులు కృషి చేయాలని మంత్రి కోరారు.

సమర్థవంతంగా పనిచేసే బ్యాంకుల పాలకవర్గానికి అవసరాన్ని బట్టి నూతన డైరెక్టర్లనియామక విషయంలో అధికారం ఇచ్చేందుకు ప్రభుత్వ స్థాయిలో తాను కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. స్థానిక అర్వాపురం కో. ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుచే ప్రవేశపెట్టబడిన స్వగృహ డిపాజిట్ లింక్‌డ్ లోనింగ్ పథకాన్ని నేడు మంత్రి ప్రారంభోత్సవం చేసారు. ఈ బ్యాంకు సమర్థవంతంగా పనిచెస్తున్నందుకు మంత్రి అభినందించారు.

దివాకరరెడ్డి

సహకార బ్యాంకులు సమర్థవంతంగా పనిచేసేందుకు సహకార వ్యవస్థ పరిధిలోకి వచ్చే చట్టాలను సవరిస్తామని మంత్రి చెప్పారు. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ గన్ని సత్యనారాయణమూర్తి అధ్యక్షతవహించారు. బ్యాంకు డైరెక్టర్ శ్రీ టి. ఆంజనేయులు స్వాగతం చెప్పారు. ఈ నూతన పథకం క్రింద లక్ష రూపాయల చొప్పున ముగ్గురికి రుణ సహాయం మంత్రి అందజేశారు. శాసనసభ్యులు తేతలి రామారెడ్డి (అనపర్తి), జక్కంపూడి రామమోహనరావు (కడియం) ఎ.సి.పై. రెడ్డి (రాజమండ్రి) మంత్రి వెంట ఉన్నారు. బ్యాంకు కార్యదర్శి శ్రీ సి. వి. ఎస్. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేసారు. (వి.)

బి.జె.పి.పోరాటం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఈ నెల 10వ తేదీలోగా ఢిల్లీకి రాష్ట్ర ప్రతిపత్తి యివ్వకపోతే శాంతియుతమైన పోరాటాన్ని ప్రారంభిస్తామని బి. జె. పి. ప్రకటించింది.

లొంగేది కల్ల ప్రభాకరన్

కొలంబో, ఏప్రిల్ 2 : శ్రీలంక తమిళ తీవ్రవాద నాయకుడు శ్రీ వేలుపిళ్లై ప్రభాకరన్ దాదాపు మూడు సంవత్సరాల అజ్ఞాతవాసం అనంతరం బయటకు వచ్చారని ఆదివారం ఇక్కడకు తెలియవచ్చింది. భారత్ శాంతి సేనపై గెరిల్లా పోరాటం నడిపిన ప్రభాకరన్ 1987 జులై నుండి జాఫ్నా అడవుల్లోనే వుంటున్నారు. తమిళ ఈలం విముక్తి టైగర్స్ (ఎల్. టి. టి. ఇ.) నాయకుడైన 35 యేళ్ళ ప్రభాకరన్ ఉత్తర జాఫ్నాలో తన కుటుంబ సభ్యులతో కలసి నివశిస్తున్నారని ఒక ప్రభుత్వ దినపత్రిక పేర్కొన్నది.

సాయుధులైన ఎల్. టి. టి. ఇ. పోరాట యోధులు ప్రక్కనుండగా, మిలిటరీ దుస్తులు ధరించివున్న ప్రభాకరన్ నల్లూరులో విలేకరులతో మాట్లాడుతూ తమిళులు తమ హక్కులన్నింటినీ సాధించుకునే వరకు ఎల్. టి. టి. ఇ. తన ఆయుధాలను అప్పగించే ప్రసక్తే లేదన్నారు.

ఎల్. టి. టి. ఇ. - శ్రీలంక మిలిటరీ దళాలమధ్య కాల్పుల విరమణ జరిగినప్పటికీ తమిళులకు పూర్తిరక్షణ లేదన్నారు. ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో ప్రభుత్వ దళాల ప్రత్యక్షంపై తనకు అనుమానంగా వున్నదన్నారు.

భారత సైన్యాన్ని ఓడించగల సత్తా ఎల్. టి. టి. ఇ. గెరిల్లాలకు కలదన్నారు. శ్రీలంకలో భారతసేన ఉనికిని బలపరచిన తమిళులకు ఇది ఒక గుణపాఠం కానాలన్నారు. ఎల్. టి. టి. ఇ.పై రాజకీయంగానూ, సైనికంగానూ విజయం సాధించవలేనని భారత్ గ్రహించాలని ప్రభాకరన్ పేర్కొన్నారు.

జీషన్ ఆలీ ఓటమి

చండీగఢ్, ఏప్రిల్ 2 : ఇక్కడ జరిగిన ఆసియా - ఓషియానియా గ్రూప్ 'ఎ' డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలలో భారత్ 4-1 తేడాతో గెలుపొందింది. చివరి మ్యాచ్‌లో జీషన్ ఆలీ ఓడిపోయి భారత్‌ను నిరాశ పరచాడు.

రెండవ రివర్స్ సింగిల్స్‌లో జపాన్‌కు చెందిన షుజో మాట్సుబాకా రెండు వరుస సెట్లలో 6-1, 7-6 తేడాతో భారత్‌కు చెందిన జీషన్ ఆలీని ఓడించాడు. దీనితో అన్ని మ్యాచ్‌లలో గెలవాలన్న భారత్ ఆశలు భగ్నమైపోయాయి. జపాన్ నెంబర్ వన్ క్రీడాకారుడు షుజోమాట్సుబాకా కేవలం 81 నిమిషాలలోనే విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో జీషన్ ఆలీ సర్వీసింగ్ పేలవంగావుంది. కాగా రెండు రోజులుగా సింగిల్స్ మ్యాచ్‌లోనూ, డబుల్స్‌లోనూ ఆడుతున్న షుజో మాట్సుబాకా ఏమాత్రం అలసట లేకుండా అద్భుతంగా ఆడాడు. జీషన్ ఆలీ ఆరు సర్వీయాలు డబుల్ ఫాల్ట్ చేసి చివరకు పరాజయం పొందాడు. ఏది ఏమైనప్పటికీ ఈ పోటీల్లో సీనియర్లు లేనప్పటికీ భారత్ సునాయాసంగా గెలుపొందటం హర్షదాయకం.

అంతకుముందు జరిగిన మరొక రివర్స్ సింగిల్స్‌లో శ్రీనివాసన్ వాసుదేవన్ 6-2, 6-2, స్కోరుతో జపాన్‌కు చెందిన హిడేహోతానిజవాపై అవలీలగా గెలుపొంది తన 29వ పుట్టిన రోజును 'ఘనంగా' జరుపుకున్నాడు.

భారత్‌కు 4-1 విజయం

సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నరేష్‌కుమార్

అఖిల భారత టెన్నిస్ సంఘం సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా డేవిస్ కప్ మాజీ క్రీడాకారుడు, జాతీయ బబ్బు 'నాన్ ప్లేయింగ్ కెప్టెన్' శ్రీ నరేష్ కుమార్ నియమితులయ్యారు. శ్రీ జైదీప్‌ముఖర్జీ స్థానంలో ఈ నియామకం జరిగింది. శ్రీ సుమన్ మిశ్రా, శ్యామ్ మినోత్రా సెలక్టర్లుగా నియమితులయ్యారు. టెన్నిస్ సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. కె. ఖన్నా ఈ సంగతి తెలిపారు.

ఇల్లెందులో 39మంది విద్యార్థుల డిబార్

అశ్వారావుపేట,ఏప్రిల్ 2 :(నవవార్త) : ఇల్లెందు జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలల్లో ఎస్. ఎస్.సి. పరీక్షల్లో కాపీ చేస్తూ పట్టుపడిన 39 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షలు నిర్వహణాధికారి శ్రీమతి పి. మెటిల్డా తెలిపారు.

పరీక్షలు ప్రారంభం నుండి గురువారం వరకూ వివిధ పరీక్షల్లో కాపీలకు పాల్పడిన 39 మందిని మాలీ ప్రాక్టీస్ క్రింద బుక్‌చేసి డిబార్ చేసినట్లు, వీరి పేర్లను బోర్డ్ ఆఫ్ సెకండరీ విద్యా కార్యాలయానికి పంపామని, బోర్డుపాఠీ ఎన్ని సంవత్సరాలు డిబార్ చేయాలో నిర్ణయిస్తారన్నారు.

ఇది మినహా పరీక్షలు ప్రశాంతంగా, గట్టి బందోబస్తుతో నిర్వహించినట్లు ఆమె చెప్పారు.

బ్యాంక్‌కు లబ్ధిదారు మోసం

తణుకు, ఏప్రిల్ 2 :(నవవార్త): కానూరు గ్రామంలోని ఆంధ్రాబ్యాంకులో ఇటుకల వ్యాపారం చేసుకొనుటకుగాను గ్రామోదయ పదకంక్రింద 1984లో, కేశనపల్లి డేవిడ్‌రాజు పదిహేనువేల రూపాయలు అప్పుతీసుకొని తిరిగి చెల్లించలేదు. రుణం చెల్లించకుండా బ్యాంకును మోసం చేశాడని బ్రాంచి మేనేజరు శ్రీ ఎ.కె.ఆర్. ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదుపై పెదవేగి యస్.ఐ. యస్. సత్యనారాయణ గతనెల 30వ తేదీన అరెస్టుచేసి కోర్టుకు హాజరు పర్చగా మాజిస్ట్రేటు శ్రీ బి. ఈశ్వరరావు పదిహేనురోజులు రిమాండు విధించారు.

పుష్కరణి షెడ్లద్వారా 25రూ.టిక్కెట్లుకు ప్రవేశం

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త): తిరుమలలో యాత్రికుల రద్దీని తట్టుకోవడానికి 25 రూపాయలు టిక్కెట్ తీసుకున్న భక్తులకు పాతపుష్కరిణి షెడ్ల ద్వారా ఏప్రిల్ 12 నుంచి శ్రీవారి దర్శనానికి పంపడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

సంగం డైరీపై సమగ్ర దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : వడ్ల మూడి సంగం డైరీ యాజమాన్యం మీద దుర్వినియోగం ఫిర్యాదులు ఉన్నది వాస్తవమేనని వాటి మీద సమగ్ర దర్యాప్తుకు ఉత్తర్వులు కూడా జారీచేసామని నేడు శాసనసభలో పశు సంవర్ధక శాఖా మంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శాసన సభ్యుడు శ్రీ జి. వెంకటరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 'ఇలాంగోవన్ ఏజన్సీ' పేరున కొంత మంది మోసగించి గుంటూరు జిల్లాలోని ప్రజల నుండి రు. 10 లక్షల మేరకు వసూలు చేసారని ఈ సంస్థ మీద చిలకలూరిపేట టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా రిజిస్టర్ అయిందని ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి తెలిపారు.

బి.జె.పి. సభ్యుడు శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు తెలుగుదేశం సభ్యుడు శ్రీ కె. శివప్రసాదరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆ సంస్థకు ఆకర్షితులు కావద్దని ప్రజలను కోరుతూ దినపత్రికలలో ప్రకటనలు కూడా ఇచ్చామని చెప్పారు.

అలాంటి బోగస్ ఫైనాన్స్ సంస్థలను అరికట్టేందుకు స్పెషల్ స్క్వాడ్ కూడా పనిచేస్తుందని ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

కె.సి. కెనాల్‌ను అభివృద్ధి చెయడానికి రు. 33.72 కోట్లను కేటాయించినట్లు ముఖ్యమంత్రి తరపున పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ ఆర్. వెంగారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి జి. అరుణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ సంగేసుల గ్రామం వద్ద తుంగభద్రనదిపై బ్యారేజి నిర్మాణానికి ఆ మొత్తాన్ని కేటాయించినట్లు తెలిపారు.

అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణానికి రూ. 25.50 కోట్లకు అంచనా తయారుచేసి ప్రస్తుతం రు. 3.06 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి అన్నారు.

ప్రపంచ బ్యాంక్ సహాయంతో జాతీయ జల నిర్వాహ పథకం క్రింద కొన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

కాజీపేట వద్ద ఏర్పాటు చేయాలనుకున్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మంజూరు విషయంలో రాష్ట్రప్రభుత్వం తనవంతు బాధ్యతను పూర్తిగా నిర్వహించిందని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానికోసం పంజాబ్‌లో స్థలాన్ని ఎంపిక చేసిందని ముఖ్యమంత్రి తరపున ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు శ్రీ వి. రాంభూపాల్ చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.పంచాయితీ రాజ్ సంస్థల ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ ఆర్. వెంగారెడ్డి తెలిపారు.

తెలుగుదేశం సభ్యుడు శ్రీ ఎ. మాధవరెడ్డి కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి జి. అరుణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. హెచ్.ఎం.టి. కాలనీలోని చౌకధరల దుకాణం నెం. 121 డీలర్ అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు తమకు ఎలాంటి సమాచారం అందలేదని పౌరసరఫరాల శాఖా మంత్రి శ్రీ ఎం. పద్మనాభం స్పష్టం చేసారు.

ఆయుధాలస్మగ్లింగ్‌లో పాక్ రేంజర్ల హస్తం

డాసియన్ (గురుదాస్‌పుర్), ఏప్రిల్ 2 : పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతంలో సరిహద్దు భద్రతాదళం (బి.ఎస్.ఎఫ్) జవాన్లు రేయింబవళ్లు పహరా కాస్తుండటంతో తీవ్రవాదులకు ఆయుధాల స్మగ్లింగ్‌కోసం జమ్ము, రాజస్థాన్‌లోని గంగానగర్ సరిహద్దు ప్రాంతాలపై ఆధారపడక తప్పనిస్థితి ఏర్పడింది.

జమ్ము సరిహద్దు ప్రాంతానికి 22 కి.మీ.ల దూరంలో వున్న ఈ ప్రాంత బి.ఎస్. ఎఫ్. ఇన్స్పెక్టర్ జనరల్ (పంజాబ్) శ్రీ ప్రకాష్‌సింగ్ సరిహద్దు స్థావరంలో విలేకర్లతో మాట్లాడుతూ పై విధంగా తెలిపారు. తీవ్రవాదులు మొట్టమొదట ఆయుధాలు సమకూర్చుకోడానికి ఈ ప్రాంతాన్నే వాడుకునేవారని ఆయన తెలిపారు.

ఆయుధాల అక్రమ రవాణాలో పాకిస్తాన్ రేంజర్ల హస్తం వుందనేది ఏడాదిగా మరింత స్పష్టంగా తెలుస్తోందని, కక్కర్ (ఫిరోజ్‌పుర్), దరయ మన్సూర్ (గురుదాస్‌పుర్), దిమోకె, నోత్రావాలా (ఖేమ్‌కరన్), శుక్రవారం రాత్రి ఈ ప్రాంతంలోని సరిహద్దు స్థావరాల్లో జరిగిన కొన్ని సంఘటనల ద్వారా అది రుజువైందని ఆయన అన్నారు.

రేంజర్లు తీవ్రవాదులను సరిహద్దు వరకు తీసుకువచ్చి వారు సురక్షిత మార్గాలను ఎంచుకోడానికి తోడ్పడేవారని, అనేకసార్లు తమ సరిహద్దువైపుకి వస్తున్న తీవ్రవాదులను అప్పగించేవారని, వారికి వసతి కల్పించి పాకిస్తాన్‌లోని తీవ్రవాదులతో వారికి సమావేశాలు ఏర్పాటు చేసేవారని శ్రీ ప్రకాష్‌సింగ్ తెలిపారు.

తీవ్రవాదులు ఒకోసారి సరిహద్దు ప్రాంతం గూర్చి తెలిసిన పాకిస్తాన్ జాతీయులను గైడ్లుగా పెట్టుకుని ఆయుధాల సంఖ్యానుబట్టి వారికి డబ్బు చెల్లించే వారని, రేంజర్ల సహకారంతో తీవ్రవాదులు బంగ్లాదేశ్ జాతీయులను కూడా వాడుకునే వారని ఆయన తెలిపారు. అటువంటప్పుడు తీవ్రవాదులు సరిహద్దుదాటే ముందు బంగ్లాదేశ్ జాతీయులను దాటమనిచెప్పి బి.ఎస్.ఎఫ్. జవాన్లు ఎక్క

రంజాన్ ఆంక్షలు ఉల్లంఘన: 150మంది అరెస్ట్

ఢాకా, ఏప్రిల్ 2 : రంజాన్ నెల సందర్భంగా ఇస్లాం మతస్తుల ఉపవాసల దీక్షకాలంలో బహిరంగంగా ఆహారం తీసుకోకూడదనే ప్రభుత్వ నిషేధాన్ని ఉల్లంఘించినందుకు బంగ్లాదేశ్‌లో 153 మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు శనివారం నాడు అధికారవర్గాలు వెల్లడించాయి.

ఢాకాలో ఒక భాగంలో అక్రమంగా నిర్వహిస్తున్న రెస్టారెంట్‌లో తింటున్న సమయంలో వీరిని అరెస్ట్ చేశారు.

మార్చి నెల నుండి ప్రారంభం అయిన రంజాన్ కాలంలో బహిరంగంగా తినడం, త్రాగటాన్ని ప్రభుత్వం నిషేధించింది.

విద్యుత్‌పైనే పారిశ్రామికభవితవ్యం

న్యూఢిల్లి, ఏప్రిల్ 2 : విద్యుత్ ఉత్పత్తిలో పెరుగుదలను సాధించిన రాష్ట్రాలు వస్త్రువులు, పారిశ్రామిక సరుకుల ఉత్పత్తిలో కూడా గణనీయమైన పెరుగుదలను సాధించాయి.

పారిశ్రామిక, వాణిజ్య మండలి (ఫిక్కి) అధ్యయనం ప్రకారం నికర జాతీయ ఉత్పత్తి (యన్. డి.పి.)లో పారిశ్రామికరంగం, సరుకుల తయారి రంగం వాటాలు విద్యుత్ ఉత్పత్తితో బాటు పెరిగాయి. "జాతీయ విద్యుత్ ప్రణాళిక" అనే పేరిట ఫిక్కి ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. విద్యుత్ ఉత్పత్తిలో పెరుగుదల రేటు, పారిశ్రామిక పెరుగుదల రేటు దామాషాను ఈ అధ్యయనంలో పరిశీలించారు.

గత 15 సంవత్సరాల కాలం లోమధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, పంజాబ్‌లలో విద్యుత్ ఉత్పత్తి వార్షిక పెరుగుదల 6.8నుండి 11.65 శాతం వరకు ఉన్నది. కాగా ఈ రాష్ట్రాలలో పారిశ్రామిక నికర ఉత్పత్తి 5.13శాతం నుండి 7.13శాతం వరకు వున్నది.

బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కేరళలో విద్యుత్ ఉత్పత్తిలో పెరుగుదల మందకొడిగా వున్నది. అందువల్లనే పారిశ్రామిక నికర ఉత్పత్తి కూడా ఆ ప్రకారం తక్కువ స్థాయిలోనే వున్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ లోటు పరిస్థితిని కూడా అధ్యయనం చేశారు. ఉత్తరాది ప్రాంతంలో విద్యుత్ లభ్యం ఏడవ ప్రణాళిక కాలంలో గణనీయంగా పెరిగింది. ఆరవ ప్రణాళిక చివరి నాటికి 14.07శాతం విద్యుత్ లభ్యత లోటు ఏడవ ప్రణాళికలో 5.9 శాతానికి తగ్గింది.

గత రెండు దశాబ్దాలుగా తూర్పు ప్రాంతం తీవ్రమైన విద్యుత్ కొరతలను ఎదుర్కొంటున్నది. ఏడవ ప్రణాళిక కాలంలో ఈ ప్రాంతంలో విద్యుత్ లభ్యతలో లోటు సగటున 14.2 శాతం వున్నది. బిహార్‌లో 1988-89లో ఈ లోటు 20.4 శాతం, ఒరిస్సాలో 19.8శాతం, పశ్చిమ బెంగాల్‌లో 7.7శాతం వున్నట్లు అధ్యయనంలో తేలింది.

కాగా దక్షిణాది ప్రాంతంలో విద్యుత్ లోటు చాల ప్రమాదకరంగా వున్నది. 1989-90 మొదటిభాగంలో దక్షిణాదిన లోటు 20.2 శాతానికి పెరిగింది. కేరళలో 24.4శాతం, కర్నాటకలో 22.1శాతం, తమిళనాడులో 20.3శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 16.8శాతం లోటు వున్నది.

పశ్చిమ ప్రాంతం లోటు జాతీయ సగటుకన్నా తక్కువగానే వున్నది. అయితే ఈ ప్రాంతంలో లోటు వరుసగా పెరుగుతూరావటం ఆందోళన కలిగిస్తూ వున్నది. 1984-85లో కేవలం 7శాతం మాత్రమే వున్న లోటు 1989-90లో 6.6 శాతానికి పెరిగింది.

'ఉత్కళదివస్'

భువనేశ్వర్, ఏప్రిల్ 2 : ఒరిస్సా రాష్ట్ర 54వ వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రజలు ఈరోజు 'ఉత్కళ్‌దివస్' అనే పేరుతో అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర ప్రజలకు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్ తమ శుభాకాంక్షలను తెలియచేశారు.

ఒరిస్సా రాష్ట్రం దేశానికి అందించిన ప్రముఖులు పండిట్ గోపీబంధు దాస్, మధుసూదనదాస్‌లకు రాష్ట్రపతి తమ సందేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్రం సముద్ర, ఖనిజ వనరులను ఉత్పాదక రంగంలో ఉపయోగించుకోవటంలో దేశంతో అభివృద్ధి పడంలో పయనిస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రతి వ్యక్తికీ న్యాయం, గౌరవం అనే విషయాలు పునాదులుగా సుభిక్షమైన ఒరిస్సా నిర్మాణానికి తద్వారా భద్రమైన భారత నిర్మాణానికై పాటుపడటానికి ఒరిస్సా రాష్ట్ర ప్రజలకు ఇదొక అవకాశమని ప్రధాని తమ సందేశంలో పేర్కొన్నారు.

OIL & NATURAL GAS COMMISSION

Krishna-Godavari Project, RAJAHMUNDRY

No. CE/149/Advt/89-90, dt.30-3-1990

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిష్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి.డబ్ల్యు.డి. "8" ఫారములో సీల్డు ఎటం రేటు టెండర్లు కోరబడుచున్నది.

పని పేరు	కాల పరిమితి (నెలలో)	టెండరు జారీచేయు తేదీ	టెండరు స్వీకరించు ఆఖరు తేదీ	టెండరు తెరచు తేదీ
ఎ. అంబజవాలువ వ. బి. ధరావతుసొమ్ము సెం.పి. సెక్యూరిటి డిపాజిట్ డి. టెండరు ఫీజు		సా.4 గం.ల వరకు	సా.3 గం.కు	సా.3.30 గం.కు
1	2	3	4	5	6
1.	తూర్పుగోదావరిజిల్లాలో చింతపల్లి-8 (పడమటి పాలెం గ్రామం నదీపం వద్దూళ్ళకి తెట్టిపాలెం) డ్రిల్ సైటులవద్ద మట్టితోలి నింపుట మరియు ఇంటర్నల్ హార్డెనింగ్ ఎ) రూ.1559337/- బి) రూ. 31186/- సి) రూ. 85467/- డి) రూ. 100/-	2.5 నెలలు	3-4-90 నుండి 16-4-90 వరకు	17-4-90	17-4-90
2.	కృష్ణాజిల్లా లింగాల-బి మరియు లింగాల -సి డ్రిల్ సైటులవద్దమెయిన్‌మరియు అనుబంధ (రాస్ట్)పాండేషన్ నిర్మాణము ఎ) రూ.619908/- బి) రూ. 12398/- సి) రూ. 38495/- డి) రూ. 100/-	45 రోజులు	3-4-90 నుండి 16-4-90 వరకు	18-4-90	18-4-90
3.	పశ్చిమగోదావరిజిల్లా పోడూరు-I డ్రిల్ సైటువద్ద 800ఎం.ఎం (ఇన్నరుడయా)కేసింగ్ పైపు ఏర్పాటు. ఎ) రూ.173316/- బి) రూ. 4333/- సి) రూ.15499/- డి) రూ. 25/-	7 రోజులు	4-4-90 నుండి 16-4-90 వరకు	18-4-90	18-4-90
4.	పశ్చిమగోదావరిజిల్లా కవిటం-I డ్రిల్ సైటులవద్ద 800ఎం.ఎం (ఇన్నరుడయా)కేసింగ్ పైపు ఏర్పాటు. ఎ) రూ.173316/- బి) రూ. 4333/- సి) రూ. 15499/- డి) రూ. 25/-	7 రోజులు	3-4-90 నుండి 16-4-90 వరకు	18-4-90	18-4-90
5.	పశ్చిమగోదావరిజిల్లా పోడూరు గ్రామము వద్ద డి.ఎస్.వి.కు మట్టితోలి నింపుట, హార్డెనింగు మరియు కంచె ఏర్పాటు ఎ) రూ.493118/- బి) రూ. 12328/- సి) రూ. 32156/- డి) రూ. 50/-	30 రోజులు	4-4-90 నుండి 17-4-90 వరకు	19-4-90	
6.	పశ్చిమగోదావరిజిల్లా పోడూరు-I డ్రిల్ సైటుకు ఇంటర్నల్ హార్డెనింగ్ ఎ) రూ.780184/- బి) రూ.15604/- సి) రూ.46509/- డి) రూ. 100/-	30 రోజులు	4-4-90 నుండి 17-4-90 వరకు	19-4-90	19-4-90
7.	పశ్చిమగోదావరిజిల్లా, కవిటం-I డ్రిల్ సైటుకు మట్టితోలి నింపుట మరియుకంచెఏర్పాటు. ఎ) రూ.827565/- బి) రూ. 16551/- సి) రూ. 48878/- డి) రూ. 100/-	45 రోజులు	3-4-90 నుండి 18-4-90 వరకు	20-4-90	20-4-90
8.	పశ్చిమగోదావరిజిల్లా కవిటం-I డ్రిల్ సైటుకు ఇంటర్నల్ హార్డెనింగ్ ఎ) రూ.730258/- బి) రూ. 15605/- సి) రూ. 46513/- డి) రూ. 100/-	1 నెల	3-4-90 నుండి 18-4-90 వరకు	20-4-90	20-4-90

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను సూపరింటెండింగ్ ఇంజినీరు (సివిల్) ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి వారిపేర్న ప్రతి పనికి క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా జాతీయ బ్యాంక్‌పై క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా జమ చేసి పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనగూ లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అనర్హతగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్ల కోసం పంపే దరఖాస్తుతో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

Krishna-Godavari Project, RAJAHMUNDRY

No. CE/150/Advt/89-90, dt.30-3-1990

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిష్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి.డబ్ల్యు.డి. "8" ఫారములో సీల్డు ఎటం రేటు టెండర్లు కోరబడుచున్నది.

పని పేరు	కాల పరిమితి (నెలలో)	టెండరు జారీచేయు తేదీ	టెండరు స్వీకరించు ఆఖరు తేదీ	టెండరు తెరచు తేదీ
ఎ. అంబజవాలువ వ. బి. ధరావతుసొమ్ము సెం.పి. సెక్యూరిటి డిపాజిట్ డి. టెండరు ఫీజు		సా.4 గం.ల వరకు	సా.3 గం.కు	సా.3.30 గం.కు
1	2	3	4	5	6
1.	లింగాల యేరియా వద్ద మెయిన్ (రాస్ట్)పాండేషను మరియు అనుబంధ పాండేషను నిర్మాణము ఎ) రూ.342498/ బి) రూ. 8562/- సి) రూ. 24625/- డి) రూ. 50/-	30 రోజులు	3-4-90 నుండి 7-4-90 వరకు	9-4-90	9-4-90

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను సూపరింటెండింగ్ ఇంజినీరు (సివిల్) ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి వారిపేర్న ప్రతి పనికి క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా జాతీయ బ్యాంక్‌పై క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా జమ చేసి పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనగూ లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అనర్హతగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్ల కోసం పంపే దరఖాస్తుతో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

లిథుయేనియా నాయకులు అవమానిస్తున్నారు

మాస్కో, ఏప్రిల్ 2 : లిథుయేనియా స్వాతంత్ర్య ప్రకటనను రద్దు చేసుకోవాలని, మొత్తం సమస్యలను సోవియట్ రాజ్యాంగ పరిధిలో పరిష్కరించుకునేందుకు ఫెడరల్ ప్రభుత్వంతో చర్చలకు రావాలని సోవియట్ అధ్యక్షులు శ్రీ మిహాయిల్ గోర్బచెవ్ లిథుయేనియా పార్లమెంట్‌కు శనివారంనాడు విజ్ఞప్తి చేసారు.

"లిథుయేనియా రిపబ్లిక్ నాయకులు ఎంచుకున్న మార్గం వినాశకరమైదని మరోసారి ప్రకటిస్తున్నాను. ఆమార్గం కేవలం ప్రతిష్టంభన దిశకే దారి తీస్తుంది" అని లిథుయేనియా సువ్రం సోవియట్ నుద్దేశించి చేసిన ప్రకటనలో గోర్బచెవ్ పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్‌తో సంబంధాలు తెగతెంపులు చేసుకునేందుకు రిపబ్లిక్ ప్రస్తుత నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు లిథుయేనియా ప్రజలు సాధారణ పౌర జీవనానికి, భద్రతకు ముప్పు తెస్తుంది. అందువల్ల ఇది అందరికీ ఆందోళన కలుగుచేస్తున్నది.

స్వాతంత్ర్య ప్రకటన అనంతరం ఆమోదించిన అన్ని చట్టవిరుద్ధ చర్యలను రద్దు చేసుకొనటం మంచిది. సోవియట్ పార్లమెంట్ మూడవ అసాధారణ మహాసభ తీసుకున్న నిర్ణయాలను రిపబ్లిక్ నాయకత్వం పెడచెవిన పెడుతున్నది. ఏకపక్షంగా రిపబ్లిక్ తీసుకున్న నిర్ణయాలు సోవియట్ రాజ్యాంగానికి విరుద్ధమైనవి. మొత్తం జాతిసే బహిరంగంగా సవాల్ చేసేవిగా, అవమానించేవిగా ఈ నిర్ణయాలున్నయి. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలను ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో రిపబ్లిక్ నాయకత్వం ఈ అనహేతుక నిర్ణయాలు, చర్యలను తీసుకుంటున్నది" అని గోర్బచెవ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

లిథుయేనియా నాయకులకు మరోసారి విజ్ఞప్తి చేయాలని ఫెడరల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం మేరకు గోర్బచెవ్ ఈ ప్రకటన చేశారు.

బిల్లు కాదు ఎన్నికలు జరపండి

జలంధర్, ఏప్రిల్ 2 పంజాబ్ జనతాదల్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం అమృతసర్ నుండి పార్లమెంటుకు ఇండిపెండెంట్ సభ్యునిగా వ్యవహరిస్తున్న కిర్పాల్‌సింగ్, మరో ఇద్దరు దళ్ నాయకులు 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పునః పరిశీలించాలని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఆదివారంనాడు విజ్ఞప్తి చేసారు

ఇక్కడ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, కిర్పాల్‌సింగ్, పంజాబ్ విభాగం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి జైన్‌చంద్, మాజీ శాసన సభ్యుడు హాకుంచంద్‌లు మే 11 తరువాత పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన పొడిగిస్తూ సవరణ బిల్లు తిరిగి ప్రవేశ పెట్టడానికి బదులు ప్రభుత్వం ఎన్నికలు జరపాలని కోరారు

పంజాబ్‌పై నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ విధానంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ, కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వానికి ఫ్రంటుకు తేడా లేదని వారు అన్నారు

భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో దీర్ఘకాలంపాటు ఒక రాష్ట్రాన్ని రాష్ట్రపతి పాలనలో ఉంచడం ప్రజల ప్రజాస్వామ్య హక్కులను నిరాకరించడమేనని వారు అన్నారు పెద్ద ఎత్తున విధ్వంసం, బూతల అక్రమణలు జరిగినటువంటి బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహిస్తుండగా, ఎన్నికల సమయంలో అటువంటి సంఘటనలు ఏవీ జరగని పంజాబ్‌లో ఎందుకు ఎన్నికలు జరపకూడదని వారు అన్నారు 'రాష్ట్రంలో ఎన్నికలు వాయిదా వేసేందుకు లక్షకూలంగా చేస్తున్న వాదన సమర్థనీయమైనదికాదు' అని వారు అన్నారు

ఈ విషయంపై మొండిపట్టు తగదని వామపక్ష పార్టీలకు, బి. జె. పి.కు విజ్ఞప్తి చేసారు. ఎన్నికలకు అనుమతించకుండా ఉంటూ ఈ పార్టీలు పంజాబ్ సంక్షోభంపై పరిష్కారం కనుగొనేందుకు సహకరించడం లేదని వారు అన్నారు.

'సామరస్యపథంలో నడుద్దాం'

పూనే, ఏప్రిల్ 2 దేశం అంతర్‌బహిర్ సమస్యలను ఎదుర్కొంటున్నదని, గొప్ప సోషలిస్టు నాయకుడు కీ శే శ్రీ ఎస్ ఎం జోషి చూపిన ఏకాభిప్రాయ సాధన పథంలో నడవి ఐకమత్యంతో వీటిని పరిష్కరించుకోవచ్చునని ప్రధాని శ్రీ వి పి సింగ్ అన్నారు

శ్రీ జోషి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇక్కడ ఎన్ పి కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ వి ఎ సింగ్ ప్రసంగించారు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవర్, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే, ప్రణాళిక సంఘాల ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే, పూనే మేయర్ శ్రీ బాలసాహెబ్ రౌత్, వృద్ధ సోషలిస్టు నాయకుడు శ్రీ నానాసాహెబ్ గోరే ప్రభృతులు కార్యక్రమంలో పాల్గొన్నారు

కీర్తిశేషుడు శ్రీ ఎస్ ఎం జోషి అసాధారణ గుణగణాలను శ్రీ వి.పి. సింగ్ స్మృతి పథంలోకి తెచ్చుకుంటూ అరగంట సేపు ప్రసంగించారు. అందరం ఐకమత్యంతో కాశ్మీర్, పంజాబ్ సమస్యల పరిష్కారానికి దీక్ష వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

1977లో అటు అధికార పార్టీలో గానీ, ఇటు ప్రతిపక్షంలో గానీ చేరకుండా ప్రజలను చైతన్యవంతులను చేయడానికే శ్రీ జోషి సిద్ధపడ్డారని, మహాత్మగాంధి, శ్రీ జయప్రకాష్ నారాయణ్, శ్రీ రామమనోహర్‌లోహియా వంటి నాయకుల వలె అధికార వికేంద్రీకరణ కోసం శ్రీ ఎస్. ఎం. జోషి కలగన్నారని, ఈ స్వప్నాన్ని నిజం చేయవలసిన కర్తవ్యం మన మీద ఉందని ప్రధాని చెప్పారు.

యూజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం అధికార వికేంద్రీకరణకు జాతీయ ఫ్రంట్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ, శ్రీ జోషి స్మృతికి ఈ చర్యలే విజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

దేశ సమస్యలను ఎదుర్కొనడంలో యువతరం ప్రముఖ పాత్ర వహించాలని, మహిళలకు సమాన హక్కులు యివ్వవలసిన అవసరం వుందని శ్రీ సింగ్ వక్కాణిస్తూ, రాజకీయవాదులు ఓటర్లను స్వార్థప్రయోజనాలకు ఉపయోగించుకొనడం వల్ల విచారం వ్యక్తం చేశారు.

ఓటర్లు చెరకుగడల వంటివారు. ఎన్నికలు సమయంలో రాజకీయవాదులు ఓటర్లను ఉపయోగించుకొని అవసరం తీరగానే మోలాసిస్‌లాగా దూరంగా నెట్టివేస్తారు అని శ్రీ వి.పి. సింగ్ పేర్కొన్నారు.

నేడే సోవియట్ ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లి, ఏప్రిల్ 2 : సుప్రీమ్ సోవియట్ అధ్యక్షుడు, పి.పి. ఎస్.యు. పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.లుక్యానోవ్ నాయకత్వంలోని ఉన్నతస్థాయి సోవియట్ ప్రతినిధివర్గం భారత ప్రభుత్వాధినేతలతో మాట్లాడటానికి మంగళవారం ఇక్కడకు వస్తున్నారు.

ప్రతినిధివర్గంలో సోవియట్ విదేశాంగ ప్రథమ ఉపమంత్రి యూలి దొరంట్సోవ్‌కూడా వున్నారు.

లుక్యానోవ్ గతనెల సుప్రీమ్ సోవియట్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

ప్రతినిధివర్గం ప్రధానంగా ప్రాంతీయ అంశాలపై, ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరుపుతుంది. లుక్యానోవ్ ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌ని కలుసుకుంటారు.

రుమేనియాలో ప్రదర్శనలు

బుకారెస్ట్, ఏప్రిల్ 2 : రుమేనియా తాత్కాలిక అధ్యక్షుడు రాజీనామా చేయాలని వేలాదిమంది ప్రదర్శకులు ఆదివారంనాడు ఇక్కడ దెగువ పట్టణంలో ప్రదర్శన జరిపారు.

ప్రభుత్వ భవనాలకు గట్టి భద్రతా ఏర్పాట్లు చేయగా ప్రదర్శకులు "కమ్యూనిజం డౌన్ డౌన్" అని నినాదాలిస్తూ ప్రదర్శన జరిపారు.

విక్టరీ స్క్వేర్‌లో జరిగిన ప్రదర్శనలో వక్తలు మాట్లాడుతూ ఇలీస్క్యూ కమ్యూనిస్టని ఆరోపించారు.

రష్యాలో లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ

మాస్కో, ఏప్రిల్ 2 : సోవియట్ యూనియన్‌లో మొట్టమొదటి కమ్యూనిస్టేతర పార్టి "లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ ఆఫ్ ది సోవియట్ యూనియన్ (ఐ.డి.పి.ఎస్.యు.) సోమవారం ఇక్కడ ఆవిర్భవించింది."

పార్టీ ఆవిర్భావ సమావేశానికి రష్యా, బైలోరష్యా, అర్మేనియా, కజస్తాన్, బాల్టిక్, ట్రాన్స్‌కాకషియన్ రిపబ్లిక్స్, ఎ.పి.ఎస్.ఎ.లకు చెందిన 215 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

వ్యాసనపరులతో 'వాణి' ప్రణయయాత్ర!

న్యూఢిల్లి, ఏప్రిల్ 2 : విజ్ఞానశాస్త్ర అభిమానులతోనూ, సినీలు పడి భార్యాభర్తలను దగ్గరకు చేర్చటంలోనూ విజయవంతంగా ప్రయోగాలు నిర్వహించిన ఆకాశవాణి! వారు వ్యసనపరులతో "సరిక నల్లపాల ప్రణయ యాత్ర"కు సన్నాహాలు చేస్తున్నది. వైద్యశాస్త్ర, అఖిల భారత మండల బాగాస్వామ్యంతో "రేడియో డేట్" (డి.డ్రగ్, ఎ.అల్కహాల్, టి.టొబాకో, ఇ.ఎడ్యుకేషన్) ప్రాజెక్టును ఆకాశవాణి రూపొందిస్తున్నది.

ఈ ప్రాజెక్టు క్రింద రూపొందించిన 28 భాగాల కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం పాడావు అవ్వి రేడియో కేంద్రాల నుండి 15 భాషలలో ప్రసారమవుతాయి.

ప్రారంభ, ముగింపు భాగాలుగాక మిగిలిన 26 భాగాలలో 10 భాగాలు సాధారణ, 8 భాగాలు మాదకద్రవ్యాలు, 8 భాగాలు మద్యం వ్యసనపరులకు ఉద్దేశించబడి వుంటాయి. ఏప్రిల్ 8న తేది నుండి ఈ కార్యక్రమాల ప్రసారం మొదలవుతుంది.

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యూనిట్ వివిధ కేంద్రాల ప్రోగ్రామ్ ఆఫీసర్లతో కలసి ఇవ్వాడు కార్యక్రమాలను రూపొందించటంలో నిమగ్నమై వున్నది. అంతేగాక ఈ కార్యక్రమాల ప్రచారాన్ని అంచనా వేసే వర్క్‌షాపులను నిర్వహిస్తారు.

సరైనదారిలో జగ్‌మోహన్

జమ్మూ, ఏప్రిల్ 2 జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ సరైన మార్గంలో నడుస్తున్నారనీ, ఆయనకు సంపూర్ణ మద్దతు అవసరమని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్ కె అద్వాని పేర్కొన్నారు

కాశ్మీరులోయలో కల్లోలంపై స్వీయ అభిప్రాయాలను ఆయన వ్యక్తం చేస్తూ, కాశ్మీరులో ఈ దశలో రాజకీయ పరమైన పొరపాటు తీసుకోవాలవడం సముచితం కాదన్నారు. తిరుగుబాటు దారుల పట్ల దృఢంగా వ్యవహరించడానికి గవర్నర్‌కు అవకాశం యివ్వాలన్నారు

కాశ్మీరు లోయలో ప్రస్తుత కల్లోలానికి సత్వర పరిష్కారమార్గం లేదని, విద్రోహులను ఎరివేసి, కాశ్మీరీ శరణార్థులను వ్యవస్థలలకు సంపడానికి కొంత వ్యవధి పడుతుందని శ్రీ అద్వాని పేర్కొన్నారు.

అయితే ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడానికి పాకిస్తాన్‌తో యుద్ధం పరిష్కారమార్గం కాదని ఆయన అన్నారు

జమ్మూ-కాశ్మీర్ శాసనసభను పునరుద్ధరించాలని పలువురు చేస్తున్న వాదనకు తెరదించాలని, పరిస్థితిని ఎదుర్కొనడానికి గవర్నర్ జగ్‌మోహన్‌కు పూర్తి స్వేచ్ఛా యివ్వాలని శ్రీ అద్వాని కోరారు. భారతదేశం నుండి కాశ్మీర్ వేరుకావడాన్ని జాతి ఎన్నటికీ అంగీకరించబోదని, కాశ్మీరీ విద్రోహులకు పాకిస్తాన్‌లో ఆశ్రయం లభిస్తోందనీ, విద్రోహుల కార్యకలాపాలను సమూలచ్ఛేదం చేయాలని ఆయన అన్నారు.

కాశ్మీరు లోయలో పరిస్థితి ఇప్పుడున్నంత సంక్షోభంలో ఇదివరకెన్నడూ లేదని, గవర్నర్ చాకచక్యంతో ఈ పరిస్థితిని దారికి తెస్తున్నారని ఆయన పత్రికల వారితో చెప్పారు

రాజ్యాంగం 64వ సవరణ బిల్లు ప్రవేశపెట్టే దశలోనే విగిపోవటం జనతాదల్ వైఫల్యమని, ప్రభుత్వం ఈ విషయంలో 'బరోసా'గా వ్యవహరించడంతో అవసరమైనంతమంది సభ్యులు మార్చి 30న లోక్‌సభకు రాలేదని ఆయన అన్నారు గురువారంనాడే సభ్యులందరికీ విప్ జారీచేశారని ఆయన పేర్కొన్నారు

నేపాల్‌లో పెరుగుతున్న ప్రజాందోళన

ఖాట్మాండు, ఏప్రిల్ 2 : డాక్టర్లు, నర్సులు, వైద్య విద్యార్థులు వేలాది మంది నేపాల్‌లో ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. వేలాదిమంది ప్రజాస్వామ్య వాద ప్రదర్శకులు లలిత్‌పూర్ జిల్లాలో ప్రదర్శనలు ఊరేగింపులు నిర్వహించారు. హిమాలయ పర్వత ప్రాంతాలలోని ఈ దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమం గత కొంత కాలంగా బలాన్ని పుంజుకుంటోంది.

ఖాట్మాండులోని పటాన్ ప్రాంతంలో ప్రదర్శన జరుపుతున్న వారిలో ఇరువురు పోలీసు కాల్పులలో మరణించగా మరి 20 మంది గాయపడ్డారు. పురుషులు, స్త్రీలు, పిల్లలు వీధులలోకి వచ్చి 'పోలీసు దమనకాండ నశించాలి' అని అంటూ ఊరేగింపులు జరిపారు.

దేశం మొత్తం మీద ప్రదర్శనలు జరుపుతూ సమ్మె చేస్తున్న వైద్యులు తమ కోర్కెలతో పాటు, నిర్బంధంలో ఉన్న వైద్య విద్యార్థులను విడుదల చెయ్యాలని, పౌర హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు.

ఇది ఇలా ఉండగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరహక్కుల కోసం ప్రజలు జరుపుతున్న ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేటందుకు నేపాలీ ప్రభుత్వం తక్షణమే విద్యాలయాలను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

దీనిని అవకాశంగా తీసుకుని ఉద్యమనాయకులు విద్యాలయాలను తమ ఉద్యమ కేంద్రాలుగా మలచుకున్నారు. మొదట విద్యాలయాలను మూసివేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల విద్యాలయాలను మూసివేయాలని ప్రైవేటు విద్యాలయాలకు కూడా ఉత్తర్వులు అందాయి.

దక్షిణాఫ్రికాలో మళ్ళీ భీకరయుద్ధం

జోహన్స్‌బర్గ్, ఏప్రిల్ 2 : నాటాల్ ప్రాంతంలోని పీటర్ మరిట్‌బర్గ్ సమీపాన ఎడెండలె లోయలో మళ్ళీ భీకరపోరాటం జరిగిందని రేడియో దక్షిణాఫ్రికా తెలిపింది. ఈ ఘర్షణలో ఆటోమ్యాటిక్ ఆయుధాలను ఉపయోగించినట్లు ఆ రేడియో తెలిపింది. ఈ ఘర్షణలో జరిగిన ప్రాణనష్టం గురించి వివరాలు తెలియలేదు.

పెరిగిన వేరుశనగపప్పు ధర

మద్రాసు, ఏప్రిల్ 2 వేరుశనగపప్పు సరఫరా గత వారాంతం 2200/2300 టన్నుల వరకు వుండగా అది సోమవారం 1600 టన్నులకు పడిపోయింది గురువారం సరఫరా 1700 టన్నులకు పెరిగింది అయితే శుక్రవారం 1300 టన్నులకు పడిపోయింది వేరుశనగపప్పు ధర సోమవారం రు 760/770 పలకగా బుధవారం రు 780/800కి పెరిగి శుక్రవారం 80 కేజీల పాకు రు 850కి పెరిగింది

వేరుశనగ నూనె ధర సోమవారం క్వింటాల్ రు 2350/2375 పలకగా ఉగాది అనంతరం ధర రు. 2400కి పెరిగింది. గురువారం ధర మరింత పెరిగి రు. 2500 కాగా శుక్రవారం వరకు అదే విధంగా కొనసాగింది. శనివారం క్వింటాల్ ధర రు. 2525 పలికింది.

తెలగపిండి ధర సోమవారం రు. 222 కాగా బుధవారం రు. 215/223 పడిపోయింది.

గురువారం రు. 235కి పెరిగి శుక్రవారం మరోసారి రు. 225 పడిపోయింది. శనివారం ధర అదే విధంగా కొనసాగింది.

సో

ఈ సీరియల్ సమర్పిస్తున్న వారు MINAR FANS

మరో మన్వంతరం

54

డా॥ మల్లెముంత నాగేశ్వరరావు

హిమాలయాల ఎత్తునుండి - మెరియానా ట్రెంచ్ లోతుల్లోకి తను జారిపోయినట్టు ఆమె భావన చెందింది! జీవితంలో నిమ్నోన్నతాల వ్యత్యాసం - ఇంత కటువుగా - నిన్నటికీ, ఇవ్వాళ్టికీ వుంటుందని తెలుసుకున్నాక ఆమె మనసులో వెయ్యి డైనమైట్లు ప్రేలినట్టు - తల చిటచిటలాడింది.

ఆలోచనతో నరాలు తెగిపోయి నసిపోతానేమో ఆన్నంత భయం ఆమెను ఆవహించింది! చనిపోతేనే మేలనే అభిప్రాయం అప్పుడప్పుడు ఆమె మనసులో చోటు చేసుకుంటుంది.

అలాటి క్షణాల్లో జన్మనిచ్చిన తండ్రి - జన్మనివ్వబోతున్న చిన్నారి ఆమె మహోదరంలో మెదిలేవారు. చిన్నారికి జన్మనివ్వకపోయినా, జన్మనిచ్చిన తల్లీ, తండ్రీ తనకోసం ఎంత భయావహంగా విలపిస్తారో...

నిన్న తనకు ఎట్టిన అదృష్టానికి అమాయ ఏడి నవాళ్ళు ఈరోజు బహాశా నవ్వుతూవుంటారు.

గురునాథం ఎంత దుర్మార్గుడు. కొరుకుని క్షణం చిన్న కృతజ్ఞత మాత్రా లేని కసాయి. ఏం... కాన్వెంట్సులో కడుపుతోవున్న స్త్రీ, పనిచేయగూడదా?

అతనికి తనమీద ఏదో కసివుంది!

రోజూ కాన్వెంటులో జేరినప్పుడు తనవంక ఆశగా చూసేవాడు. ఆ చూపుల్ని తను పట్టించుకొనేది కాదు. పట్టించుకొని వుంటే - అతని వశు వాంఛకు తను బలైవుంటే... ఇప్పుడు తనవీధంగా చేసేవాడుకాదు.

అతనికి బలై బ్రతికేకంటే నిర్మలంగా చచ్చిపోటంలోనే ఓ తృప్తివుంది!

ఆవేదనలో లత మనసు నిండా పిచ్చి పిచ్చి ఊహలు!

'అవినాష్!'

తన జీవితంలో ఎంత తొందరపాటు నిర్ణయం!

* * * * *

ఈరోజు తెల్లవారింది. లత మనసుకు విద్యుద్ఘాతంలాంటి షాక్!

ఆమె తల్లి చనిపోయివుంది.

లత బావురుమని ఏడ్చింది.

తండ్రి మాత్రం కన్నీరు కార్చి అతను ఓదార్చారు!

'జీవితం చరమాంకంలో ఆమె బ్రతుకు పుస్తకంలోని చివరి పేజీని చదివి - కాలం అవతలపెట్టేసింది తల్లీ - ఎందుకేడవటం! యవ్వనంలో బ్రతుకంటే ఎంత తీపో.... వృద్ధాప్యంలో మరణమంటే అంత ప్రియం. మా వయసుకు ప్రియమైనది అది... నువ్వెందుకు తల్లీ ఏడవటం!'

తండ్రి ఎంత సర్దిచెప్పినా లతకు దుఃఖం ఆగలేదు. అమ్మ తన స్థితిని ఊహించుకొనే మనసులో ఏడ్చి ఏడ్చి - మనిషిగా మరణించింది.

మరణం తనకు ప్రియమయ్యిందంటున్నాడు తండ్రి!

ఆయనకూడా ఎప్పుడో ఇలాగే - తనముందు నిర్జీవంగా మారిపోతాడు!

ఒక దరిని తల్లి మరణించిన దుఃఖం మరోదరిని తండ్రి చనిపోతాడేమోనన్న భయం. లత పసిపిల్లలా శోకించింది.

ఆరోజు మాంగల్యాన్ని అమ్మి తల్లి అంత్యక్రియలు ముగించింది లత!

* * * * *

మణిగండన్ ఆరోజు, అవినాష్‌ను, ఇతర నభ్యలను పిలిచాడు.

'భారతశాంతి సేన ముందుకొస్తోంది. ఎవరితో మేము రాజీలేని పోరాటం చేస్తున్నామో వాళ్ల కోసం అది ఎవిచేస్తూ వుంది. మాకు వ్యతిరేకంగా పోరాడుతూంది.'

ఈ పరిస్థితిలో - మేము మిమ్ముల్ని చంపి - మీ శవాల్ని దారులో ప్రతికార చిహ్నాలుగావుంచి అక్కడినుండి తప్పుకొనవచ్చు!

కానీ, అలా చంపము!

ముఖ్యంగా నానీతి అందుకు అంగీకరించదు.

మాలో కొందరు విచక్షణారహితంగా పోరాడుతున్నా నా పోరాటంలో విచక్షణ వుంది. మిమ్ముల్ని, మా పై అధికార్ల ఆదేశాల మేరకు యుద్ధ భూమిలోనే ఎదుర్కొంటాను!

ఇక్కడినుండి ఖాళీచేసే ప్రయత్నంలో మిమ్ముల్ని పూర్తిగా వదిలేస్తున్నాను...

ఎక్కడో పట్టిన గడ్డమండి, అయినవారిని స్నేహితుల్ని అందరిని వదిలి - చాలా రోజులు నా సెల్‌లో బందీలుగా ఉండిపోయారు. మాతో పోరాటం చేయటానికి వచ్చిన మీకు ఆ శిక్ష చాలు, వెళ్లండి అన్నాడు!

అతని నోటినుండి వింటున్న ఆ మాటలు ఆశ్చర్యం కలిగించాయి.

'మణిగండన్ యుద్ధనీతి, ఆ ధీరోదాత్తత....' అద్భుతం! అనితరసాధ్యం!

ఒక్కసారిగా సంతోషంతో పాలిపోక వేద్దామనుకున్నాడు!

"మణిగండా! యూ టమిల్ టైగర్!" నీ పోరాటం భారత ప్రభుత్వం దృష్టిలో, శ్రీలంక ప్రభుత్వం దృష్టిలో సంకుచితమైనా - నీ మనసు మాత్రం మహోన్నతం! మానవుకందనంటి విశాలం!

అవినాష్ మనసులో అనుకున్నాడు!

తురువాత తమకు సంబంధించినవన్నీ పాక్ చేసుకుని మణిగండన్ తన సేనతో అక్కడినుండి కదలిపోయాడు!

అవినాష్, అతని సహచరులూ 'బ్రతుకు జీవుడా' అని శాంతిసేన శిబిరాలను అన్వేషించుకుంటూ బయలుదేరారు.

* * * *

ఆ పరికే కుదిరిన ఏవో వప్పందాల మనమరించి శాంతిసేన తొలివిడత కొందరు సైనికులు భారత్‌కు తిరిగి రావడానికి అంతా సిద్ధమయింది. శాంతిసేన అధికారులు బందీలనుండి సమాచారం సేకరించగానే ఆ తొలివిడత బయలుదేరిన సైనికులతో భారత్‌కు పంపివేయబడ్డారు. అందులో అవినాష్ కూడా వున్నాడు.

భారత్‌కు తిరిగి వస్తూనే ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లో అవినాష్ పేరుతో వున్న కొన్ని ఉత్తరాలు అతనికి భద్రంగా అందించబడ్డాయి. వాటిలోనే లత రాసిన చివరి ఉత్తరాలున్నై. తన చెల్లెలు రాసిన మరో పెద్ద ఉత్తరము వుంది.

జాడ తెలియకుండా పోయిన సైనికులు నిజానికి చనిపోయినవారికింద్రే లెక్క. అయినా ఆర్మీ వారిని మృతుల జాబితాలో చేర్చి ప్రకటించదు. బంధువులకూ ఈ విషయం తెలుపదు.

అవినాష్ గురించి లతకు ఏ విషయమూ తెలియకపోవడానికి కారణం ఇదే.

లత చివరి ఉత్తరంలో రాసింది -

".... మీకు వ్రాస్తున్న ఆఖరు ఉత్తరం ఇది. బ్రతుకునిచ్చినవారు చనిపోయారు. బ్రతుకును పంచుకున్న మీరు చేయరాని మోసం చేశారు. అయినా, బ్రతుకునివ్వాల్సిన ఓ చిరంజీవికోసం బ్రతకాలో, వద్దో నేను నిర్ణయించుకోలేకపోతున్నాను. నేను బ్రతికి, మరో జీవికి బ్రతుకునిచ్చి. రేపటి ఆ జీవికి బ్రతుకు శూన్యంగా ఎందుకు చేయాలని ఆవేదన పడుతున్నాను. మనసు చావువైపుకి లాగుతూంది. హృదయం కడుపు తీపిని పెంచుతూంది! నా బ్రతుకు త్రాసులో సంకల్పం ఏవైపుకు మొగ్గుతుందో చెప్పలేను. మనసువైపుకి మొగ్గితే ఆ చిరంజీవి నిర్జీవిగానే అదృశ్యమైపోతుంది! హృదయంవైపుకి మొగ్గితే ఇద్దరమూ ఈ ప్రపంచంలో అనాథలుగా బ్రతకాల్సివస్తుంది!"

ఒక్కరినే అంతం చేయడమా?

ఇద్దరినీ బ్రతుకు భారంగా బ్రతికించటమా?

అడకత్తెరలో నా ఆలోచనలు!

ఉత్తరం ముగించిన అవినాష్ మనసు 'లతా' అంటూ ఆక్రోసించింది. ముఖం కప్పుకుని భోరున విలపించాడు.

అవినాష్ చాలాసేపటి వరకూ మామూలు మనిషి కాలేకపోయాడు. ఆకాశమే విరిగి ప్రపంచమే తనకు శూన్యం అయినట్టు అనిపించింది.

'ఆమె బ్రతికి వుంటే....??'

అవినాష్ మనసులో ఆశ తళుక్కుమంది.

ఎలా బ్రతుకుతుంది? ఏం తింటూ బ్రతుకుతుంది? ఆరాస్కెల్ ఉద్యోగం నుండి తీసిపారేశాడు. ఇలాంటి మృగాలను దేశంలో- సంఘం గుండెలమీద- వదలి- తాము మాత్రం దేశంకాని దేశాలు పోయి యుద్ధాలు చెయ్యాలి!

ఆ సమయంలో అతనికి ప్రభుత్వంపై ఆగ్రహం కలిగింది.

ఆ సమయంలో గురునాథమంటే విపరీతమైన కసిపెరిగింది!

జాతికి శత్రువులు బయట వున్నారో లేదో గాని లోపల మాత్రం వీళ్ళంతా శత్రువులే- భారత శాంతి సేన ముందుగా పోరాడవలసింది వీళ్ళతో... తుదముట్టించాల్సింది వీళ్ళను!

పక్షేడు మెతుకులు దొరక్క లత తనకు దూరమైపోతే, యుద్ధమూ- శాంతీ కాని ఓ దిక్కుమాలిన స్థితిలో ప్రభుత్వం తననిప్పటి వరకూ ఉంచింది. ఇప్పుడు నిర్వ జీతమంతా యిచ్చి ఇంటికి పంపుతానంటూంది ప్రభుత్వం!

శ్రీలంకలో తను ఎవరితో యుద్ధం చేశాడో- ఏం శాంతిని సాధించాడో వెనక్కి తిరిగి చూస్తే ప్రయోజనం శూన్యం. ఎక్కడో పరాయిగడ్డమీద మన వాళ్ళనే చంపి- మనవాళ్ళ చేతుల్లో చావటం మినహా... ఒరిగిందేంలేదు.

కోపంతో అవినాష్ మనసు ఉడికిపోతుంది. ఆ కోపంలో అతని ఊహలు చిత్రంగా దొర్లుతున్నాయి.

యుద్ధరంగంలో ఒక సైనికుని పోరుకంటే- తన లత జీవన రంగంలో నల్విపోరు చాలా గొప్పది- వెంటనే సెలవు తీసుకుని బయలుదేరాడు!

**** **** ****

నేరుగా గురునాథం కాన్వెంటు కొచ్చాడు అవినాష్. సాయంత్రం ఐదున్నర. కాన్వెంటు వదిలివెట్టటంతో కాంపసంతా ఖాళీగా వుంది. వాచ్‌మెన్ వెళ్ళటానికి సిద్ధంగా నర్దుతున్న అటెండర్ తప్ప వరండాలో ఎవరూ కనిపించలేదు. అవినాష్ నేరుగా పోయి అటెండర్ వడిగాడు.

అటెండర్ చెప్పటానికి తటపటాయించాడు. పెరిగిన గడ్డమూ, ఎర్రబడిన కాళ్ళు, కసిగా వున్న మొహమూ చూసి అటెండరు భయపడ్డాడు.

(ఇంకా ఉంది)



మినార్ ఫ్యాన్లు - ఎవరైతే మచ్చులేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కొరుకుంటారో-వారి కోసమే..!



MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్.
134, 1 వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

ప్రపంచ బాధావిపంచి

డైరీ సీరియల్ శ్రీ బొల్లిముంత వాగీశ్వరరావుగారి మరో మన్వంతరం అద్భుతంగా ఉంది చలంగారు శ్రీ శ్రీ కుటుంబరావుకు పంపిన వ్రాస్తూ ప్రపంచ బాధ శ్రీ శ్రీ కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి అన్నట్లు గా ప్రపంచం బాధ నాగేశ్వరరావుగారిది! శ్రీ అద్భుతం చలంగారి అర్థాత్మ పవన శైలితో యింతటి రసవంత రీతిలోనే యింతటి రసవంతము నిరవయముచేసిన మీకు కృతజ్ఞతలు

శర్వాశెట్టి సాంబశివరావు
చక్రాయపాలెం

భాగవత ప్రవచనములు-16

కలిలో మెలిగే సుళువు

కలిని దమించి, భూమాతా, ధర్మదేవతలకు అభయమిచ్చి హస్తినాపురము చేరుకున్న పరీక్షిత్తు వయస్సునకు మించిన పరిణితిని చెందినవాడై ఏ రంగంలోనూ గజిబిజి అనేది లేకుండా నిండుగా పరిపాలన చేయసాగాడు. కలికాల ప్రారంభంలో ఇలా కలిని దమించి, సర్వులకూ తృప్తికరమైన పరిపాలనందించగలగటం నిజంగా విశేషమే. పరీక్షిత్తు కారణజన్ముడు గనుక ఇది సాధ్యమైంది- అంటూ సూతుడు శౌనకాది మహామునులకు పరీక్షిత్తు కథను చెప్పకుంటూ వస్తున్నారు.

అతడు కలిని దమించాడు. కలికి కూడా తన ప్రణాళికలో ఒక పాత్రనను గ్రహించాడు. కలి కాలానికి సంబంధించి కొన్ని మలుపులు కూడా మనం గ్రహించుకోవలసి ఉంది. ఈ యుగంలో పాపాలు మాత్రం చేస్తేనే అంటుతాయి. పుణ్యకార్యాలు మాత్రం చేస్తే అంటటమే కాక, చేద్దామని ఆలోచనలు ఉన్నా, మానసికమైన ప్రయత్నమున్నా, ఎంతో కొంత పుణ్యఫలితాన్ని ఇస్తూనే ఉంటాయి. మంచి పనులు నిర్విఘ్నంగా కొనసాగించడంలో కావలసినంత దీక్షను ఎక్కువ మంది చూపలేకపోవచ్చు. కొందరికే అది సాధ్యపడవచ్చు. కాని మంచి పనులు చేద్దామనీ, చేయాలనీ ఆలోచనలూ, ఊహలూ, కోరికలూ, సంకల్పాలూ కలవారు ఎక్కువ మంది ఉండేందుకవకాశముంది. ఈ కలియుగంలో ఆ మాత్రం సద్బుద్ధికలవారికి కూడా చక్కటి అవకాశాలు లభిస్తాయి. ప్రోత్సాహం లభిస్తుంది. సన్మానాలూ, సత్కారాలూ చుట్టుముడతాయి. అయితే మనుష్యుల మంచి భావనలకు ఈ ఆదరణ లభిస్తున్నదని తెలిసీ, వాటికి కార్యరూపం ఇచ్చేటందుకు ముందుకు సాగాలి. మన పూర్వులు చేసిన మంచి పనులో మన మొక సాహసాంశం చేసినా లోకం గజారోహణం చేయించినంత పనిచేస్తుంది. అంటే మనమంత గొప్పవాళ్లమై పోయామని అర్థం కాదు.

మంచి పనులు చేయటం అరుదైపోయిన కాలంలో ఈ మాత్రం మంచి పనైనా జరుగుతూ ఉన్నదని లోకం సంబరపడుతూ ఉన్నదని అర్థం. ఆ సంబరాన్ని గ్రహించుకొని మనం మరింతగా సత్కార్యాచరణకు అంకితం కావలసి ఉంది. ఇక పాపమనేది పాపకార్యమూ చరిస్తేగాని అంటుకోదు కనుక, కలి ఒక ప్రక్కన ఉన్నా నష్టమేమి లేదు. పైగా పరీక్షిత్తు చెప్పినట్లు ప్రయోజనం కూడా ఉంది. పాపకార్యాచరణలోని మారణ దృశ్యాలూ ధారుణ పరితాలూ కళ్లకు కట్టేటట్టు చేస్తూ అతడు భయపెడుతూ ఉంటాడు గనుక.

ధీరులైన వారిని కలిఏమీ చేయలేదు. వారిపై తన ప్రభావం చూపలేదు. ఇక మానసికంగా బలహీనులైన వారి మీదనే కలి తన ప్రభావాన్ని చూపించేది. బలహీన మనస్కులైన వారిని మాత్రం, మందలో నుండి ప్రక్కకు తప్పుకున్న జంతువును అకస్మాత్తుగా తోడేలు పట్టుకున్నట్లుగా, పట్టుకుంటాడు కలి. సత్కార్యాచరణానికి అవశ్యకమైన సంసిద్ధత లేనివారిని, సంస్కారం పొందని వారిని, ధైర్యంలేని వారినీ, ఆ సత్కార్యాచరణం యెడల ఉన్ముఖత లేని వారినీ అతడు పొదివి పట్టుకుంటాడు. తన పట్టేమిటో చూపిస్తాడు. జీవితమంటే అవనాపాన కలిగిన వారినీ, భవిష్యత్తు అంటే భయం లేనివారినీ, జీవితాన్ని సత్కార్యాచరణగా రూపుదరింపజేస్తూ అందులో ఆనందాన్ని అనుభవిస్తున్న వారినీ కలి ఏమీ చేయడు: ఏమీ చేయలేడు. తన రాజ్యంలోని ప్రజలందరూ ధీరులై మెలిగేట్లుగా చూడుకోగలడు కనుక పరీక్షిత్తుకు కలివలన వచ్చిన ఇబ్బంది లేదు.

ఇలా దివ్యమైన అతడి పరిపాలన కొన్ని దశాబ్దాల పాటు సాగింది. జాతి స్వర్ణయుగాన్ని అనుభవించింది. 'దర్మ సంస్థాపన చేరిట శ్రీ కృష్ణుడు సాధించిందేమిటి? కురుక్షేత్రాన్ని కదా!-' అనే వారున్నారు. దానికి సమాధానంత ఏమంటే- భూభార నిర్వాహణకై అతడు కురుక్షేత్రమనే రణ యజ్ఞాన్ని నిర్వర్తించజేశాడు. ఆ పైన పరీక్షిత్తు పరిపాలనగా తన ధర్మ వైభవాన్ని వ్యక్తం చేశాడు. ఈ కథలను మనం కన్ను కలిగి చూడవలసి ఉంది. అలా గాక మనకు 'కళ్లు కలిగితే' ప్రమాదం.

ఇలా పరీక్షిత్తు పరిపాలన భూమికి పరిపూర్ణ వైభవాన్ని అందిస్తూ ఉండగా, దైవ యోగం చేత అతడికి మునిశాపం ప్రాప్తించింది. శాప కారణంగా ఇక నేను చనిపోతున్నానన్నమాట. 'అని ఒక్క క్షణం బాధపడ్డాడు పరీక్షిత్తు. మరు క్షణం తనను తాను కూడ దీనుకున్నాడు.' మృత్యువును గూర్చి భయపడటం కాదిప్పుడు చేయవలసింది. మృత్యువు లోపల గల ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలి- అని గట్టిగా అనుకున్నాడు.

ఆ అనుకోవడాన్ని అందుకున్నాడు శుకయోగి. అతణ్ణి సమీపించాడు. గంగ ఒడ్డున దీక్షలో ఉన్న అతనికి భాగవతాన్ని ఉపదేశించాడు. నేను చనిపోతానేమో అని మొదట అనుకున్న పరీక్షిత్తు చనిపోవడమన్నది లేదు; మృత్యువన్నది లేదు; కేవలం శాశ్వతుడను- అన్న సత్యాన్ని అనుభవానికి తెచ్చుకొని, దేహాన్ని విడిచివుచ్చి అమృతత్త్వాన్ని పొందాడు. పళ్లతో నిండన వృక్షాన్ని రాయిపెట్టి కొడితే, ఆ కొట్టినందుకు ఫలంగా పళ్లనే ఇస్తుంది. భాగవత మూర్తియైన పరీక్షిత్తు భూమి మీద ఒకడు తనను శపించగా ఆ శాపానికి ఫలంగా భూమి జనులందరకూ చిరకాలము అమృత తత్త్వాన్ని అందించగల భాగవతాన్ని తన నిమిత్తంగా అందేట్లుగా చేసాడు. ఒక అనితర సాధ్యమైన కానుకగా భూమికి దానిని అందించాడు. ఆ చంద్రతారార్కము వెలుగుల లోకాలవెంట నరులను నడిపించగల, వారిని బంధముల నుండి విడిపించి వారికి జీవన్ముక్త స్థితిని అందించగల ఆ భాగవతాన్ని తన స్వరూపంగా, తనకు మారుగా భూమిపైన నిలిపి తాను దేహాన్ని విడిచాడు. అలాంటి భాగవతమూర్తి, బాధ్యతాయుత మూర్తి ఆయన.

సూతుడిలా చెప్పేటప్పటికి శౌనకాది మహామునులకు ఎనలేని ఉత్సాహం కలిగింది. 'ఓ సూతుడా! సూక్ష్మంగా చెప్పావు. బాగున్నది. వివరంగా వర్ణించి చెప్పు ఇంకా బావుంటుంది. విషయాలు తెలిసిన వారు మాలో ఎంతో మంది ఉండవచ్చు. కాని విషయాలు తెలియడం కాదు ముఖ్యం. అవి అనుభవానికి రావడం ముఖ్యం. ఆ అనుభవం నీవీ గాథలను వివరిస్తూ ఉండగా అందుతూ ఉన్నది. సూతుడా! ఆపవద్దు. నారాయణుని దివ్యగాథలు వింటూ ఉండగా, ఈయన జీవితాలు అతడి కొరకు చేసే యాత్రగా సాగిపోవాలి. అతడి స్మరణ ఉంటే జీవితమంత ఒక యాత్ర. అతడి స్మరణలేనివాడు జీవితంత ఒక యాతన.

'సూతుడా! వయస్సులో నీవు మా కన్న చిన్నవాడివే. కాని నీ అనుభవం దొడ్డది. గురువులకు నీవుచేసిన శుశ్రూష దొడ్డది. ఆ శుశ్రూషలో నీకు లభించిన దర్శనం ఓహో! అది అనంతం. కనుక అనంతమైన ఈ సృష్టి గురించీ, దీని వ్యూహాలను గురించీ, ఈ సృష్టి రూపంలో వ్యక్తమవుతున్న సర్వాంతర్యామి లీలలను గురించీ చెప్పగలిగిన వాడివి నీవు. అలాంటి పాత్రత ఉన్నది నీకు. నీవిలా చెబుతూ ఉంటే మాకిలా దర్శనం లభిస్తూ ఉంటుంది. నీవిలా చెబుతూ ఉంటే మాకిలా అనుభవంలోనికి వచ్చేస్తూ ఉంటాయి ఆ అంతా అన్నీ. మేము మహామునులమే కావచ్చు. నీవు నారాయణ స్వరూపుడైన వ్యాస భగవానుడి దివ్య తేజస్సుకు వాహికగా రూపొందిన వాడివి. ఒక్క మాటలో చెప్పాలంటే- నీవు ఇందుకొరకు పుట్టిన వాడివి. కమక సూతుడా! పరీక్షిత్తు కథను వివరంగా చెప్పవయ్యా! అంతటి భాగవత మూర్తికి మునిశాపం ఎలా వచ్చింది? ఆ శాపమెలా ప్రాణాంతకమైంది? లోకం మొహం ఎన్నడూ చూడని శుకయోగి అతడి కొరకు ఎలా నడిచివచ్చాడు? ఆ శుకుని పలుకులుగా వ్యాసుని నుండి వ్యక్తమైన భాగవతం తగిన రూపంలో ఎలా దిగివచ్చింది? సూతుడా! చెప్పవయ్యా! ఆ ఘట్టాలన్నీ వివరంగా వర్ణించవయ్యా!'

మహామునుల మెచ్చుకోలుకు అనందిస్తూ, వినమ్రుడై ఇలా అన్నాడు సూతుడు 'పెద్దలారా! మీ వంటి వారి మెచ్చుకోలును పొందిన నాజన్మధన్యం పెద్దల మెచ్చుకోలువలకు పాత్రమైన పిన్నలు ధన్యులని పేరే చెప్పవలెనా? మీ వంటి పెద్దల ఆశీస్సులే నన్నీ స్థితిలో ఉంచుతున్నవి. నా చేత ఇట్టి దివ్య కార్యాన్ని చేయిస్తున్నవి. దైవానుగ్రహ విశేషం చేత వ్యాసభగవానుని చరణ సన్నిధి నాకు లభ్యమయినది. ఆచరణ స్పర్శలో నాలోని అణువణువు పులకించిపోయింది. ఆ పులకింత ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఎప్పటికీ కొనసాగుతుంది. ఉన్న శరీరములు పడిపోవచ్చు. క్రొత్త శరీరములు రూపుకట్టుకోవచ్చు. పెద్దల సన్నిధిలో లభించిన పులకింత జన్మల పరంపరను దాటుతూ అలా కొనసాగుతూనే ఉంటుంది. వారు నేర్పినవీ, వారి సన్నిధిని నేను విన్నవీ, అవే ఇప్పుడు నేను మీకు చెబుతున్నవి. ఆ శుశ్రూషలో అప్పుడప్పుడు అక్కడక్కడ నేను వింటూ వచ్చినవి విధాంశాలన్నీ ఇప్పుడు మీకు చెబుతున్న వేళ చక్కటి అనుసంధానాన్ని పొందినవై, చక్కగా సమన్వయింపబడి నిత్యనూతన రూపంతో దిగివస్తున్నట్లున్నాయి.

పెద్దలారా! వ్యాసభగవానుడి గూర్చి నేనేమి చెప్పను? మీ వంటి పెద్దలెందరో అతడు సాక్షాత్తు నారాయణ స్వరూపుడని గొంతెత్తి కీర్తిస్తున్నారు కదా! సాక్షాత్తు ఆకాశమే మానవరూపాన్ని దరించి ఇలాంటి అవకాశం మనకందించింది అనిపిస్తుంది నాకు. అలాంటి ఆకాశపురుషుడితో ఆకాశపు గడపగలగటం అది ఎంతటి అదృష్టం. మీరే చెప్పండి. అలాంటి ఆకాశపురుషుడి నుండి ఎవరైతే మాత్రం వినగలిగింది ఎంత ఉంటుంది? తిరిగి చెప్పగలిగింది. ఎంత ఉంటుంది? ఒక పక్షి భూమి మీద నుండి ఆకాశంలోనికి ఎగురుతుంది. అవకాశ మున్నంతసేపు ఆ ఆకాశంలో విహరిస్తుంది. అంత మాత్రాన ఆ పక్షి ఆకాశము మొత్తాన్ని అవగాహన చేసుకున్నదని, అవలోకనం చేయగలిగిందనీ, అవలోకనం చేయగలదనీ, మనం అనుకోవచ్చునా? సరిగా నా కథా అంతే. వ్యాసుడనలడే అనంత ఆకాశంలో కొంతసేపు ఎగిరి, విహరించడానికి అనుమతించబడిన చిన్న పిట్టను నేను. కాని మీకే పిట్టకథలే వస్తున్నాయి. అది మీ సప్పదయానికి చిహ్నం- అది నా అదృష్టం.

'మహామునులారా! మీరడిగిన దివ్య గాథ వివరంగా చెబుతాను. ఆ గాథను మనం వివరంగా చెప్పకుందాం. ఆ వివరాలలో మన వివరాలను మరచిపోయి కరిగిపోదాం. కరిగిపోయి వివరించడానికి వశంకాని, వర్ణించడానికి అలవికాని ఏ నారాయణ స్థితి ఉన్నదో, దానిని అనుభవిద్దాం. మన మనస్సులకూ, ఇంద్రియాలకూ; దేహాలకూ ఆ అనుభూతిని రుచి చూపిద్దాం, అప్పుడవి కూడ పులకించిపోతాయి. ఇదిగో-ఇదిగో ఇందుకొరకే మిమ్మల్ని చుట్టుకొని కనిపెట్టుకొని ఉన్నది. అని మనతో అంటూ మనలోనికి కరిగిపోతాయి.

'పెద్దలారా! ఇక మళ్లీ వెళదామా పరీక్షిత్తు గాథలోనికి! మళ్లీ ప్రస్తావించుకుందామా ఆ కారణ జన్ముని జీవిత సన్నివేశాలను! మళ్లీ ముచ్చటించుకుందామా! ఆ భాగవత మూర్తియొక్క దివ్య జన్మత్వాన్ని!

మోపిదేవి కృష్ణస్వామి

క్లుప్తీకరణ: కందర్ప.

రాష్ట్రంలో 'దళ్' అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి

ఖమ్మం, ఏప్రిల్ 2 :(నవవార్త) : రాజకీయాలలో నైతిక విలువలకు ప్రాధాన్యత నిచ్చే నేషనల్ ఫ్రంట్‌లోని ప్రధాన భాగస్వామి జనతాదళ్‌ను బలపరచేందుకు, రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి ప్రత్యామ్నాంగా 'దళ్'ను రూపొందించేందుకు కార్యకర్తలు తీవ్ర కృషి చేయాలని రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ పి. బాబుల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం సాయంత్రం ఖమ్మంలో జిల్లా శాఖ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో శ్రీ రెడ్డి ప్రసంగించారు.

దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఎంతో నేర్పుతో చాకచక్యంగా పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలో ప్రస్తుతమున్న మంత్రు లందరూ సీతినిజాయితీలకు కట్టుబడినవారని 'దళ్' రాష్ట్ర శాఖ ప్రచార విభాగం అధ్యక్షుడు, కార్మిక నాయకుడు శ్రీ ఎ.వి.కె. చైతన్య అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ సి. నర్సిరెడ్డి, రాష్ట్ర శాఖ సెక్రటరీ జనరల్ శ్రీ దేవినేని రాజారామ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పల్లపోలు సాంబయ్య తదితరులు ప్రసంగించారు.

అదనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

వెంకటగిరి, ఏప్రిల్ 2 : నెల్లూరు జిల్లాలో ప్రస్తుతమున్న 11 ధాన్యపు కొనుగోలు కేంద్రాలతోపాటు అదనంగా 17 ధాన్యపు కొనుగోలు కేంద్రాలను భారత ఆహార సంస్థ ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

మనబోలు, ముత్తుకూరు, పూడిపర్తి, తాటిపర్తి, తోటపల్లిగూడూరు, కనుమూరు, అనంతవరం, కలువాయి, కుడితిపాలెం, జలదంకి, దగదర్తి, సంగం, బోగోలు, గండిపాలెం, కలిగిరి, కొండాపురం, తాకిచెర్ల గ్రామాలలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయినాయి.

కమలాకర్‌కి సన్మానం

పెద్దాపురం, ఏప్రిల్ 2 : (నవవార్త): రాజమండ్రి పట్టణానికి చెందిన ప్రముఖ హిప్నాటిస్టు శ్రీ కమలాకర్‌కి సామర్లకోట కళా స్రవంతి ఆధ్వర్యంలో ఘనసన్మానం జరిగింది.

సామర్లకోట మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ చందలాడ అనంత పద్మనాభం శ్రీ కమలాకర్‌కి దుశ్శాలువ సమర్పించి సన్మానించగా, విమల్ డ్రింక్స్ అధినేత శ్రీ వీరభద్రరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు శ్రీ మట్టపల్లి రమేష్‌లు పూలమాలలతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అక్కడ శ్రీ కమలాకర్ హిప్నాటిజం చేసి ప్రజలను తన్మయులను చేశారు. రాజమండ్రికి చెందిన శ్రీ ఆకెళ్ల సీతారాం చేసిన మిమిక్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీ ఆకెళ్లను అభినందిస్తూ, కౌన్సిలర్ శ్రీ వర్రే చక్రరావు రూ. 116 లు అందజేశారు. బ్రేక్‌డాన్స్ చేసిన మాష్టర్ రాజును అభినందిస్తూ, శ్రీ మట్టపల్లి రమేష్ రు. 58 లు బహుమతిగా అందజేసారు. కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

రామచంద్రపురం కౌన్సిల్ కిమిగులుబడ్జెట్

రామచంద్రపురం, ఏప్రిల్ 2 : నవవార్త) : రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 1990-91 అంచనా బడ్జెట్‌ను, 1989-90 సవరణ బడ్జెట్‌ను మున్సిపల్ కమిషనర్ చాగంటి నాగరాజారావు ప్రవేశపెట్టారు. సమావేశానికి పురపాలక సంఘ చైర్మన్ శ్రీ రాజా కాకర్లపూడి రామచంద్రరాజు బహాదూర్ అధ్యక్షత వహించారు. 1990-91 అంచనా బడ్జెట్‌లో రు. 7,57,724 మిగులును చూపారు. ప్రారంభనిల్వతో కలిపి మొత్తం ఆదాయం రు. 1,61,34,404, కాగా రు. 1,53,76,680 వ్యయం చేయడానికి నిర్ణయించారు. పన్నుల రూపేణా రు. 25 లక్షల 80 వేలు, ప్రభుత్వ గ్రాంటుల్లో రు. 34,56,400, రుసుములద్వారా రు. 4,05,700, విద్యా గ్రాంటుల్లో రు. 32,61,200, వీటిపై వసూళ్లు 2 లక్షల 80 వేలు, డిపాజిట్లుద్వారా 10 లక్షల 95 వేలు, వినోదపు పన్ను తదితరాలద్వారా రు. 14 లక్షల 13 వేలు, ఇతర జమలు రు. 10,12,220, విల్లర జమలు రు. 46 వేల 40 రూపాయలుగా రాబడి బడ్జెట్‌లో చూపారు.

సిబ్బంది జీతభత్యాలక్రింద రు. 5,52,900, ఆఫీసు విల్లర ఖర్చులు రు. 10,02,700, ప్రభుత్వంకు చెల్లించవలసిన అప్పులు, అడ్వాన్సులు, సింకింగ్‌ఫండ్ నిమిత్తం 11 లక్షల 20 వేలు, రహదారులు, పరిసరాల అభివృద్ధి పథకం, పాఠశాలల భవన నిర్మాణం, ఓపెన్ ఎయిర్ థియేటర్ తదితర ఖర్చులకు రు. 6,34,600 కేటాయించారు. ఇతర ఖర్చులుగా ప్రత్యేకించి రు. 7,98,480 గా అంచనా ప్రతిపాదన చేశారు.

1990-91 ప్రారంభనిల్వ రు. 16,17,244గా కమిషన్ శ్రీ న

ఒకశేషుని మొనదీంచిన వరవర ఉద్రేకము తన మనంబువకనుదా
స్థులకునని నీయకునికి వినాయగము వసు నిర్మనరమలకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మానవతా కేతనం

మోహన్‌దాస్ కరమ్‌చంద్‌గాంధీకి, జవహర్‌లాల్ నెహ్రూకు అక్కరలేనట్లే భీమ్‌రావ్ అంబేద్కర్‌కు కూడా బిరుదులు, పురస్కారాలు అక్కరలేదు. దేశం కోసం, జాతి కోసం వారుచేసినఅనితరసాధ్యమైన సేవే వారి ఘనతను వేనోళ్ల చాటే బిరుదం, పురస్కారం. వారి జన్మతో, వారి ఉనికితో, వారి మహత్తర కృషితో ఈ నేల పావనమయింది. ఈ జాతి కీర్తి గన్నది. వారికి కన్నతల్లి కావడమే భారతమాతకు విశ్వవిఖ్యాతిని ఆర్జించి పెట్టింది.

హిందూ సమాజమనే నౌకకు మానవత్వపు చుక్కానిని అమర్చిన మహోన్నతుడు, భారతరాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్‌కు అయన మరణించిన ముప్పైమూడేళ్ల తర్వాత ఇన్నాళ్లకైనా 'భారతరత్న' బిరుదాన్ని ప్రకటించడం మనలను మనం గౌరవించుకోవడమేనని చెప్పుకోవలసి ఉంది. అత్యంత ఉన్నతమైన 'భారతరత్న' పురస్కారానికి బి.ఆర్. అంబేద్కర్ పేరు ఇంతకాలంగా మన నేతలకు తట్టకపోవడం వెనుక గల కారణం ఏదైనప్పటికీ ఈ విషయంలో జరిగిన జాప్యం క్షంతవ్యం కానిదని ఒప్పుకోవలసి ఉంది. ఇంతటి విజ్ఞతాయుతమైన నిర్ణయం తీసుకొన్నందుకు ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వాన్ని ప్రశంసించవలసి ఉంది.

భీమ్‌రావ్ అంబేద్కర్‌ను దళిత కులాల నాయకుడుగా పరిగణించి ఇప్పటికీ ఆయనకు మనం అన్యాయమే చేస్తున్నాము. అసలు కులమే లేని విశిష్ట సమాజాన్ని అవతరింప చేయాలని ఆయన చేసిన మహత్తర కృషిని, వీరోచిత పోరాటాన్ని ఆ విధంగా మనం అవహేళన చేస్తున్నాము. జాతీయ నాయకులలో ఒక నాయకుడిని నిమ్నకులాల నాయకుడిగా పేరు చేసి చూస్తున్నామంటే మనలో ఇంకా ఈ కులతత్వ రక్కసి ఎంతగా ప్రేళ్లూనికొని వికృత వికటాట్టహాసం చేస్తున్నదో ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు.

"అంటరానితనం అనేది కుల వ్యవస్థకు పుట్టిన విషఫలం. కులాలున్నంత కాలం అంటరాని తనం ఉంటుంది. కుల వ్యవస్థ నిర్మూలన మొక్కటే అంటరానితనాన్ని నిర్మూలించగలదు. అస్పృశ్యతకు గురి అవుతున్న వారికి విమోచన కలిగించగలదు. హిందూ సమాజం నుంచి, హిందూ మతం నుంచి ఈ క్రూర దురాచారాన్ని పారద్రోలనిదే హిందువులకు మనుగడ ఉండదు" అని డాక్టర్ అంబేద్కర్ వలికిన పలుకులు ఇప్పటికీ ప్రతి ఒక్క హిందువుకీ శిరోధార్యాలు.

భీమ్‌రావ్ అంబేద్కర్ నిమ్న జాతుల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడనడం కంటె హైందవ సమాజానికి మానవతా దృక్పథాన్ని నమకూర్చడానికి సమకట్టాడనడమే సబబుగా ఉంటుంది.

హిందువులలోని బలవంతులైన ఒక వర్గం తమ పాటివారు కొందరిని తమ నుంచి వేరు చేసి దూరంగా ఉంచి గుడులలోను, బడులలోను, మంచినీళ్ల బావి వద్ద, భోజనపంక్తి గృహాలలోను అస్పృశ్యులుగా చూసి అవలక్షణబెట్టారు. వారిని కింది కులాలుగా ముద్రవేసి తీవ్రమైన మానసిక, శారీరక హింసకు గురి చేశారు. అది హిందూ సమాజం ముఖం మీద మాయని మచ్చగా మిగిలిపోయింది. ఆ మచ్చను తొలగించి హైందవులలో సమతా, సోదరభావాలను పాదుకొల్పడానికి ఆ విధంగా హైందవత్వాన్ని మానవతా పవిత్రోదకంతో ప్రక్షాళనం చేయడానికి జీవితాన్ని మేధస్సును ధారవోసి, మొక్కవోని పోరాటపటిమను చూపిన మహనీయుడు అంబేద్కర్. అటువంటి మహానుభావుని జయంతులు, వర్ధంతులు అతడి పేరిట సాగే ఇతరేతర ఉత్సవాలు కేవలం దళిత కులాల వారికే పరిమితం అవుతూ సాగడం మనలోని మాసిపోని సంకుచితత్వాన్నే చాటుతూ ఉంటుంది.

హిందూ సమాజంలో కరడుగట్టుకుపోయిన అగ్రవర్ణ దురహంకారంతో సాహస యుద్ధం సల్పిన అంబేద్కర్ తుదకు అలసిపోయి వీగిపోయాననే పరాజిత భావానికి లోనైనందువల్లనే బౌద్ధమతాన్ని అవలంబించారనే అభిప్రాయం కలగకమానదు. అయితే 'సవర్ణ' హిందువులలో సమూలమైన, సమగ్రమైన పరివర్తన తీసుకురావడంలో సఫలీకృతులు కాలేకపోయినప్పటికీ, కుల వ్యవస్థ పాము కాటుకు బలైపోయిన వర్గాలకు ప్రత్యేక సదుపాయాలు, జీవనావకాశాలు రాజ్యాంగంలో కల్పించడం ద్వారా హిందూ సమాజంలో సాంఘికమైన అంతరాలు క్రమంగానైనా అంతరించడానికి తగిన అవకాశాన్ని డాక్టర్ అంబేద్కర్ కల్పించారు. అంబేద్కర్ వెలిగించిన ఈ కర్పూర దీపికను వదిలిపెట్టకుండా ముందుకు తీసుకుపోవడంలో అనంతర కాలంలో భారతదేశాన్ని ఏలుతున్న పాలకులు కృతకృత్యులు కాగలగుతున్నారు. రిజర్వేషన్లు దేశంలోని హరిజన, గిరిజనులందరికీ ఉపాధి బాటను చూపించలేకపోయాయనేది వాస్తవం. ఎల్లెల్లో పరిగలేరుకొని, రేయనక పొద్దనక ఒళ్లంతా మట్టి వాసన కొడుతూ శ్రమించే హరిజనులకు భాగ్యోదయం ఇప్పటికీ భ్రమాపూరితమైన గగన కుసుమమనేదీ నిజమే. అయినా ఈ వర్గాల వారి గుండెల్లో విశ్వాసం, ఆత్మస్థైర్యం, వారి వెన్నెముకలో నిండైన వ్యక్తిత్వం నింపిన ఘనత ముమ్మాటికీ డాక్టర్ అంబేద్కర్‌కే దక్కుతుంది.

మంచి నీటి కోసం మహద్‌పోరాటం జరిపినా, ఆలయప్రవేశం కోసం సత్యాగ్రహాలు చేసినా, ఉమ్మడి కుటుంబ ఆస్తిలో స్త్రీలకు సమాన వాటా పురుషులతో సమాన హక్కులు ఇవ్వాలని హిందు కోడ్‌కు సవరణ ప్రతిపాదించినా అవి అన్నీ అంబేద్కర్‌లోని నిజాయితీకి, మానవతామహోన్నతమూర్తిమత్వానికి నిదర్శనంగా నిలిచాయి.

అంబేద్కర్ భారతీయ సమాజానికి అవసరమైన విప్లవ పథనిర్దేశకుడు. ఆర్థిక అసమానత్వం కంటే తీవ్రంగా సాంఘిక అంతరాల కాలనాగు భారత సమాజాన్ని చుట్టుకొని బాధిస్తున్నదనే సత్యాన్ని గ్రహించాడు అంబేద్కర్. దానిని తెగనరికి భారతీయతకు మానవీయతను అద్దాలని ప్రయత్నించాడు.

అంబేద్కర్ పేరు మీద దేశంలో అసంఖ్యాకమైన సంఘాలు వర్ధిల్లుతున్నాయి. ఈ సంఘాలు ఎక్కువగా దళితులు అని పిలువబడే వారి నాయకత్వంలో అంబేద్కర్ తత్వాన్ని ప్రచారం చేస్తున్నాయి. అయితే అంబేద్కర్‌తత్వం అగ్రవర్ణాల మీద కసిని, ద్వేషాన్ని పెంచడం కాదనే సంగతి వీరంతా గుర్తించాలి. దురదృష్టమైన ఆర్థిక బాధేకీ గురి అవుతున్న అన్ని కులాలలోని నిరుపేద వర్గాల ప్రజలను ఒక్క త్రాటి మీద చేర్చడానికి అంబేద్కర్ తత్వాన్ని పటిష్ఠమైన ప్రాతిపదికగా ఉపయోగించుకోవడం జరగాలి. అప్పుడే అంబేద్కర్ కలగన్న సర్వమానవ సమతా సమాజం సుసాధ్యమౌతుంది.

చేమగ్గం చివరికి చేరేది ఎక్కడికి!

రాజ్యసభకు యిటీవల ఆంధ్రప్రదేశ్ నుండి పోటీ లేకుండా ఎన్నికైన అరుగురిలో ఒకరు, కాంగ్రెస్‌వాది అఖిల భారత చేనేత నాయకుడు అయిన శ్రీ ప్రగడ కోటయ్య ఇటీవల "రెండు కోట్ల చేనేత పారిశ్రామికులకు జీవనాధారం కల్పిస్తూన్న చేమగ్గంను మ్యూజియమ్‌నకు నెట్టకండి" అని అభ్యర్థించారు. అర్ధశతాబ్దం నుండి చేనేత పరిశ్రమను అదుకొనుటకు ప్రభుత్వాలు, నూలు ధరలు తగ్గించడము, చేనేతకు రిజర్వేషన్‌లు అమలు పరచడము, బట్టల మిల్లుల నుండి దక్షిణ ఇవ్వడము, పరిమగ్గాలను నెలకొల్పవర్గలని, చేనేత బట్ట ఎగుమతులు ప్రోత్సహించడము, నూలు ఎగుమతులను ఆపడము, కనీస వేతనములు ఇవ్వడము ఎప్పటికప్పుడు నిల్వయుంటున్న చేనేత బట్టను ప్రభుత్వమే కొనుగోలు చేయడము, చేనేత వారి ఆకలి చావులు ఆత్మహత్యలు అరికట్టడము మొదలగు అనేక నినాదాలతో అర్ధశతాబ్దంగా అనేక ఉద్యమాలు నడిపిన పిమ్మట ఈ క్రొత్త నినాదము ప్రజలలో ప్రభుత్వంలో ఆశ్చర్యం కలిగించింది. ఆలోచన కలుగచేసింది.

హైద్రాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలోని వింత వింత వస్తువులను గంటల తరబడి శ్రేష్ఠులు విచిత్రంగా చూస్తూ వున్నారు. ఆనాడు "సాలార్‌జంగ్" ప్రపంచంలోని విలువ అయిన అరుదైన అపురూప కళాఖండములను తెచ్చి ఈ ప్రదర్శనశాలా ఏర్పాటు చేశారు. విచిత్రమైన వీటిని తనివి తీరా వీక్షించుటకు ప్రతి దినం వేల మంది వస్తూ పోతూ వుంటారు. అలాగే మనకు నిత్యం కనబడని ఎన్నో రకములైన జంతువులు, పక్షులు గల మ్యూజియంలో ఇంకా పలు రకములైన ప్రదర్శన శాలలు దేశ విదేశాలలో యున్నవి. ఇవి ప్రజానీకానికి చాలా ఆకర్షణీయంగా ఆహ్లాదకరముగా యుంటున్నవి.

కాని అంతమాత్రాన మన ఆకలి తీరదు. మన నిత్య జీవనమునకుపయోగపడవు. చేమగ్గము, చేనేత పరిశ్రమగా తరతరాలుగా గ్రామాలలో పెద్ద కుటీర పరిశ్రమలు వస్తూ రెండు కోట్లమందికి జీవనం కల్పిస్తున్న దానిని ప్రభుత్వ ఆదరణల వలన యిక వీరి పాట్టగొట్టి నిరుద్యోగులను చేసి వీరి ఈ చేమగ్గమును ఇక నుండి భావితరాల వారికి మ్యూజియంలో పెట్టి, ఇలా చేమగ్గం మీద కళాత్మకమైన పూర్వం చేనేత వస్త్రములను చేనేత పారిశ్రామికులు చేసేవారని, చూపించుతారేమోనని, భయాందోళనలు సందేహాలు వస్తున్నవి.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 43 సం.లు అయింది. అప్పటి నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చేనేత పరిశ్రమను అణగద్రొక్కుటకు ప్రయత్నిస్తూనే వున్నవి. రాని ఏ మాత్రం పైకి తీసుకుని రాలేదని నిస్సంకోచముగా చెప్పవచ్చును. అందుకు అనేక ఉదాహరణలున్నవి. అందులో ప్రధానమైనది- 1952 డిసెంబరు 25వ తేదిన ఇండియా ప్రభుత్వం కమల్‌నో కమిటీ వేసి ఈ కమిటీ చేసిన సిఫారుసులు- చేమగ్గాల స్థానే పవరు మగ్గాలు, లేటి స్థానే ఆటోమాటిక్ మగ్గాల ప్రవేశం మరియు చేమగ్గాలను సంఖ్యను వీలయినంత తగ్గించి క్రమముగా ఆ పరిశ్రమను రూపుమాపుట- వీటిని అదాటుగ తీసుకొని 1956 ఆగస్టు 18న అనాటి కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్రభుత్వ నూతన పద్దు విధానమును ప్రకటించారు. ఇందులో ఏటా 60 వేల చేమగ్గాలను మరమగ్గాలుగా మార్చాలని ప్రభుత్వ నిర్ణయం. ఇంకా ఆటక్కోట్లైలు పాలసీ పూర్తిగా అమలు చేసుకుంటే, యిక చేనేత పరిశ్రమ పూర్తిగా నాశనంకాక తప్పదు. యిది చేనేత పారిశ్రామికులకు మరణ శాసనం- అలాగే ఆశోక్ మెహతా కమిటీ 1985 జూన్‌లో మరల ప్రకటించిన నూతన బొళి విధానము-చేమగ్గాలను అపి మరమగ్గాలకు కావలసినంత పెట్టుబడి, ఇతర వసతులు యిచ్చి ప్రోత్సహించడం బట్టల మిల్లులకు సాలుకు 131 కోట్లు రూ.లు రాయితీలు కల్పించడం వేళంలోనే చేమగ్గాలు, చీరెలు, ధోవతులు, గళ్ల గుడ్డలు, లుంగీలు, శిల్క్ రకాలు మొదలగు 22 రకాలు ఉత్పత్తి చేసుకొనుటకు 1986 మార్చిలో ఉత్తర్వులను కేంద్రం యిచ్చి మరమగ్గాల యజమానుల పక్షానికి లొంగి అయిదు నెలల తిరగకముందే, 1986 ఆగస్టులో వీటిని మరమగ్గాలు కూడా ఉత్పత్తి చేసుకోవచ్చునని, నిర్ణయించింది. చేనేతకు మిగిలిన పైటంచు గల చీరెలు, ధోవతులు ఎక్సయిజ్ వంటి పన్నుల నుండి మినహాయించబడిన కృత్రిమ నూళ్లతో జాతీయ బొళి కార్పొరేషన్ నిల్లులు సులభ చీరెలను తయారు చేసుకోవచ్చని 87-88 బడ్జెట్‌లో ప్రతిపాదించబడింది. సరిలోటటి మన దేశానికి అవసరమైన బట్ట 1450 కోట్ల మీటర్లు కాగా దేశంలో ప్రస్తుతం యున్న మరమగ్గాలే మీటరు పెట్టింపు 3 వేల కోట్ల మీటర్లు బట్ట తయారు చేస్తుండుంటే యిక చేనేత బట్టలో అవసరమేమి? యిలా జరుగుతూ యుంటే, యింతకంటే చేనేతకు జరగగల అన్యాయం ఏమున్నది? బట్టలమిల్లులు జనతా బట్టను తయారు చేయడము అంటే, అది చేనేతకు వస్త్రం గింపి, కనీస బరాలీ అయినా, ప్రభుత్వమే యిచ్చుటలేదు.

యీ సమస్యాపరిష్కార కేంద్రంగా నూతన నేషనల్ ప్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. ఏర్పడ్డంతోనే ప్రతి మన పిల్లకి పని పాక్కు కల్పిస్తామని చెప్పింది. చేనేత వారు పనిలేక ఆకలి చావులు, ఆత్మహత్యలకు పాల్పడుతూ వుంటే ఆలకించినది లేదు. యీ క్రొత్త ప్రభుత్వం యీ చేనేత పరిశ్రమను రక్షించకపోగా, సాలుకు 4 కోట్ల కిలోల ప్రత్తి నూలును, 10 లక్షల ప్రత్తి- పొడవు పింజగల ప్రత్తి దిగుమతి చేయుటానికి నిర్ణయించింది. ఈ జనతాదల్ ప్రభుత్వ బొళి శాఖామంత్రి శ్రీ శరద్ యాదవ్ 1990 ఫిబ్రవరి 1వ తేదిన పార్లమెంటరీ సెక్రెటరీల సమావేశంలో నూలు, రంగు, రసాయనంల ధరలు అదుపులో పెడతామని చేనేత పరిశ్రమకు స్థిరమైన గిట్టుబాటు ధరలకు అందిస్తామని రిజర్వేషన్‌ల గట్టిగా అమలు పరుస్తామని చెప్పారు. అదే మొదలు నూలు ధరలు పెట్టి 13 రు. 35లు నుండి రు. 100ం వరకు పెరుగుతూ వచ్చింది. దీని అర్థం తగ్గిస్తామంటే పెరుగుతాయనా?

యీ ఉగాది రోజున నూతన ప్రధాని శ్రీ వి.పి.సింగ్ చెప్పిన ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో మా ప్రభుత్వం జీవించటానికి "పనిపాక్కు" ప్రధానంగా కల్పించడమే ధ్యేయమనినారు. దీనిని బట్టి చేమగ్గాన్ని యీ ప్రభుత్వం మ్యూజియమ్‌నకు నెట్టరని ఆశించుదాము.

రామనాథంజగన్మోహనరావు

పంజాబ్ రాష్ట్రం- రాష్ట్రపతిపాలన

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలనను పొడిగించడానికి ఉద్దేశించిన అరవైనాలుగువ రాజ్యాంగ సవరణ బిల్లుకు మొన్న లోక్‌సభలో తగిన మద్దతు లభించక పోవడంతో మైనారిటీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఇరకాటంలో పడిన సంగతి తెలిసిందే. గతాన్ని పరిశీలిస్తే పంజాబ్ రాష్ట్రానికీ, రాష్ట్రపతి పాలనకు ఏదో అవినాభావ సంబంధం వుందేమోనపిస్తుంది. ఎందుకంటే మనదేశంలో మొట్ట మొదటిగా రాష్ట్రపతిపాలన విధించింది పంజాబ్ రాష్ట్రంలోనే.

గోపీచంద్ భార్గవ్ నాయకత్వంలోని కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేయడంతో 1951 జూలై ఇరవైయ్యోతేదిన పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. అప్పటినుండి 1952 జూలై 27 వరకు పంజాబ్ రాష్ట్రపతి పాలనలోనే వుంది.

అలాగే మన దేశంలో ఎక్కువసార్లు రాష్ట్రపతిపాలన విధించబడిరూడా పంజాబ్ రాష్ట్రంలోనే. ఈ రాష్ట్రంలో ఇంతవరకు తొమ్మిదిసార్లు రాష్ట్రపతిపాలన విధించారు.

సస్యశ్యామలం కానున్న థార్ ఎడారి?

వచ్చే యాభై సంవత్సరాల్లో మన దేశంలో వర్షాలు కేవలం వర్షాకాలంలోనే కాక సంవత్సరం పొడవునా కురుస్తాయట. ప్రఖ్యాత సోవియట్ భూశాస్త్రజ్ఞుడు, సోవియట్ యూనియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు అయిన ఎ.ఫ్. జూనోవ్ ఈ విషయం చెప్పారు. ఇంకో యాభై సంవత్సరాలలో భారతదేశ వాతావరణ చక్రంలో విస్తృతమైన, కీలకమైన మార్పులు సంభవిస్తాయని ఆయన ఇటీవల అలీగఢ్‌లో అన్నారు. వాతావరణంలో సంభవించే పెనుమార్పుల ఫలితంగా 21వ శతాబ్దాంతానికి రాజస్థాన్‌లోని థార్ ఎడారికూడా సస్యశ్యామలం అవుతుందని ఆయన తెలిపారు. అంటే "ఇదేమి లాహిరి, ఇదేమి గారడి, ఎడారిలోన పూలు పూచె ఎంత సందడి" అని థార్ ఎడారిలో పాడుకోవచ్చున్నమాట.

మంచి మాట :

మానవులు శ్రద్ధాభక్తులననుసరించి యీవి నిచ్చెదురు. పరుల భోజన పానీయములను గాంచి యోర్వలేని వారలు రాత్రింబగళ్ళు అశాంత మానసులై చివికి పోవుచుందురు.

-ధమ్మపదము

ఎవరినీ ఉద్ధరించదు ఈ విద్యా విధానం

మన విద్యా విధానంలో వాస్తవికత శూన్యం. మనం తయారుచేసిన విద్యావంతులను వినియోగించుకోవడంలో కృతకృత్యులం కాలేకపోతున్నాం. తత్ఫలితంగా నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నది. చాలమంది విద్యావంతులు ఉపాధికోసం విదేశాలకు వలస వెళ్లడం, విరాటంకంగా కొనసాగుతున్నది. మనకు ఏ రంగంలో ఎంతమంది అవసరమవుతారో అంతమందినే మన ఆర్థిక వ్యవస్థ తయారు చేయాలి. ఉదా : మనకు ప్రతి సం. నికి ఎంతమంది డాక్టర్లు, ఫ్యాజీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు కావాలో అంతమందినే మనం తయారు చేయుకల్గినట్లయితే నిరుద్యోగ సమస్యను నివారించవచ్చును. అంతేగాక వనరులు దుబారా కూడా జరుగదు.

మన విద్యాలయాలలో భౌతికస్థాపనా సౌకర్యాల విషయానికొస్తే, చాలవరకు విద్యాలయాలకు సరి అయిన భవన వసతి, బోధనా సామగ్రి, గ్రంథాలయం, ఆటస్థలం లేదని చెప్పాల్సి వస్తుంది. తరగతి గదులు విశాలంగా లేకపోవడమేగాక సరైన గాలి, వెలుతురు లేకపోవడం గమనార్హం. తగిన సంఖ్యలో కుర్చీలు, బల్లలు లేకపోవడం, ఉపాధ్యాయుడికి విద్యార్థుల సంఖ్యకు నిష్పత్తి కుదరకపోవడంవల్ల విద్యా బోధన ఆశించినంతగా ఉండటం లేదు.

ఇక పరీక్షా విధానానికి వస్తే విద్యార్థుల తెలివితేటలను కేవలం ఏ 2/12 గం.ల కాలంలోనే లేదా 3 గం.ల కాలంలోనో సంవత్సరమంతా చదివిన చదువును పరీక్షించడం జరుగుతున్నది. దీనివల్ల విద్యార్థులలో సహజ ప్రతిభ, తెలివితేటలు మరుగున పడిపోయి చదువు, పరీక్షా విధానం, యాంత్రికంగా, జ్ఞాపకశక్తి ఆధారంగా ఉంటున్నది.

ఉపకార వేతనములను విద్యార్థుల ప్రతిభా పాటవాలను దృష్టిలో ఉంచుకొని మంజూరు చేసిన వారికి విద్యవట్ల శ్రద్ధ కలుగుతుంది. అలా జరగని పక్షంలో వారు విద్యకోసంకాక కేవలం ఉపకార వేతనాలకోసమే విద్యాలయాలలో ప్రవేశం పొందుతారు.

వివిధ విద్యానివేదికలను పరిశీలించినట్లయితే, ప్రభుత్వం వాటిని ఆచరణలో పెట్టడంలో సఫలీకృతం కాలేదని చెప్పకతప్పదు.

1948లో కేంద్రీయ నలహా సంఘం రెండు కమీషన్లను నియమించింది. ఒకటి మాధ్యమిక విద్యకోసం డా. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన. రెండవది డా. రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతన వీటి ముఖ్య ఉద్దేశ్యం వీలైనంత త్వరలో (1960 వరకే) మన దేశంలో అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం. ఐతే, అది నేటికిని నెరవేరలేదు. ఇంకా ఇప్పటికి మన దేశంలో 60%పైగా జనభా నిరక్షరాస్యులు.

మన దేశంలో ఉన్నత విద్యను, పరిశోధనను ప్రోత్సహించుటకు డా. రాధాకృష్ణన్‌గారి నివేదిక ననుసరించి 'విశ్వవిద్యాలయ నిధుల సంఘం' (యు.జి.సి.)ని ఏర్పాటు చేయడం జరిగింది. ఐతే, దీని స్వతంత్ర ప్రతిపత్తి నామమాత్రమని చెప్పకతప్పదు. ఇది కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండి దాని ఆదేశాలమేరకు పని చేస్తున్నది.

1964లో నియమించబడిన 'కొఠారి కమీషన్' 1966లో తన నివేదికను సమర్పించింది. "అందరికీ విద్య - అందరికీ ఉపాధి" అనేది ఆ నివేదిక ముఖ్యాంశం. ఈ నివేదిక 1980 నుంచి అమలులోనికి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఐతే, పరిస్థితి మాత్రం "ఎక్కడ వేసిన గొంగలి అక్కడే" అన్నట్లున్నది.

ఇక విద్యకై ప్రణాళికలలో కేటాయించిన నిధులను పరిశీలించినట్లయితే, అవి ప్రతి ప్రణాళికలో పెరగడానికి బదులుగా తగ్గడం గమనార్హం!

ప్రథమ ప్రణాళికలో విద్యకై కేటాయించిన నిధుల శాతం 5.3, ద్వితీయ ప్రణాళికలో 4.9, తృతీయ ప్రణాళికలో 3.3, చతుర్థ ప్రణాళికలో 2.2, పంచమ ప్రణాళికలో 2.2, ఆరవ ప్రణాళికలో 2.2, ఏడవ ప్రణాళికలో 2.5 శాతం.

నేటికీ దేశ జనభా పెరుగుతూ, ద్రవ్యం విలువ పడిపోతూ ఉంటే విద్యా రంగానికి ఎక్కువ నిధులను కేటాయించడానికి బదులుగా తగ్గించడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు.

మన తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అన్నట్లు మనకు స్వాతంత్ర్యం వచ్చింది కాని ఆర్థిక స్వాతంత్ర్యం ఇంకా రాలేదు. మన విద్యా విధానంలో సరైన మార్పులు తీసుకొనివచ్చి మన దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే శాస్త్రజ్ఞులను, సాంకేతిక నిపుణులను నైపుణ్యంగల శ్రామికులను, ఉద్యమదారులను, డాక్టర్లను, ఇంజనీర్లను, ఆర్థికవేత్తలను తయారు చేయకల్గినప్పుడే మనకు నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం వస్తుంది.

దేశంలోని 6-11 సం.ల లోపు బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్యను (రాజ్యాంగం 45వ అధికరణ క్రింద ఉద్దేశించబడినది, స్వాతంత్ర్యం వచ్చిన 10 సం.లకే సాధించాలనుకున్నది) నేటికిని సాధించకపోగా, మూతన విద్యా విధానంలో దీని గూర్చి ప్రస్తావించలేదు.

క్రింది తరగతుల మార్కుల ఆధారంగాకాక కేవలం 7వ తరగతి పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా నవోదయ పాఠశాలలో ప్రవేశం కల్పించడం సమంజసంగా లేదు. విద్యార్థి ప్రతిభను ప్రారంభ దశ నుంచి పరిశీలించి పరిగణనలోనికి తీసుకోవడం సముచితం.

క్రొత్త కళాశాలలను, విశ్వ విద్యాలయాలను స్థాపించకపోవడం, క్రొత్త కోర్సులను ప్రోత్సహించక పోవడం, ఉన్నత విద్యావకాశాలను ప్రతిభావంతులకే కల్పించడం సరైనది కాదు. అభిరుచి, శ్రద్ధ ఉన్న వాళ్లందరికీ ఉన్నత విద్యావకాశాలను కల్పించాలి. నూతన కోర్సులను కూడా ప్రోత్సహించాలి.

విద్యాలయాలలో కంప్యూటర్లను ప్రవేశపెట్టడం. కనీసం కూర్చోవడానికి బల్లలు, స్వంత భవనాలు లేని నేటి దుస్థితిలో విద్యాలయాలలో కంప్యూటర్లను ప్రవేశపెట్టడమనేది విదేశాలలో కాలం చెల్లిన పనికి రాకుండా విద్య ఉన్న సరుకును దిగుమతి చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లవుతుంది. మనది అధిక జనాభా కల్గిన దేశం. అటువంటప్పుడు వాస్తవికతను మార్చి కంప్యూటర్లను ప్రవేశ పెట్టడమనేది 'నేల విడిచి సాము' చేసినట్లుగా ఉంటుంది.

డిగ్రీలతో నిమిత్తం లేకుండ ఉద్యోగావకాశాలను కల్పించడం అటువంటప్పుడు ఇన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు ఎందుకు? కాకపోతే అధిక విజ్ఞానం, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలి గాని విద్యా విధానంలో లోపాలున్నాయని, వాటిని సంస్కరించుకోవడానికి బదులుగా డిగ్రీలతోనే పనిలేదు. క్రొత్త కళాశాలల, విశ్వ విద్యాలయాల స్థాపన అవసరం లేదని పేర్కొనడమనేది 'కంటిలో నలుసు పడితే కనుగుడ్డునే పీకివేయాలన్నట్లుగా' ఉంటుంది.

మన వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం (వల్సిన దానికన్న ఎక్కువ జనభా) ఉన్నది, దానిని తొలగించడానికి మనం పారిశ్రామికంగా ముందంజ వేయాలి. అందుకోసం కావల్సిన ఉద్యమదారులను, సాంకేతిక నిపుణులను, నుశిక్షుతులైన శ్రామికులను తయారు చేయడానికి సంబంధించిన కోర్సులను మన విద్యాలయాలలో ప్రవేశపెట్టాలి.

మనది వ్యవసాయిక దేశం. అధిక జనభా గ్రామాలలోనే ఉంటున్నారు. కావున వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చెర్చి ఉత్పత్తి పెంచడానికి వల్సిన పరిజ్ఞానాన్ని వారి కందజేయడమే కాకుండ వారు పల్లెల నుంచి పట్టణాలకు ఉపాధి వలసి రాకుండ చూడాలి.

ఉపాధ్యాయులకు వారు బోధించుచున్న విషయములలో ఎప్పటికప్పుడు క్రొత్త విషయాలను, నవీన బోధనా పద్ధతులను తెలియజెప్పుటకు ప్రభుత్వం తరచు శిక్షణాతరగతులను నిర్వహించాలి.

శాస్త్రీయ విద్యా విధానం అమలు జరగాలి, అంటే ప్రస్తుతం అమలులో ఉన్న ఉపదేశాత్మక విద్యా విధానంలో హేతుబద్ధత చోటుచేసుకోవాలి.

విద్యా ప్రమాణాలను పెంచడానికి తిరిగి డిటెన్షన్ పద్ధతిని ప్రవేశపెట్టాలి.

విద్యార్థికి నిర్బంధంగాకాక అతనికి దేనిలో ఆసక్తి ఉన్నదో తెలుసుకొని దానికి సంబంధించిన విద్యను గరుపాలి.

ఐతే, అన్నింటికంటే ముఖ్యమైనది అటు ప్రభుత్వానికి, ఇటు అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, రాజకీయ నాయకులకు విద్యసంస్థల, విద్యాలయాలయేడల ఎనలేని గౌరవం, చిత్తశుద్ధి, దృఢ సంకల్పం ఉన్నప్పుడే విద్యాభివృద్ధికై చేపట్టిన ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుంది.

-డా. యస్. విజయకుమార్

ఉపగ్రహానికి తప్పిన ప్రమాదం

1984 ఏప్రిల్‌లో అమెరికా 9,630 కిలో గ్రాములు బరువు కల ఒక బారీ సైన్సు ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. గత ఆరేళ్లుగా ఈ ఉపగ్రహం కక్ష్యలో పరిభ్రమిస్తోంది. అయితే అది భూమి వాతావరణంలోకి చొచ్చుకొని వచ్చి బర్నింగ్‌అవుతూ ప్రమాదం సృష్టించింది. దీంతో అమెరికా తన స్పేస్ షటిల్ 'కొలంబియా'ను అంతరిక్షంలోకి పంపి ఆ బారీ ఉపగ్రహాన్ని మళ్ల భూమి మీదకు నెట్టి తీసుకొచ్చింది.

అత్యధికమైన ఈ ఉపగ్రహ వ్యయ కార్యక్రమాన్ని 'కొలంబియా' వ్యోమగాములు అత్యంత నమర్థంగా నిర్వహించారు. 'కొలంబియా' నుంచి ఒక పాడైపోవడానికి వస్తున్న నిమ్మదిగా ముందుకు సాగి కక్ష్యలో తిరుగుతున్న ఉపగ్రహాన్ని పట్టివేసింది.

ఉపగ్రహాన్ని 'కొలంబియా' యాంత్రిక హస్తం పట్టుకొన్న తరువాత దాన్ని నాలుగు సరుల పాలు ఆలాగే వుంచి అందులోని 57 ప్రయోగ పరికరాలను అన్ని కోణాల నుంచి పరిశీలించారు. ఆ తరువాత యాంత్రిక హస్తం మళ్లీ నెమ్మదిగా కదులుతూ ఉపగ్రహాన్ని 'కొలంబియా' సరుకుల గదిలోకి చేర్చివేసింది.

ఈ ఉపగ్రహాన్ని పట్టుకోవడానికి స్పేస్ షటిల్ 'కొలంబియా' ఇరవై ఇక్కట్లకోర్చి మీటర్లకు పైగా ప్రయాణించింది. మొత్తం మీద భూమిని యాభైసార్లు చుట్టివచ్చి వచ్చింది.

ఈ 1984లో అంతరిక్షంలో ప్రవేశపెట్టిన సైన్సు ఉపగ్రహం వాతావరణ, సముద్రాలపైన ప్రభావాలు లోపల నెమ్మదిగా భూమి వైపునకు తిరిగివచ్చడం ప్రారంభించింది. కొలంబియా వ్యోమగాములు ఈ ఉపగ్రహాన్ని పట్టుకొని భూమిపైకి తీసుకొని రాలేపోయినట్లయితే, అది గత నెలలో కక్ష్యలోంచివిడిపోయి భూమి వాతావరణంలో ప్రవేశించి బర్నింగ్‌అవుతూ పోతేదని శాస్త్రవేత్తలు అంచనా వేశారు.

కక్ష్యలో తిరుగుతున్న ఉపగ్రహాన్ని పట్టుకోవడానికి స్పేస్ షటిల్‌ని ఉపయోగించడం ఇదే మొదటిసారి కాదు. 1984

రేవుల్లో రవాణాభివృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ప్రధాన ఓడరేవులలో సరుకులు రవాణా సామర్థ్యం 1989-90లో 14.908 కోట్ల టన్నులకు పెరిగింది. అంతకు ఏడాది కంటే సామర్థ్యం ఐదు శాతం పెరిగింది.

మహారాష్ట్రలో గత మే నెలలో జనవరిలో సైక్లోన్ ఓడరేవును నెలకొల్పడంవల్ల సరుకులు రవాణా సామర్థ్యం పెరిగింది.

ప్రధానంగా ముడి ఇనుము, బొగ్గు, ఆహార ధాన్యాలు, ఎరువులు రవాణా పెరిగింది. 1987-88తో పోల్చితే కాయగూరలు, నూనెల రవాణా తగ్గింది.

కలకత్తా, కాండ్లా రేవుల్లో రవాణా ఒక శాతం తగ్గింది. సరుకులు రవాణా విశాఖపట్నం రేవులో అత్యధికంగా పెరిగింది.

విశాఖపట్నం రేవు లక్ష్యం 34.9 శాతం, మద్రాసు రేవు లక్ష్యం 38 శాతం కాగా లక్ష్యానికి మించిన రవాణా జరిగింది.

బొంబాయి రేవు అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పటికి గ్రతం సంవత్సరంకంటే తక్కువ రవాణా జరిగింది. రవాణాను కొంతవరకు హవాషేవాలోని జనవరిలో సైక్లోన్ రేవుకు మళ్లించడంవల్ల బొంబాయి రేవుకి తాకిడి తగ్గివుండొచ్చు.

డక్కెలి సమీపంలో ఉగాది సందర్భంగా తెలుగు గంగ ప్రత్యామ్నాయ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోరును రాష్ట్ర వ్యవసాయ అటవీ శాఖామాత్యులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ప్రారంభిస్తున్న దృశ్యం.

చీరాలలో కోతి స్వైర విహారం

చీరాల, ఏప్రిల్ 2 [నవవార్త] : పట్టణంలో ఇటీవల ఒక కోతి చేసిన అగడాలకు పలువురు గాయాలకు లోనయ్యారు. ఈ కోతి ఎక్కువగా పావరాజు తోటలో స్వైరవిహారం చేస్తోందని ప్రజలు తెలిపారు. చెట్టూజీ ఆసుపత్రిలో చికిత్సకై వచ్చిన ఇరువురు రోగులను కూడా ఈ కోతి గాయపరచిందని వారు తెలిపారు. ఈ విషయంపై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు విజ్ఞప్తి చేసినప్పటికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైన అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ఈ కోతి అగడాల నుండి కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు ప్రజారోగ్య సిబ్బందికి జీతాల్లేవు

కావలి, ఏప్రిల్ 2 (నవవార్త) : 1979 నుంచి పనులు రిదిజన్ జరగని కారణంగా కావలి మున్సిపాలిటీ అర్థికంగా దెబ్బతిన్నదని, ఈనాటికి రిదిజన్ పనులు జరగకుండా పోవడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ డాక్టరు ఎన్. ప్రభాకరనాయుడు అన్నారు. స్వార్థం కోసం కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లిస్తూ, ప్రజారోగ్య సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్నజ్ఞ సమావేశంలో ప్రకటించి విడో తీవ్ర ఆందోళన చేపడుతామని శ్రీ కోదండం హెచ్చరించాడు. మున్సిపాలిటీ అధ్యక్ష పదవికి అధ్యాక్షుడుగా వున్నందువల్ల ఇలాంటి పొరపాట్లు జరుగుతాయని అందుకు పాలకులు బాధ్యులు కారని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ నాయకుడు అన్నారు.

23వ వార్డు కౌన్సిలర్ శ్రీ షేక్ మస్తాన్ షరీఫ్ కాంట్రాక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరెడ్డి సాల్వెన్సీ వివరాలను కోరుతూ ప్రవేశపెట్టిన అంశాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ షేక్ బుంతుల్లా, శ్రీ చెవూరి తిరుపాల్ అభ్యంతరం తెలిపారు. శ్రీ రెడ్డి కేసు హైకోర్టులో వున్నందువల్ల ఆయన సంతాయిషీ, ఇవ్వాలనే వుద్దేశంతో ఈ అంశాన్ని ప్రవేశపెట్టినట్లు శ్రీ షరీఫ్ తెలిపారు. 7వ వార్డు కౌన్సిలర్ శ్రీ మహమ్మద్ ఇనాముల్ హస్సేన్ శ్రీ రెడ్డి విషయం హైకోర్టులో వున్నందున ఆ అంశాన్ని చర్చించడం కోర్టు ధిక్కరణ అవుతుందని అన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ శ్రీ శ్రీనివాసులు, 1వ వార్డు కౌన్సిలర్ శ్రీ వెంకటేశ్వర్లు కేసులు సంబంధించిన వివరణలు అడిగి తెలుసుకోవడంలో తప్పేమిటని వైస్ చైర్మన్‌ని ప్రశ్నించారు. 27వ వార్డు కౌన్సిలర్ శ్రీ రాములు మాట్లాడుతూ, కొన్ని లక్షల రూపాయలతో ట్రాక్టర్లు రిపేరుకని చెప్పిస్తున్నా ఫలితం కనపడటం లేదని, ట్రాక్టరు నెంబరు తెలియకుండా అజెండాలో రిపేర్లకు 780 రూపాయలు మంజూరుకు పెట్టడం అన్యాయమని అన్నారు. 12వ వార్డు కౌన్సిలర్ శ్రీ కె. ప్రతాప్, 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎ. నాగేశ్వరరావు తమ వార్డులో ప్రతిపాదనలు పెట్టకుండా, కొన్ని వార్డులకు సంబంధించిన ప్రతిపాదనలు కౌన్సిల్ ఆమోదం కోసం పెట్టడం సమంజసం కాదని ఆలోచించారు. 28వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎ. రమణారెడ్డి తన అంశాలను అజెండాలో ఎందుకు పెట్టలేదని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. దేశం విప్ శ్రీ కె. మూలకొండయ్య, సి.పి.ఎం. కౌన్సిలర్ శ్రీ రామకృష్ణ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

andhra pradesh forest development corporation limited

ఆంధ్రప్రదేశ్ అటవీఅభివృద్ధిసంస్థ

డివిజనల్ మేనేజర్ వారి కార్యాలయము, పాల్వంచ

లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం - 507 106.

రి.నెం.1-8-33/89-90/డి.యం/పాల్వంచ, తేది 26-3-90

వేలం ప్రకటన

ఇందుమూలముగా అందరు పాటదారులకు తెలియజేయునది ఏమనగా జనరల్ సేల్ నోటీసు 1-8-33/89-90/డి.యం/ పాల్వంచ తేది 4-2-90 నిబంధనల ననుసరించి పాల్వంచ, కొత్తగూడెం ప్రాజెక్ట్ డివిజన్‌లో కార్పొరేషన్
వారిచే పెంచబడిన జామాయిల్ మరియు వెదురు ప్లాన్‌టేషన్ ఏరియాలో నరకబడిన వంట చెఱకు బహిరంగ వేలం వేయబడును. పూర్తి వివరములకు డివిజనల్ మేనేజరు, పాల్వంచ కొత్తగూడెం (హా.క్వా) లక్ష్మీదేవిపల్లి వారి కార్యాలయము నుండి గాని, సంబంధిత ప్లాన్‌టేషన్ మేనేజరు వారి కార్యాలయము నుండి గాని పొందవచ్చును.

ప్రతినెల ఈ క్రింద వివరించిన తేదీలలో

కొత్తగూడెం -6వ తారీఖు ఒకవేళ ఆరోజు ప్రభుత్వ సెలవు దినము

సత్తుపల్లి - 23వ తారీఖు అయినయెడల తదుపరి కార్యాలయము పనిచేయు రోజున వేలము చేయబడును.

డి.వి. జయరాంప్రసాద్,
డివిజనల్ మేనేజరు,
పాల్వంచ, హా.క్వా. కొత్తగూడెం, జిల్లా ఖమ్మం.

25 వేల జనాభాకి పోస్ట్‌మాన్ ఒక్కడే

ఉప్పగుండూరు, ఏప్రిల్ 2 (నవవార్త): ఉప్పగుండూరుకి, పరిసర రెండు గ్రామాలకు కలిపి ఒకే ఒక్క పోస్టుమన్ ఉత్తరాలను బట్వాడ చెయ్యవలసి ఉంది. ఈ మూడు ఊళ్ళు జనాభా 25 వేలు. ఉప్పగుండూరుకి 3 కి.మీ. దూరంలో గల ఓమ్మెవరం, 2 కి. మీ. దూరంలోని నీలాయపాలెం, 3 కి.మీ. దూరంలోని రైల్వేస్టేషన్‌కు ఒక్కరే ఉత్తరాలు బట్వాడ చెయ్యవలసి ఉంది. ఉప్పగుండూరు పారిశ్రామికంగా వ్యాపార వాణిజ్య పరంగా ప్రతినిధియం 2 వేల ఉత్తరాలు బట్వాడా చెయ్యవలసి వుంది. ఉదయం 8 గంటలకు ప్రారంభించిన బట్వాడా సాయంత్రం 7 గంటల వరకు కొనసాగుతూ ఉంటుంది.

కనుక ఇక్కడ మరో పోస్టుమాన్‌ను నియమించవలసిందిగా స్థానిక వినియోగదారుల సంఘం కార్యదర్శి శ్రీ కోటా వెంకటేశ్వర్లు, శ్రీ గుమ్మడి రాఘవరావు అధికారులను కోరారు.

కారు ఢీ: వృద్ధునికి గాయాలు

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త): తిరుపతి- చంద్రగిరి రోడ్డుపై ఎస్.వి. యూనివర్శిటీ ఆరోగ్య కేంద్రంవద్ద ఒక వృద్ధుడిని ఢీ కొట్టి, పెళ్ళిపోయిన జీపును, ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోని బద్రాపేటవద్ద, పోలీసులు పట్టుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వృద్ధుడిని రూయా ఆసుపత్రిలో చేర్పించట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ ద్వంద్వవైఖరి: నాయుడు విమర్శ

నెల్లూరు, ఏప్రిల్ 2 [నవవార్త] : కేంద్ర ప్రభుత్వం వాణిజ్య బ్యాంకుల నుండి రుణాలు తీసుకొన్న రైతుల్ని రుణ విముక్తుల్ని చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాల మాఫీ ప్రసక్తి లేదని ప్రకటన చేయడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి అద్దంపడుతోందని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. సహకార సంఘాల్లో వున్న రైతాంగాన్ని రుణ విముక్తుల్ని గావించడానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు సంఘాలు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని ఆయన రైతు సంఘాల ప్రతినిధుల్ని కోరారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రజల సానుభూతి సంపాదన కోసం కంటితుడుపు మాటలు మాట్లాడటం, అధికారాన్ని కైవసం చేసుకొన్న అనంతరం మరోరకంగా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి పరిపాటేనని, డబుల్ స్టేట్‌మెంట్లు ఇవ్వడం కూడా వారికి అనవాయితీ అని ఆయన ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ రుణాలు మాఫీ కోరుతూ కేంద్ర మంత్రి శ్రీ రాజేష్‌పైలెట్‌తో సదస్సులు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకుల్లో ఋణాల్ని రద్దు చేయాలని కోరుతూ ఈ మేరకు శాసనసభలో ఒక తీర్మానాన్ని ఆమోదించడం కూడా జరిగినట్లు, అయితే అధికారం రావడంతో శాసనసభలో మంత్రి స్టేటు ఫిరాయించి రుణాల మాఫీ ప్రసక్తి లేదని ప్రకటన చేయడం కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయానికి దర్పణేనని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాల మాఫీ విషయంలో బ్యాంకుల్లో కొన్ని వివాదాలు తలెత్తుతున్నాయని, ఈ విషయాలపై ఏప్రిల్ 2వ తేది రాష్ట్ర రైతు కార్యాచరణ కమిటీ సభ్యులు ఢిల్లీ వెళుతున్నట్లు 3, 4 తేదీల్లో ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను, కేంద్ర ఆర్థిక, వ్యవసాయ మంత్రుల్ని కలుసుకొని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని వారికి వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఢిల్లీకి వెళ్ళే ప్రతినిధి వర్గంలో తమ బి.జె.పి. పార్టీ తరపున తను, శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ ఎం. రమణారెడ్డి, సి.పి.ఐ. పార్టీ వారు శ్రీ చంద్రరాజేశ్వరరావు, శ్రీ ఎన్. శివరామిరెడ్డి, మార్క్సిస్టు పార్టీ తరపున శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ బి. ఎన్. రెడ్డి, జనతాదళ్ ప్రతినిధిగా శ్రీ భవనం వెంకట్రాం వున్నట్లు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు వెల్లడించారు.

కందుకూరులో ఇళ్లపట్టాల పంపిణీ

కందుకూరు, ఏప్రిల్ 2 (నవవార్త) : ఉగాది సందర్భంగా బలహీన వర్గాలకు చెందిన 198 ఇళ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు యం. ఆర్. ఓ. శ్రీ పి. ఎల్. నరసింహారావు తెలిపారు. కందుకూరులో 64 మందికి, పొలూరులో 119 మందికి, మూచవరంలో 15 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

9 లక్షల 60వేల మిగులుతో చీరాల మున్సిపల్ బడ్జెట్

చీరాల, ఏప్రిల్ 2 (నవవార్త): చీరాల పురపాలకసంఘం 1989-90 సంవత్సరపు సవరణ బడ్జెట్‌ను, 1990-91 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమోదించింది.

నూతన బడ్జెట్ రు. 7,73,091 ప్రారంభ నిల్వగా ఉంటుంది. ఆదాయం రు. 1,75,88,678లు కాగా, ఖర్చు రు. 1,74,00,786లు ఉండగలదు. అయితే మిగులు 9,60,983 రూపాయలు ఉంటుంది.

ఆదాయంలో ముఖ్యంగా ఆస్తి పన్ను నుండి 40 లక్షల 6 వేల 120 రూపాయలు, వినోదపు పన్ను నుండి 18 లక్షల 60 వేలు, ప్రభుత్వం మంజూరు చేసే గ్రాంటుల క్రింద 9 లక్షల 46 వేలు, వివిధ షావులనుండి అద్దె రూపంలో 4 లక్షల 10 వేల రూపాయలు ఆదాయంగా వస్తాయి. కాగా ఖర్చుల పద్దులో 5 లక్షల 76 వేల రూపాయలు రహదారులకు, 42 లక్షల 72 వేలు ప్రజారోగ్యానికి చూపబడ్డాయి.

సమావేశానికి మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. దశరథరామయ్య అధ్యక్షత వహించారు.

నీటిలో మునిగి ఇద్దరు బాలికలమృతి

నెల్లూరు, ఏప్రిల్ 2 [నవవార్త] : స్థానిక స్పిన్నింగ్ మిల్స్ వెనుభాగంలో వున్న ఒక గుంటలో పడి ఆదివారం ఇద్దరు బాలికలు మృతి చెందారు. ఆ బాలికలు ఇద్దరు స్నానం చెయ్యడానికి ఆ గుంటలో దిగి మృతి చెందినట్లు తెలిసింది. ఆ ఇరువురు బాలికలు పాతకాగితాలు ఏరుకునే వారుగా భావిస్తున్నట్లు 5 వ పట్టణ పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన స్థలంలో చెత్త కాగితాల బస్తాలు వుండటాన్ని బట్టి తాము ఆ విధంగా భావిస్తున్నామని పోలీసులు తెలియజేసారు.

భద్రాద్రి రాముని కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

భద్రాచలం, ఏప్రిల్ 2 [నవవార్త] : భద్రాచల క్షేత్రంలో బుధవారం జరగనున్న శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

దాదాపు 3 లక్షలకు పైగా యాత్రికులు, భక్తులు 'శ్రీరామనవమి' శ్రీ సీతారాము కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించడానికి రావచ్చునని అంచనా.

గత రెండు సంవత్సరాలుగా మంద కొడిగా భక్తులు శ్రీరామనవమికి రావడం వల్ల, పైగా 'పట్టాభిషేకం' జరిగి మూడు సంవత్సరాలు దాటుతుండడం వల్ల ఈ ఏడాది భక్తుల రద్దీ పెరగ వచ్చునని అంచనాలు చేస్తున్నారు.

కళ్యాణ మంటపం చుట్టూ, స్టేడియంపైనా పందిర్లు వేసారు. కళ్యాణ మంటపం చుట్టూ అలంకారం చేసారు.

మంచినీటి పంపులు అన్ని ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేశారు. ఆర్.టి.సి. ప్రత్యేక బస్సు స్టాండు నిర్మాణం ముగిసింది. కలెక్టర్, ఎస్.పి. ముఖ్య అధికార్ల పర్యవేక్షణలో ఏర్పాట్లు ఉధృతం చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎల్లవేళలా పని చేస్తున్నాయి. 'అగ్నిమాపక దళాలు' సిద్ధం చేసారు.

ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పూర్తి జాగ్రత్తలు గైకొంటున్నారు.

విద్యుదీపాలంకరణతో భద్రాచలం క్షేత్రం యాత్రికులను ఆహ్వానిస్తుంది.

రామమూర్తికి విశిష్ట సేవా పతకం

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త) : అవినీతి నిరోధకశాఖకు చెందిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ రామమూర్తికి, ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉగాది నాడు ఉత్తమ సేవా పతకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ అవార్డు క్రింద ఆయనకు 3 వేల రూపాయల నగదు, నెలసరి జీతంలో రు. 30 పెరుగుదల ఉంటాయి. ఈయన 1969లో ఎస్.ఐ.గా పోలీసు సర్వీసులో చేరారు. ఇప్పటివరకు ఆయన 35 రివార్డులను పొందారు. ఈయన అనంతపురం జిల్లా కదిరికి చెందినవారు.

సమస్యల వలయంలో అమ్మనబ్రోలు ఆసుపత్రి

ఉప్పగుండూరు, ఏప్రిల్ 2 (నవవార్త) : ప్రకాశంజిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలో అగ్రస్థానం పొందిన అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేడు అధికారుల నిర్లక్ష్యంవల్ల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నది. 1964లో స్థాపించిన ఈ ఆరోగ్య కేంద్రం 64 గ్రామ ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించిందని, కాని ఈ ఆసుపత్రి నిరుపయోగంగా ఉందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదివరలో ఈ ఆసుపత్రిలో ముగ్గురు డాక్టర్లు వుండేవారని ప్రస్తుతం ఒక్క డాక్టరు వుంటే గొప్ప అని వారు తెలిపారు.

ఈ దుస్థితి రావడానికి డాక్టర్లు సిబ్బంది గైరుహాజరు అవడమని, ఈ ఆసుపత్రిలో వైద్య పరికరాలు లేకపోవడం శోచనీయమని వారు వివరం వ్యక్తం చేసారు.

ప్రస్తుతం ఇక్కడ వైద్యం చేయించుకోవాలంటే భయపడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ ఆసుపత్రి పరిస్థితి గురించి జిల్లా వైద్యాధికారులకు విన్నవించినప్పటికి అసలు పట్టించుకోవటంలేదని అన్నారు. ఎప్పుడైన తనిఖీ చేయడానికి అధికారులవస్తే డాక్టర్లుగాని, సిబ్బందిగాని అందుబాటులో వుండరని, పైగా వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోరని వారు ఆరోపించారు. ఈ ఆసుపత్రికి అంబులెన్స్ వున్నా అది ఎందుకు ఉపయోగపడదని, ఎప్పుడైన అవసరమైతే ఆసుపత్రివారికి తెలియజేసినా వారు వారని బి.జె.పి. కన్వీనర్ శ్రీ నాన వెంకటనుబ్బయ్య తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని ఈ ఆసుపత్రి పరిస్థితిని మెరుగుపరచి ప్రజలకు ఉపయోగపడేటట్లు వుండాలని గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు వేయడానికి టెండర్లు ఖరారు

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త): తిరుపతి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్టాండు ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి, ఎస్.వి. వ్యవసాయ కళాశాలవరకు 'హాట్‌మిక్స్'తో రోడ్డు వేయడానికై టెండర్లు ఖరారయ్యాయని రోడ్డు భవనాల శాఖ ఇ.ఇ. శ్రీ ఓబులనాయుడు తెలిపారు.

ఈ ఆర్. అండ్ బి. రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, నేతాజీ వీధి, చౌరి వీధి, ప్రకాశం రోడ్డు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మీదుగా ఎస్.వి. వ్యవసాయ కళాశాల వరకు వేయటం జరుగుతుంది.

ఈ రోడ్డు "హాట్‌మిక్స్"తో వేయడానికి 25 లక్షల రూపాయలు వ్యయం కాగలదని ఆయన తెలిపారు.

తిరుపతి పట్టణానికి చెందిన శీలా మహల్- కరకంబాడు రోడ్డు, తిరుపతి- విమానాశ్రయం, రేణిగుంట- కరకంబాడు, తిరుచానూరు- ముత్యాలరెడ్డిపల్లి బైపాసు రోడ్లు పని కూడా త్వరలో చేపట్టనున్నట్లు శ్రీ ఓబులనాయుడు తెలిపారు.

అప్పారావుకుసన్మానం

చీరాల, ఏప్రిల్ 2 (నవవార్త): టౌన్‌ప్లానింగ్ అధికారిగా చీరాల మున్సిపాలిటీలో పనిచేస్తూ పదవీ విరమణ చేయనున్న శ్రీ సి.హెచ్. అప్పారావును మున్సిపల్ కౌన్సిల్ సత్కరించింది. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ దశరథ రామయ్య, కౌన్సిలర్లు శ్రీ అప్పారావు సేవలను కొనియాడారు.

దొంగతనం

చీరాల, ఏప్రిల్ 2 [నవవార్త] : స్థానిక పావరాజు తోటలో నివసించే శ్రీ ప్రవుల్ల చంద్ర గుప్త ఇంటిలో దొంగలు ప్రవేశించి సుమారు 15 వేల రూపాయల విలువ గల ఆభరణాలు దొంగిలించినట్లు తెలిసింది.

చీరాల డి.ఎస్.పి. శ్రీ మురుగేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పొట్టూరి వారి వీధిలోని కమర్షియల్ టాక్స్ ఉద్యోగి ఇంట్లో దొంగలు ప్రవేశించి 20 వేల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలు దొంగిలించారు.

ఎం.డి.ఒ.లను నియమించాలి

వెంకటగిరి, ఏప్రిల్ 2 (నవవార్త): నెల్లూరు జిల్లాలోని మొత్తం 46 మండలాలలోనూ, 28 మండల ప్రజాపరిషత్‌లకు, రెగ్యులర్ ఎం.డి.ఒలు లేని కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని, తక్షణం ఈ మండలాలకు మండల అభివృద్ధి అధికారులను వెంటనే నియమించాలని నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ డేగా నరసింహారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

టి.టి.డి. నూతన జాయింట్ ఇ.ఒ.గా జనార్దననాయుడు

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త): ప్రస్తుతం హైదరాబాదు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుగా పనిచేస్తున్న శ్రీ జనార్దననాయుడును, రాష్ట్ర ప్రభుత్వం టి.టి.డి. జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నియమించింది. ఆయన ఈనెల 4,5 తేదీలలో పదవీ బాధ్యతలు స్వీకరించవచ్చని టి.టి.డి. ఇ.ఒ. శ్రీ వెంకటపతిరాజు తెలిపారు.

ఉగాది సందర్భంగా తిరుపతిలోని రాష్ట్ర సమాచార కేంద్రంలో జరిగిన కవి సమ్మేళనంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వై.వి. రత్నం, టి.టి.డి. మాజీ చైర్మన్ శ్రీ సి.హెచ్. అన్నారావు, జిల్లా అదనపు జడ్జి శ్రీ సి.హెచ్. ఆర్. ప్రసాద్, టి.టి.డి. పి.ఆర్.ఒ. డా. సూర్యనారాయణమూర్తి పాల్గొన్నప్పటి దృశ్యం.

టి.టి.డి. సమాచార కేంద్రం

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త) : కంచిపురంలో ఒక సమాచార కేంద్రాన్ని, ఒక చౌల్ట్రీని నిర్మించే విషయాన్ని టి.టి.డి. పరిశీలిస్తున్నదని ఇ.ఒ. శ్రీ వెంకటపతిరాజు తెలిపారు. ఇందుకై స్థలాన్ని కంచి కామకోటి పీఠం నుండి దీర్ఘకాలిక లీజుపై టి.టి.డి. తీసుకున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నుండి కంచికి వచ్చే యాత్రికులు తగిన వసతి సౌకర్యం పొందడం వల్ల పడుతున్న ఇబ్బందులను కంచి జగద్గురు శంకరాచార్య గుర్తించి సమాచార కేంద్రాన్ని, చౌల్ట్రీని నిర్మించేందుకు టి.టి.డి.కి స్థలాన్ని ఇస్తామని తెలిపారని ఇ.ఒ. అన్నారు. వాటిని నిర్మించేందుకుగాను మొత్తం 20 లక్షల రూపాయల ఖర్చుకాగలదని కూడా ఆయన తెలిపారు.

కందుకూరు గవర్నమెంట్ ఆస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సా శిబిరాన్ని ప్రొఫెసర్ శ్రీ కె. పి. సింగ్ ప్రారంభిస్తున్న దృశ్యం.

వరలక్ష్మి అదృశ్యం తండ్రి ఫిర్యాదు

నెల్లూరు, ఏప్రిల్ 2 (నవవార్త) : గూడూరు పట్టణంలోని వరదానగర్‌కు చెందిన శ్రీ ఎస్. గోపాల్ తన కూతురు కనపించటంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన కుమార్తె కుమారి ఎస్. వరలక్ష్మి, శ్రీమతి దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నదని, గత గురువారం పరీక్షలు రాయడానికని వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని ఆయన తెలిపారు.

వేటపాలెంలో కు.ని. ఆపరేషన్‌లు

చీరాల, ఏప్రిల్ 2 (నవవార్త): వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సా శిబిరంలో 35 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు జరిగాయి.

డా. కె.సి. సుబ్బారావు, డా. ప్రసాద్, డా. రాజేశ్వరి ఆపరేషన్‌లను నిర్వహించారు.

ప్రివేర్ స్వచ్ఛంద సంస్థ వారు ఆపరేషన్‌లు చేయించుకున్నవారికి రు. 250 విలువగల స్టీలు పాత్రలు పంపిణీ చేశారు.

రైలు ఛార్జీలు పెంచినందుకు ధర్నా

తిరుపతి, ఏప్రిల్ 2 (నవవార్త): పెంచిన రైలు ఛార్జీలను తగ్గించాలని తిరుపతి తూర్పు రైల్వే స్టేషన్ వద్ద ధర్నా జరిగింది. ప్రజాతంత్ర యువజన సమాఖ్య, భారత విద్యార్థి సమాఖ్య, కార్మిక సంస్థలకు చెందిన దాదాపు 2 వందల మంది స్త్రీ పురుషులు, విద్యార్థులు రైల్వే స్టేషన్ వద్ద బైఠాయింపు చేసి ఒక వినతిపత్రాన్ని రైల్వే అధికార్లకు అందజేశారు.

రాజీనామాలవల్ల పార్టీకి నష్టంలేదు

భద్రాచలం, ఏప్రిల్ 2 (నవవార్త) : తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో మాజీ శాసనసభ్యులు కొందరు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయటం వారి అవకాశవాదానికి నిదర్శనమని భద్రాచలం డివిజన్ తెలుగుదేశం నాయకుడు శ్రీ రామవరపుల రవిరుమార్ విమర్శించారు. వారి రాజీనామావల్ల పార్టీ కెటువంటి నష్టం లేదని ఆయన అన్నారు.

షె.కు., షె.తె. సర్పంచ్‌లకు కాంపెన్సేటరీఎలవెన్స్

వెంకటగిరి, ఏప్రిల్ 2 (నవవార్త): నెల్లూరు జిల్లాలోని షెడ్యూల్డు కులాలు షెడ్యూలు జాతులకు చెందిన గ్రామ సర్పంచ్‌లకు 1987-88, 1988-89 సంవత్సరాలకు కాంపెన్సేటరీ అలవెన్స్ క్రింద ప్రభుత్వం 4,13600 రూపాయలు మంజూరు చేసినట్లు అధికారికంగా తెలిసింది. ఈ మొత్తాన్ని ఆయా గ్రామ సర్పంచులకు జమ చేసినట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు.

వెంకటగిరిలో మార్చి 28వ తేదీ శ్రీ మేడసాని మోహన్ అష్టావధానం కార్యక్రమంలో స్థానిక లైన్స్ క్లబ్-నకు సమాఖ్య- శ్రీ మేడసాని మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

భారత ప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ,

హెవీ వాటర్ బోర్డ్

ప్రకటన నెం.1/90

హెవీవాటర్ ప్రాజెక్టు (మణుగూరు) ఖమ్మం జిల్లా, ఆం.ప్ర. నందున్న యీ క్రింద తెలిపిన తాత్కాలిక వుద్యోగాలకోసం దరఖాస్తులు కోరబడుచున్నవి.

1.సెంటిక్ అసిస్టెంట్-సి(ఎలక్ట్రికల్)

ఉద్యోగాల సంఖ్య-1, జీతం స్కేలు:రూ.1640-60-2600-ఇబి-75-2900. వయోపరిమితి: 45 యేండ్లకు మించరాదు.

కనీసఅర్హతలు మరియు అనుభవం:

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌నందు 1.SC తర్వాత రెండేండ్లు లేదా ఎస్.ఎస్.సి తర్వాత మూడేండ్లు) డిప్లమో పొందివుండి, వపర్-ట్రాన్స్‌ఫార్మర్లు హెచ్.టి.స్విచ్‌గేర్ మరియు ఎల్.టి.స్విచ్ గేర్‌లుగల సబ్-స్టేషన్‌ను ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ చేయడంలో కనీసం నాలుగేండ్ల అనుభవం. ఇంటి వైరింగు, విద్యుత్ లైటింగు మరియు స్క్రేయిల్ వగైరాల యందుకూడా అనుభవం వుండాలి.

శారీరక ప్రమాణాలు:

ఎత్తు: 160 సెం.మీలు, బరువు-45

గంటలతరబడి వృధాచర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : కాంగ్రెసేతర పక్షాలు శాసనసభలో ప్రజా ప్రయోజనంలేని అంశాలపై గంటలతరబడి అనవసర చర్చలు జరిపి విలువైన కాలాన్ని వృధా చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీకి చెందిన 7 గురు శాసన సభ్యులు ఆరోపించారు.

అదివారం నాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. లు శ్రీయుతులు వి. శ్రీనివాస్, సంతోషిరెడ్డి, మారిరామాతో గయ్య, సుభాషచంద్రబోస్, కొందారెడ్డి, బాలకోటిరెడ్డి, పైడి శ్రీరాములూర్తి పాల్గొనారు.

ప్రతిపక్షాలధోరణిపై కాంగ్రెస్ఎదురుదాడి

ఒకవైపు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తూ, మరో వైపు శాసనసభలోనే ఇర్రా చేస్తామని, స్పీకర్ని ఘెరావ్ చేస్తామని ప్రతిపక్షాల నాయకులు ప్రకటనలు చేయడం శోచనీయమని వారు అన్నారు.

రాష్ట్రాంగంలోని 211 అర్టికల్ ప్రకారం జడ్జీల నియామకంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చించకూడదని స్పష్టంగా ఉన్నప్పటికి తెలుగుదేశం పార్టీ సభ్యులు రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ సీతారామారెడ్డిపై సభలో అనవసరమైన వ్యాఖ్యలు చేశారని వారన్నారు.

జస్టిస్ సీతారామరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి బంధువుకారని కాంగ్రెస్ ఎ.ఎల్.ఎ.లు అంటూనే ఆయన చెన్నారెడ్డి మేనమామ స్వర్గీయ కొండా వెంకటరంగారెడ్డి పెద్దకుమారుడు జస్టిస్ మాధవరెడ్డి తోడల్లుడని వివరించారు.

శాసన సభా కార్యవర్గ నియామకంపై కూడా తెలుగుదేశం పార్టీ వారు అనవసరంగా గంటన్నర చర్చ జరిపారని వారు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ వారు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నప్పటికి అనుభవంగల సి. పి. ఐ., బి.జె.పి. పక్షాలవారుకూడా మాస్తూ ఊరుకుంటూ, తెలుగుదేశంతో చేతులు కలిపి సభలో సత్యాగ్రహం చేస్తామనడం దురదృష్టకరమని వారన్నారు.

తెలుగుదేశం పార్టీ ఏడు సంవత్సరాల పాలనను ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో ప్రజలు తెలుసుకుంటారనే భయంతో సభా సమయాన్ని వృధా చేస్తున్నారని వారు ఆరోపించారు.

సభలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ ఎన్.టి. రామారావుకు కేటాయించిన సీట్లో ఆయన లేనప్పుడు శ్రీ చంద్రబాబునాయుడు కొడ్డినేను, శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు కొడ్డినేను కూర్చుంటున్నారని కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. లు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

కొత్తపన్నులేని కాశ్మీర్ బడ్జెట్

జమ్మూ, ఏప్రిల్ 2 : 1990-91 సంవత్సరానికి జమ్మూ-కాశ్మీర్ బడ్జెట్‌లో కొత్త పన్నులేవీ లేవు.

జమ్మూ-కాశ్మీర్ వ్యాపారంప్రకారంలో తనకున్న అధికారాలను వినియోగించుకుని గవర్నరు శ్రీ జగ్‌మోహన్ రాష్ట్ర బడ్జెట్‌ను మంజూరుచేశారు.

బడ్జెట్‌లో రు 371.14 కోట్ల లోటు చూపబడింది. 1990-91 సంవత్సరానికి రు 2427 కోట్ల గవర్నరు మంజూరు చేశారు. 1989-90 సంవత్సరానికి రు 206 కోట్ల అదనపు ఖర్చును కూడా. ఆయన ఆమోదించారు.

ఉగ్రవాదుల అరెస్టు

జమ్ము, ఏప్రిల్ 2 : అక్రమిత కాశ్మీర్‌లోకి దొంగచాటుగా వెడుతున్న 18 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. దీంతో యిలా అరెస్టు చేయబడినవారి సంఖ్య 72కు పెరిగింది.

శేఖర్ కా ఖేల్ షురూ!!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

జాగ్రత్త! చంద్రశేఖర్ చదరంగం పావులు కదపడం ప్రారంభించారు. ప్రధాని శ్రీ వి.పి. సింగ్, ఉపప్రధాని శ్రీ దేవీలాల్ మధ్య మెహం నంమటనికై ఉత్తరప్రదేశ్ జనతాదల్ అధ్యక్ష పదవికి నియామకంపై ఒక ఒప్పందం కుదిరేటట్లు కనిపించడంలో శ్రీ చంద్రశేఖర్ ఒకే ఒక పావును కదిపి అడ్డంపేశారు.

ఇటీవల జనతాదల్‌లో నెలకొనివున్న పరిణామాలను గమనిస్తే శ్రీ వి.పి.సింగ్ మెహం నంమటనలపై మౌనం వహించడానికి, దానికి ప్రతిగా ఉత్తరప్రదేశ్ జనతాదల్ అధ్యక్షునిగా శ్రీ సింగ్ నమిన బంధువు శ్రీ సంజయ్‌సింగ్ నియామకానికి శ్రీ దేవీలాల్ అడ్డుపడకుండా వుండటానికి ఆంగీకారం కుదిరే మార్గాలు కనిపించాయి. దీని వల్ల శ్రీ వి.పి.సింగ్‌కు అనేక లాభాలు కలుగుతాయి. తనను ప్రధాని గద్దెపైకి ఎక్కించిన శ్రీ దేవీలాల్‌తో తనకు సమసిపోవడం, ఉత్తరప్రదేశ్‌లో ములాయంసింగ్ యాదవ్ పాలనపై వత్తిడిసాధించగల తన బంధువు శ్రీ సంజయ్‌సింగ్‌కు రాష్ట్రపార్టీ నేతృత్వం కట్టబెట్టడం, వీటన్నిటికీ మించి శ్రీ దేవీలాల్ తనతో కలిసి శ్రీ చంద్రశేఖర్‌ను అణచివుంచడానికి సహకరించడం ఈ ఒప్పందంతో శ్రీ సింగ్‌కు వచ్చినదే లాభాలు.

అయితే చంద్రశేఖర్‌కు యివన్నీ తెలియవా? ఈ అలోచనలు మెదలటంతోనే జనతాదల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ దేవీలాల్ చేతనే నియమితుడైన తన అనుయాయి శ్రీ యశ్వంత్ సిన్హాను పిలిపించారు శ్రీ శేఖర్. అంతే! మెహం నంమటనలపై నైతిక రాజకీయ విలువలతో రాజీపడవద్దని శ్రీ సిన్హా ప్రధానికి శేఖ వ్రాశారు.

దీనితో మెహం నంమటనలను వ్యతిరేకించేవారికి బలం చేకూరింది. ప్రధానికి వచ్చివెల్కాయ గొంతుపై పడింది. శ్రీ వి.పి.సింగ్, శ్రీ దేవీలాల్ కలిస్తే, ఒక ఒప్పందానికి వస్తే తన పావులు బిగిసి పోతాయని శ్రీ చంద్రశేఖర్‌కు తెలుసు. అందుకే అలోచకగా ఒక పావును కదిపి ఎదుటి పక్షం అటును బిగించేశారు.

నిదానికి మెహం నంమటనలు జరిగిన నెల తరువాత శ్రీ సిన్హా ప్రధానికి శేఖ వ్రాశారు. ఎందుకు? ప్రధాని, ఉపప్రధాని ఒక అవగాహనకు వస్తారనే మాటను కనిపించడమే దానికి కారణం కావచ్చునేమో? ఈ ఉత్తరం వల్ల శ్రీ చంద్రశేఖర్‌కు, శ్రీ దేవీలాల్‌కు మధ్య సంబంధాలు చెడిన కొడతాయన్నమాట నిజమే. దానికి శ్రీ శేఖర్ సిద్ధంగానే వున్నారు. అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల్లో తన వర్గానికి పార్టీ టిక్కెట్లు యిప్పించుకునే పని పూర్తయిపోయింది కాబట్టి ఇక శ్రీ చంద్రశేఖర్‌కు ఎవరి అండా అక్కర్లేదు. తన వర్గంలో వెగ్గినవారు చాలు. అలాగే శ్రీ సింగ్ ప్రస్తుతం కొంత వరువు పోగొట్టుకోవడానికైనా సిద్ధంగా వున్నారు. కానీ పదవి పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేరని పార్టీలోని వారే అంటున్నారు. అందుకే మెహం నంమటనలపై మౌనం వహించాలని, వాటాలను పోటీ చేయనిస్తే ప్రజల గుణపాఠం నేర్పుతారని శ్రీ సింగ్ వర్గం తలపోస్తుంది. ఆయన ఎలాగూ ఎన్నికల్లో ఓడిపోతాడని, శ్రీ సింగ్ మౌనం వల్ల శ్రీ దేవీలాల్‌తో శత్రుత్వం నెత్తిన పడదని వారి భావన. దీనివల్ల బి.జె.పి., వామపక్షాలకు కూడా నష్టి చిహ్నకోవచ్చు, పైగా ఒక వేళ శ్రీ వాటాలా పదవిలో వుంటే బి.జె.పి.కి మరీ మంచిది. ప్రజల ప్రయత్నానికి, గత కాంగ్రెస్ (ఇ) ప్రయత్నానికి ఎమీ లేదా లేదనే బి.జె.పి. ప్రచారానికి కావలసినంత వరుకు దొరుకుతుంది.

పార్టీ అధ్యక్షు డెవరు?

ఒక వ్యక్తి ఒకే పదవిని ఎర్పరిహించాలనే మాత్రంతో జనతాదల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ప్రధాని శ్రీ వి.పి.సింగ్ అధ్యక్ష పదవిలో కొనసాగవలసి వస్తుందా? "ఒకే వ్యక్తి-ఒకే పదవి" సూత్రం ఎలా వున్నా పార్టీ అధ్యక్ష పదవిలో వుంటూ "మెహం" నంమటనలపై కోరు మెదపకుండా వుండటం కష్టసాధ్యం కనుక శ్రీ సింగ్ ఆ పదవిని వదులుకున్నారనే అరోపణలు లేకపోలేదు. శ్రీ చంద్రశేఖర్ చదరంగం ప్రారంభం కావటం, మెహంపై పార్టీలో గణనీయ సంఖ్యలో వాయకుల వ్యతిరేకత వ్యక్తం చేయడం వంటి సంమటనల నేపథ్యంలో యీనెల 4న పార్టీ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశం జరుగనున్నది.

ఇదే సమావేశంలో పార్టీ అధ్యక్ష పదవికి శ్రీ సింగ్ స్థానంలో ఎవరిని నియమించాలనే విషయమూ ప్రస్తావనకు రాకతప్పదు. అలాగే మెహం నంమటనలూ ప్రస్తావనకు వస్తాయి. శ్రీ అజిత్‌సింగ్‌ను శ్రీ దేవీలాల్ పార్లమెంటరీ లోక్సభ కార్యదర్శి పదవి నుండి తొలగించడం, ఆ స్థానంలో శ్రీ యశ్వంత్ సిన్హాను నియమించడం, మెహం నంమటనలపై రాజీపడరాదని శ్రీ సిన్హా ప్రధానికి శేఖ వ్రాయడం వీటన్నిటి దృష్ట్యా పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగడానికి అంగీకరించక పోవచ్చునని తెలుస్తున్నది. దానికి తోడు పార్టీలో ద్వైపంచిని పరిణామాలు తన అధికార కార్యకలాపాలకు అవకాశం లేకుండా చేస్తున్నాయని కూడా శ్రీ సింగ్ భావిస్తున్నారు. అయితే శ్రీ దేవీలాల్‌కు వ్యతిరేకంగా వున్న వర్గం అయనపై ఒత్తిడి తెచ్చి అధ్యక్షపదవిలో కొనసాగేటట్లు చేస్తుందా అనేది ప్రశ్న. దానికి కారణం-నేరుగా ఎవరో 'తావూ'తో తగువునడాలని కోరుకోకపోవడమే! కనుక గతంలో అనేక సందర్భాలలో తన "స్వంత నియమావళి"ని త్రోసిరాజన్న విధంగానే శ్రీ సింగ్ పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగుతారని పార్టీ వర్గాల అంచనా.

విజయ్‌కి శ్రీముఖం

చండీఘర్, ఏప్రిల్ 2 : ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్‌కు సంజాయిషీ నోటీసు యివ్వగలమనీ, తమ సంఘం మాజీ కార్యదర్శి పి.ఎల్. రెడ్డి, కోశాధికారి అనిల్‌జోషర్‌పై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోగలమని అఖిలభారత టెన్నిస్ సంఘం ఆదివారం ప్రకటించింది.

జపాన్-భారత్ జట్ల మధ్య జరిగిన డేవిస్ కప్ మ్యాచ్‌లు ముగిసిన అనంతరం అఖిలభారత్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు శ్రీ నట్వర్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ తమ సంఘం నిబంధనల ప్రకారం విజయ్ అమృత్‌రాజ్‌ను ఎందుకు సస్పెండ్ చేయరాదో కోరుతూ జతనికి సంజాయిషీ నోటీసు జారీచేయాలని కార్యవర్గం సంఘం నిర్ణయించిందని తెలిపారు.

అఖిలభారత టెన్నిస్ సంఘం పంపే నోటీసుకు విజయ అమృత్‌రాజ్ ఏప్రిల్ 18లోగా ప్రత్యుత్తర మివ్వటంలో విఫలమైతే అతడు సహజంగానే సస్పెన్షన్‌కు గురి అయినట్లు కాగలదని శ్రీ నట్వర్‌సింగ్ వివరించారు. గత 18 నెలలుగా తమ సంఘం విజయ్ చర్యలను గమనిస్తున్నదని అన్నారు.

మార్చి 29న ఇక్కడ సమావేశమైన కార్యవర్గ సంఘం విజయ్ కేసును సమీక్షించి అతనిపై క్రమశిక్షణా చర్యలను తీసుకోవలసిన సమయం ఆసన్నమైనదని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు.

అక్రమ కేసులపై 'దేశం' హెచ్చరిక

గుంటూరు, ఏప్రిల్ 2 (నవవార్త): పొన్నూరు నియోజకవర్గంలో తె.దే.పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కక్ష సాధింపుతో బనాయించబడిన కేసులను ఏప్రిల్ 10 వ తేదీ లోపల ఎత్తివేయని పక్షంలో ఆందోళన చేపట్టగలమని పలువురు తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు. మాజీ మంత్రి శ్రీ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి, మండలాధ్యక్షులు శ్రీ కె. సింగారావు, శ్రీ పెరవలి రమేష్, మండల ఉపాధ్యక్షులు శ్రీ డి.నాగేశ్వరరావు, శ్రీ లావు ఆదిశేషయ్య, శ్రీ చిన్నబ్బాయి, 24 గ్రామాల సర్పంచ్‌లు, 12 సొసైటీల అధ్యక్షులు, 15 మంది పాలసొసైటీ అధ్యక్షులు, 7గురు కౌన్సిలర్లు డి.వి.జి. శ్రీ రామలింగేశ్వరరావు, ఎస్.పి. శ్రీ వివేక్‌దుబేలకు స్వయంగా అందచేసిన వినతిపత్రాల్లో హెచ్చరించారు.

గార్డ్స్ కౌన్సిల్ కార్యవర్గం

విజయవాడ, ఏప్రిల్ 2 (నవవార్త): అఖిలభారత గార్డ్స్ కౌన్సిల్ విజయవాడ శాఖ జనరల్ బాడీ సమావేశం శనివారంనాడు జరిగింది. అందులో అధ్యక్షులుగా శ్రీ వి. జార్జి, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. వి. బి. ఆచార్యులు, ఎస్. వి. రాఘవరావు, కార్యదర్శిగా శ్రీ పి. అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా శ్రీ డేవిడ్ కెన్నిత్‌గ్రాబ్రిల్, అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ ఎస్. హెచ్. సుబ్రమణ్యం సంఘటనా కార్యదర్శిగా శ్రీయుతులు ఎస్. పద్మారావు, టి. వి. సింగ్, ట్రెజరర్‌గా శ్రీ వై. శ్రీనివాసరావులు ఎన్నికైనారు.

వొడంబడికపాటించని ఆకాశ'దర్శన్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో కిందటేడు ఆగస్టులో జరిగిన వొడంబడికను గత ఆరు నెలల నుండి ప్రభుత్వం పాటించడం లేదని ఆకాశవాణి, దూరదర్శన్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘ జీవిత సభ్యుడైన అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎం. వెంకట్రామన్ పేర్కొన్నారు. దీనికి నిరసనగా క్రిందటి నెల 10న మద్రాసులో జరిగిన దక్షిణమండల సమావేశంలో మరొక అందోళన కార్యక్రమం చేపట్టాలని పలువురు ప్రతినిధులు డిమాండ్ చేశారని ఆయన అన్నారు. అసిస్టెంటు ఇంజనీరు నుండి అసిస్టెంటు స్టేషన్ ఇంజనీరుకు ప్రమోషన్ విద్యార్హతలు కాకుండా అనుభవాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

రేపు దేశవ్యాప్తంగా ఆకాశవాణి, దూరదర్శన్ జోనల్ కేంద్రాల వద్ద శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తామని, ఈ నెల 13న మూకుమ్మడి సెలవు పెడతామని ఆయన వివరించారు. సమావేశంలో దూరదర్శన్ యూనిట్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. జఫరీ, ఆకాశవాణి యూనిట్ కార్యదర్శి శ్రీ ఆర్. చంద్రశేఖరరాజా శ్రీమతి జి. హేమలత పాల్గొన్నారు.

బాబూజీ జయంతి సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 :బాబూ జగజ్జీవన్‌రాం 83వ జన్మదినోత్సవాన్ని అతి వైభవంగా ఈ నెల 5న నిజాం కళాశాల ఎదుట బాబూ జగజ్జీవనరాం విగ్రహం వద్ద జరుపు నిశ్చయించినట్లు అఖిలభారత హరిజన లీగ్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆగమయ్య, బాబూ జగజ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టి. వి. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

స్వతంత్ర సమర యోధుడుగా రాజకీయ దురంధరుడుగా, ప్రముఖ పార్లమెంటేరియన్‌గా, సమతా వాదిగా పరిపాలనా దక్షుడుగా నవభారత నిర్మాతలలో ఒకరుగా, భారత ఉపప్రధానిగా నిమ్న కులాల విమోచనకు అభ్యుదయానికి నిరంతర ప్రయాసతో నిర్విరామంగా నాల్గు దశాబ్దాల కాలం కృషి చేసిన మహనీయుడు జగజ్జీవన్‌రాం అని వారు ఆయనను కొనియాడారు.

ఇట్టి మహానాయకుని జయంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయి బాబూజీ జయంతి సభను జయప్రదం చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బాబూజీ జయంతి సభను ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రారంభిస్తారు. ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం. చంద్రశేఖర్ హాజరవుతారు. రాష్ట్ర మంత్రులు శ్రీమతి గీతారెడ్డి, శ్రీమతి శమంతకమణి, కర్నాటక గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ బసవలింగప్ప సభకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

పాక్‌ని నిరోధించని బుష్ ప్రభుత్వం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 2 : పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని నివారించటంలో విఫలమైన బుష్ ప్రభుత్వం అమెరికా సెనెట్‌లో విమర్శలకు గురయింది.

ఫ్రాన్స్ నుండి కొత్తగా అణు రియాక్టర్‌ను సంపాదించాలని ఇస్లామాబాద్ నిర్ణయించటంతో అణు కార్యక్రమం విషయంలో పాకిస్తాన్ ముందుకు వెళుతున్నట్లు స్పష్టమయింది.

1978 లో అణు వ్యాప్తి నిరోధక చట్టం రూపొందించిన రిపబ్లికన్ పార్టి సెనెటర్ జాన్‌గ్లిన్ శుక్రవారం నాడు సెనెట్‌లో ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అణు విజ్ఞానాన్ని విక్రయించే దేశాలు పరిపూర్ణ రక్షణలకు పట్టుబట్టాలని, ఇందుకు బుష్ ప్రభుత్వం ఇతర దేశాలతో కలసి పనిచేయాలని కోరారు. అటువంటి అణురక్షణలను పాకిస్తాన్, భారత్‌లు ఆమోదించేటట్లు బుష్ ప్రభుత్వం కృషి చేయాలని గ్లిన్ తమ తీర్మానంలో కోరారు.

అణు రియాక్టర్లను పాకిస్తాన్, భారత్‌లకు విక్రయించే ఆలోచనలను విరమించాలని సోవియట్ యూనియన్, చైనా, ఫ్రాన్స్‌లను తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. తమ వద్ద వున్న అణు సదుపాయాలను పూర్తిగా శాంతియుత ప్రయోజనాలకే వినియోగిస్తామనే హామీనిచ్చేందుకు భారత్- పాకిస్తాన్‌లు నిరాకరించినందున రియాక్టర్ల అమ్మకం నిలిపివేయటం అవసరమని గ్లిన్ పేర్కొన్నారు.

భారత, పాకిస్తాన్‌లకు అణు రియాక్టర్లను విక్రయించాలని భావిస్తున్నట్లు సోవియట్ యూనియన్, ఫ్రాన్స్‌లు గత నెలలో ప్రకటించిన పూర్వరంగంలో ఈ తీర్మానాన్ని గ్లిన్ ప్రతిపాదించారు. అణు వ్యాప్తి నిరోధక ఒప్పందాలపై ప్రత్యక్ష దాడికి ఈ అమ్మకాలు నిదర్శనమని ఆ వ్యాసంలో పేర్కొన్నారు. పరిపూర్తి రక్షణలు లేకుండా అణ్వస్త్ర రహిత దేశాలకు అణు సౌకర్యాల అమ్మకం అణువ్యాప్తి నిరోధక ప్రయత్నాలను దెబ్బతీస్తాయని తీర్మానం తెలిపింది.

ఆకుపచ్చ కార్డులకోసమే మంత్రుల అస్తుల ప్రకటన

గుంటూరు, ఏప్రిల్ 2 (నవవార్త) : రాష్ట్ర మంత్రులు ఇటీవల ప్రకటించిన అస్తుల వివరాలు చూస్తుంటే గతంలో శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటించిన రాయితీల కోసం ఆకుపచ్చ కార్డులు పొందాలనుకుంటున్నారని భావించాల్సివస్తున్నది శాసనసభలో బి.జె.పి. పక్ష నాయకులు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు అదివారం నాడు ఆంధ్రపత్రికతో అన్నారు.

రు. 2ల కిలో బియ్యం, వస్త్రాలు పొందేందుకు ఆకుపచ్చ కార్డులు పొందే అర్హతకోసం అస్తులు ప్రకటించారని ఆయన పరిహసించారు.

మంత్రులు తమ అస్తులను ప్రకటించుకున్న తీరు చూస్తే, సమాజంలో పేరుకుపోయిన సల్లధనాన్ని ఎలా వెలికి తీస్తారని ఆయన ప్రశ్నించారు.

దేశం 'సభా' దుర్వినియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 2 : శాసనసభ వేదికను తెలుగుదేశం దుర్వినియోగం చేస్తున్నదని మాజీ మంత్రి శాసనసభ్యుడు శ్రీ పాలడుగు వెంకటరావు పేర్కొన్నారు.

ఆదివారం రాత్రి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, అసెంబ్లీలో బాధకరమైన వాతావరణాన్ని సృష్టించడం పట్ల మాత్రమే ఆ పార్టీ శ్రద్ధ వహిస్తున్నదని ఆ పార్టి ఇప్పటికే ప్రజలకు దూరమైన అపార్టిని మరింత పతనం చేస్తుందని ఆయన అన్నారు.

ప్రజాసమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారని, ప్రజల్లో కొత్త ప్రభుత్వం పట్ల దురభిప్రాయం సృష్టించాలనే పిచ్చి అభిప్రాయంతో ఆ పార్టీ వ్యవహరిస్తున్నదని శ్రీ పాలడుగు విమర్శించారు.

ఆ పార్టీలో పెత్తందారు విధానం వున్నదని, చంద్రబాబు లేవగానే పలువురు ఆ పార్టీ వారు లేచి ఒకే సారి మాట్లాడటం పాలకపక్ష సభ్యులను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడం మామూలై పోయిందని ఆయన అన్నారు.

తెలుగుదేశం మినహా తక్కిన ప్రతిపక్షాలు కొంత హుందాగానే వ్యవహరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

సభ మామూలుగా జరిగితే ఏదో సందర్భంలో గత ప్రభుత్వపు తప్పులు బయటకు వస్తూ వుంటాయని అవి రాకుండా కార్యకలాపాలకు అడ్డువడటం, విమర్శలను సహించే పరిస్థితిలో అపార్టి లేకపోవడంతో ఇదంతా చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజాప్రాతినిధ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య సమన్వయం లేదని, ఒకరంటే ఒకరికి పడదని ఆయన అన్నారు.

అసెంబ్లీని ఆపార్టీ శాసించగలమనుకొంటే, అదిసాగే వ్యవహారంకాదని శ్రీ పాలడుగు అన్నారు.

అసెంబ్లీ కార్యకలాపాలపై ఆ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన సూచించారు.

నల్గురి సజీవదహనం

హైదరాబాద్, ఏప్రిల్ 2 : వరంగల్ జిల్లాకు చెందిన రంగశాయిపేటలోని ఒక ప్రభుత్వ సారా దుకాణంలో ఆదివారం మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు.

30 వరకు సాగర్ నీరు సరఫరా చేయాలి

గుంటూరు, ఏప్రిల్ 2 (నవవార్త): నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద రెండవ పంటలైన అపరాలు, దాళవా పంటలకు సాగర్ కుడికాలువ ద్వారా నీరు విడుదల చేసే గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని, తెలుగుదేశం ఎం.ఎల్.ఎ.లు డా. కోడెల శివప్రసాదరావు, డా. మాకినేని పెద రత్తయ్య (పత్తిపాడు), శ్రీ నిమ్మగడ్డ శివరామకృష్ణప్రసాద్ (మాచర్ల), తెలుగుదేశం జిల్లా కార్యదర్శి శ్రీ కాకుమాను పెదపేరిరెడ్డి అందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన చర్యలు చెపట్టాలని వారు అదివారంనాడు మరో సారి ప్రభుత్వానికి టెలిగ్రాములు పంపారు. నెలా ఖరు వరకు నీరివ్వకపోతే రు. 13 కోట్లు నష్టం వాటిల్లుతుందని వారు చెప్పారు.

సాగర్ కాలువలో నీరు నిలిపివేసే గడువు ఏప్రిల్ 10వ తేదీతో ముగుస్తున్నందున సత్వర చర్యలు చేపట్టాలని, లేనిచో చేతికి వచ్చిన పంటను రైతులు కోల్పోయే అవకాశం వుందన్నారు.

వికాస్‌ను విడిచిపెడితే... కేసురద్దేకాక బహుమతికూడా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : మాజీమంత్రి, పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకటస్వామి మనుమడైన వికాస్ (8)ను కిడ్నాప్ చేసినవారు తిరిగి తమకు క్షేమంగా అప్పగిస్తే వారిమీద కేసులు ఎత్తివేయడమే కాకుండా, వారికి తగిన బహుమానం కూడా ఇస్తామని బాలుడి తల్లిదండ్రులు శ్రీమతి రరు, శ్రీ వినోద్ హామీ ఇచ్చారు.

ఆదివారంనాడు ఈ ప్రతినిధితో మాట్లాడుతూ ఎవరికి శత్రువుకాని బాలుడైన తమ కుమారుడ్ని దయతో, మానవతా దృష్టితో వదిలివేయాలని కిడ్నాపర్లకు వారు విజ్ఞప్తి చేశారు.

గత రెండు రోజులుగా ఆ బాలుని తాత, బామ్మలు, దిగులుతో భోజనం మానేసి మంచం పట్టారని వారు చెప్పారు. ఇదివరకు తమ మరో కుమారుడు 3 సంవత్సరాల వయస్సులోనే ప్రమాదవశాత్తు మంచినీటి టాంకులో పడి మృతి చెందాడని, ఆ సంఘటన నుంచి ఇంకా కోలుకోకముందే వికాస్‌ను కిడ్నాప్ చేయడాన్ని తాము తట్టుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకటస్వామి మనుమడైన వికాస్‌ను పబ్లిక్ స్కూల్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఆదివారం శ్రీ జి. వెంకటస్వామి స్పీకర్ శ్రీ శ్రీ రామచంద్రారెడ్డి, మంత్రులు శ్రీ వి. హనుమంతరావు, శ్రీ ఎస్. వెంకటరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీమతి మణెమ్మ, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ కుసుమకృష్ణమూర్తి, శ్రీ బాలగౌడ్, శ్రీ కె.ఎస్. రావు, డా. విశ్వనాథమ్, శ్రీ ఆర్. సురేంద్రరెడ్డి, శ్రీ నంది ఎల్లయ్య, శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, రాజ్యసభ సభ్యుడు శ్రీ హామీద్ తదితరులు పరామర్శించారు. పలువురు శాసనసభ్యులు కూడా వెంకటస్వామిని కలిశారు. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేటి ఉదయం వెంకటస్వామితో టెలిఫోన్‌లో మాట్లాడినట్లు అక్కడవారు చెప్పారు.

ఇదిలా ఉండగా నగరంలో పోలీసులు శ్రీ రాజీవ్‌గాంధీ రాక సందర్భంగా విమానాశ్రయానికి బందోబస్తు కోసం వెళ్లారు. బాలుడి విషయం గురించి తెలుసుకుందామంటే ఒక్క పోలీసు అధికారి కూడా దొరకలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ

మండల అటవీశాఖాధికారి వారి కార్యాలయము
లాగింగు మండలము, కొయ్యలగూడెం.

లేఖసంఖ్య 429/90/ఇ3, తేది. -3-1990

వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది కలప మరియు వెదురు కొనుగోలు దారులందరికి తెలియజేయునది ఏమనగా లాగింగు డివిజను, కొయ్యలగూడెం వారి అధీనములో ఉన్న ప్రభుత్వ కలప మరియు వెదురు అడితి, కొయ్యలగూడెం నందు ఈ దిగువ చూపిన తేదీలలో ఉదయము గం. 9-00 లకు లాగింగు డివిజన్, కొయ్యలగూడెం శ్రీ మండల అటవీశాఖాధికారి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరి ఏ అధికారిచే గాని వెదురు మరియు కలప బహిరంగముగా వేలము చేయబడునని తెలియచేయడమైనది. వేలము షరతులు వివరములు తెలుసుకోగోరువారు శ్రీ మండల అటవీశాఖాధికారి, లాగింగు డివిజన్ కొయ్యలగూడెం వారి కార్యాలయం నుండి గాని, అటవీ క్షేత్రాధికారి, ప్రభుత్వ కలప మరియు వెదురు అడితి, కొయ్యలగూడెం వారి నుండి గాని కార్యాలయము పనిచేయు వేళల నందు తెలుసుకొనవచ్చును.

వేలమునకు పెట్టబడు సుమారు వెదురు మరియు కలప

వేలము తేది	వేలమునకు పెట్టబడునుమారు పరిమాణము: వెదురు	కలప		వేలము స్థలము
12-4-90	ఉదయం	50,000నెం	50మ.మీ	ప్రభుత్వ కలప మరియు వెదురు అడితి, కొయ్యలగూడెం
26-4-90	9-00లకు	50,000నెం	50మ.మీ	
12-5-90	ఉదయం	50,000నెం	50మ.మీ	
26-5-90	9-00లకు	50,000నెం	50మ.మీ	
12-6-90	ఉదయం	50,000నెం	50మ.మీ	
26-6-90	9-00లకు	50,000నెం	50మ.మీ	

వేలమునకు పెట్టబడు సరియగు పరిమాణము వేలమునకు ముందుగా తెలియచేయబడును. కలప మరియు అమ్మకమునకు ఏ

ఎండవేళ భద్రాద్రి రాముని పెండ్లి వేడుక కనులార గాంచగా వచ్చెడి భక్తజనావళికి సేదదీర్చగా వెలసెడి చలువ పందిళ్లు ఫొటో : వెంకట్

రామనవమికి భద్రాద్రిలో భారీ ఏర్పాట్లు

విజయవాడ, ఏప్రిల్ 2 (నవ వార్త): ఈ 4న శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి రాముని కళ్యాణానికి ఈ సంవత్సరం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు భద్రాచలం దేవాలయ నిర్వహణాధికారి శ్రీ డి.వి. సుబ్బారావు తెలిపారు.

ఇంతకు ముందులా వి.ఐ.పి.లకు పాసులు ఇవ్వడం లేదని, అందరూ సాధారణంగా దేవుని కళ్యాణం తిలకిస్తారని ఆయన తెలిపారు. యాత్రికులకు మంచి నీళ్ళు, పారిశుద్ధ్యం విషయంలో ఎట్టి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీసుబ్బారావు తెలిపారు.

కేవలం మంచినీళ్ళ కోసం 3 ట్యాంకర్లు ఏర్పాటు చేశామని, స్టేడియంలో మొత్తం పందిళ్ళు వేశామని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం 3 లక్షల మంది భక్తులు రాగలరని అంచనా వేస్తున్నారు.

మార్చి 27 నుంచి ఏప్రిల్ 11 వరకు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా రు. 10 లక్షలు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. భద్రాద్రి సంవత్సర ఆదాయం రు. 75 లక్షలు.

స్టేడియంలో కూర్చున్న అందరికీ స్వాములవారి కళ్యాణం తిలకించే అవకాశం కల్పించేందుకుగాను 30 క్లోజ్‌డు సర్క్యూట్ టీ.వి.లను ఏర్పాటు చేస్తున్నామని కూడా శ్రీ సుబ్బారావు తెలిపారు.

ఒక కోటి రూపాయల వ్యయంతో స్వామివారి వజ్రకిరీటం చేయించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. 2 కిలోల బంగారం దేవాలయం వారి వద్ద ఉంది. మిగిలిన సొమ్ము దాతలనుంచి తీసుకోవాలని తలచగా, ఆ కార్యక్రమం పూర్తికాలేదు. దాతలను చూడవలసిందిగా ప్రభుత్వానికి దేవాలయం వారు విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ గోదావరిలో ఈ పండుగ సందర్భంగా లక్షల మంది పుణ్యస్నానమాచరిస్తారని తలుస్తున్నారు. గత సంవత్సరం పొద్దులు దాటి ముందు కెళ్ళడం వల్ల ఇద్దరు మునిగిపోయారు కూడా. ఈసారి చాలా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకొంటున్నామని, గజ ఈతగాళ్ళను కూడా ఏర్పాటు చేస్తున్నామని శ్రీ సుబ్బారావు తెలిపారు.

ఏటేటా జరిగే భద్రాద్రి రాముని కళ్యాణ మహోత్సవానికి సాంప్రదాయంగా వస్తున్న లాంఛనాలు తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ముత్యాల తలంబ్రాలు తీసుకొని బుధవారం ఉదయం 8 గంటలకు పాలికాప్టర్‌లో భద్రాచలం చేరుకొంటారు. ఈ కళ్యాణ మహోత్సవం పై ఆకాశవాణి ప్రత్యేక వ్యాఖ్యానం ఉంటుంది.

తల్లి ఒడినుండి చెత్త కుండీలోకి

తల్లి ఒడిలో చనుబాలు తాగుతూ, లాలిపాటలు, కోకాట్టే చేతిగాజుల నవ్వులు వింటూ విదరోయి కలలు కనాల్సిన ఒక చిన్నారి పుట్టి ఏడురోజులు నిండకుండానే సృష్టిలోని కల్మషత్వాన్ని, పశుత్వాన్ని జీర్ణం చేసుకోవాల్సి వచ్చింది. చిరు ప్రాయంలోనే తిరస్కారాన్ని ఎదురుకోవాల్సి వచ్చింది. ఏడు రోజుల జీవితంలో ఆ పసికందు వందేళ్ళ అనుభవాన్ని గడించింది.

ఉదగమండలంలో దారిపక్క చెత్తకుండీలో ఈ శిశువు కనిపించింది. దారంట వెళ్తున్న ఒక స్కూల్ టీచర్‌కి పాప ఏడుపు వినిపించగా ఆమె పాపను పోలీసులకు అప్పజెప్పింది. తల్లి ఆచూకీ తెలుసుకోలేకపోయారు.

తల్లి గుండె పాషాణం అయినా మానవత్వం నశించిపోలేదంటూ నలుగురు వ్యక్తులు శిశువును దత్తతు తీసుకోడానికి ముందుకి వచ్చారు. వారిలో ఒకరికి బిడ్డను అప్పగించి పోలీసులు తమ బాధ్యతను నెరవేర్చారు.

సి.బి.ఐ. అదనపు డైరక్టర్‌గా సేథ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : సి.బి.ఐ. అదనపు డైరెక్టరుగా శ్రీ ఎన్. కె. సేథ్ సోమవారం పదవీ బాధ్యత స్వీకరించారు. ఆయన ఇంతకుముందు పూనాలో పోలీసు కమీషనర్‌గా పనిచేసారు.

ఆయన 1978 నుండి 1984 వరకు ఢిల్లీ, బొంబాయిలలో సి.బి.ఐ.లో డి.ఐ.జి.గా పనిచేసారు.

కేరళ పోలీసు, దక్షిణరైల్వే జట్లకు బాస్కెట్‌బాల్ టైటిల్స్

అల్వాయ్, ఏప్రిల్ 2 : ఇక్కడ జరిగిన 7వ ఫెడరేషన్ కప్ బాస్కెట్‌బాల్ పోటీలలో పురుషుల విభాగంలో కేరళ పోలీసు జట్టు మహిళల విభాగంలో దక్షిణ రైల్వే జట్లు టైటిల్ గెలుచుకున్నాయి.

పురుషుల విభాగంలో కేరళ పోలీసు జట్టుకు, వెస్టర్నిన్ కమాండ్ జట్టుకు మధ్య పోటీ అత్యంత రసవత్తరంగా, పోటా పోటీగా సాగింది.

వోల్వో టెన్నిస్ విజేత ఛాంగ్

చికాగో, ఏప్రిల్ 2 : ఇక్కడ జరిగిన వోల్వో చికాగో టెన్నిస్ పోటీలలో రెండవ సీడెడ్ మైఖేల్ ఛాంగ్ టైటిల్ గెలుచుకున్నాడు.

ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్ పోటీలో అమెరికాకు చెందిన ఛాంగ్ 7-6, 1-6, 6-4 తేడాతో తమ దేశానికి చెందిన జిమ్‌గ్రాబ్‌ను ఓడించాడు.



అయితే ఈమ్యాచ్‌లో గెలిచేందుకు ప్రపంచంలో 9వ శ్రేణిలోనూ, ఈ పోటీలలో రెండవ సీడెడ్‌గాను ఉన్న మైఖేల్ ఛాంగ్ చాలా ప్రయాసపడవలసి వచ్చింది. 18 ఏళ్ల వయస్సు ఉరకలు వేస్తున్న ఛాంగ్‌కు ప్రపంచంలో 35వ ర్యాంక్‌లో ఉన్న 25 ఏళ్ల గ్రాబ్ ముచ్చెమటలు పట్టించాడు.

తొలి సెట్ నుండి పోటీ అత్యంత రసవత్తరంగా, పోటా పోటీగా సాగింది. ఇరువురూ ఈ మ్యాచ్‌లో గెలిచి ఎలా గైనా టైటిల్ సాధించి తీతిరాలనే పట్టుదలతో ఆడసాగారు. ఒక్కొక్క గేమ్‌లో ఒక్కొక్కరు గెలిచారు. చివరకు ఛాంగ్ ఈ సెట్‌ను 7-6 తేడాతో గెలుచుకున్నారు.

ఇక రెండవ సెట్‌లో గ్రాబ్ పూర్తి ఫారమ్‌లోకి వచ్చి ఆడటం ప్రారంభించాడు. సెమీఫైనల్‌లో ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాడు ఇవాన్ లెండిల్‌ను ఓడించి సంచలనం సృష్టించిన గ్రాబ్ ఆట తీరు చూడముచ్చటగా ఉంది. దీనికి తోడు ఛాంగ్ కొంత తొట్రుపాటుతో ఆడసాగాడు. ఈ సెట్‌లో గ్రాబ్ 6-1 తేడాతో గెలుపొందాడు. దీనితో స్కోరు సరిసమానమైంది.

ఇక కీలకమైన 3వ సెట్‌లో ఛాంగ్ తిరిగి అద్భుతంగా ఆడాడు. ఈ సెట్‌లో ఛాంగ్ 6-4 తేడాతో కైవసం చేసుకోవడంతో అంతిమ విజయం ఛాంగ్‌కే దక్కింది.

ఛాంగ్‌కు 1990లో టైటిల్ గెలుచుకోవడం ఇదే ప్రథమం. అతనికి ప్రథమ బహుమతిగా 50 వేల డాలర్లు లభించింది. రన్నర్‌గా వచ్చిన గ్రాబ్‌కు 25 వేల బహుమతి మొత్తం లభించింది.

మలీవాపై సెలెస్ విజయం

శాన్‌ఆంటోనియో (టెక్సాస్), ఏప్రిల్ 2 : అమెరికాకు చెందిన మోనికా సెలెస్ 6-4, 6-3, తేడాతో బల్గేరియాకు చెందిన మాన్యుయేలా మలీవాను ఓడించి అమెరికా మహిళల హార్ట్ కోర్ట్ ఛాంపియన్‌షిప్ సాధించింది.

గత వారం జరిగిన స్టేయర్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలో కూడా సెలెస్ టైటిల్ గెలుచుకుంది.

ఈ పోటీలో గెలుపొందిన సెలెస్‌కు 45 వేల డాలర్లు బహుమతిగా లభించింది.

మలేషియాపై హాంగ్‌కాంగ్ గెలుపు

కౌలాలంపూర్, ఏప్రిల్ 2 : ఇక్కడ జరుగుతున్న ఆసియా-ఓషనియా జోన్ గ్రూప్ 2 డేవిస్ కప్ టెన్నిస్ పోటీలో హాంగ్‌కాంగ్ 4-1 తేడాతో మలేషియాను ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకుంది.

రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లో వి. సెల్వం 7-6, 6-4 తేడాతో కోలిన్ గ్రాంట్‌పై గెలుపొంది తమ జట్టును అన్ని మ్యాచ్‌లలో ఓడిపోయే పరాభవం నుంచి తప్పించాడు. ఈ మ్యాచ్ దాదాపు మూడు గంటలపాటు కొనసాగింది.

విశాఖ 'దేశం'లో నాయకత్వంపై అసంతృప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (నవ వార్త): విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. డిప్యూటీ మేయర్‌గా శ్రీ చిన్నారావు కొనసాగడం పట్ల కార్పొరేటర్లలో అసంతృప్తి వుందని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. గంగిరెడి పేర్కొన్నారు. రొటేషన్ పద్ధతిపై డిప్యూటీ మేయర్ పదవి కొనసాగాలని కార్పొరేటర్లు కోరుతూ వచ్చారని, ఆ విషయం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు దృష్టికి తీసుకువెళ్ళామని, ప్రభుత్వ ఆదేశాల కారణంగా ఏమీ చేయలేకపోయామని శ్రీ గంగిరెడ్డి అన్నారు.

శ్రీ కె. గంగిరెడ్డి రాజీనామాల గూర్చి వివరిస్తూ, మేయర్ కంటె పార్టీ అధ్యక్షుడిగా బాధ్యత వహించవలసింది తానేనని, కార్పొరేషన్ స్థాయీ సంఘం ఎన్నికలో ముగ్గురు తెలుగుదేశం కార్పొరేటర్లు, ఒక మిత్రపక్షానికి చెందిన సి.పి.ఐ. కార్పొరేటరు ఓడిపోవడానికి బాధ్యత వహిస్తూ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని శ్రీ గంగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థాయీ సంఘం సభ్యత్వానికి పోటీచేసి ఓడిపోయిన కార్పొరేటర్లలో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ జి. ఆనందరావు, శ్రీ ఎం. అప్పారావు, శ్రీ ఎన్. పార్వతి, మిత్రపక్షం సి.పి.ఐ.కు చెందిన శ్రీ రిక్కా ప్రసాదరెడ్డి ఉన్నారు. కార్పొరేటర్లు రాజీనామాలు మున్సిపల్ కమీషనర్‌కు సమర్పించారని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెలిపారు. అయితే ఈ రాజీనామాలు ఎంతవరకూ సమంజసమో ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసి వుందని అన్నారు. మేయర్ రాజీనామా గూర్చి మాట్లాడుతూ ఆయన రాజీనామా సమంజసం కాదని అన్నారు. 5 ఏళ్ళు పాలించమని ప్రజలు అధికారం ఇస్తే మధ్యలో వెళ్లిపోవడం సమంజసం కాదని అన్నారు.

ముదిరిన ముసలం

(1వ పేజీ తరువాయి)

కార్పొరేటర్లు చేసిన తప్పుకు మేయరు రాజీనామా చేయడం సరికాదన్నారు. కార్పొరేషన్‌లో కాంగ్రెస్ (ఐ) సభానాయకుడు శ్రీ వై. మరియదాసు, ఇతర కార్పొరేటర్లు శ్రీ కె. ఎస్. మూర్తి, శ్రీ సన్యాసినాయుడు, శ్రీ కె. ప్రసాదరావులు మేయరు శ్రీ సుబ్బారావును కలిసి రాజీనామాను ఉపసంహరించుకోవాలని అభ్యర్థించారు. మీరు చేసిన రాజీనామాను ఆమోదించవలసింది సమావేశంలో కార్పొరేటర్లేనని వారు గుర్తు చేశారు.

జిల్లా జనతాదళ్ అత్యవసర సమావేశం అధ్యక్షుడు శ్రీ కె.వి. చలపతిరావు అధ్యక్షతన జరిపి రాజీనామా ఉపసంహరించుకోవాల్సిందిగా మేయరును కోరుతూ తీర్మానించారు.

స్థాయీసంఘం చైర్మన్ ఎంపికకు ఇంకా తేది నిర్ణయించలేదు.బహుశా 5వ తేది కావచ్చునని అనధికారవర్గాల భోగట్టా. చైర్మన్ ఎన్నిక సమావేశం ఎజెండా విరుదలైతే మళ్లీ కలకలం బయలుదేరుతుంది.

ఇప్పుడు ఈ స్థాయీ సంఘంలో కాంగ్రెస్(ఐ), తెలుగుదేశం పార్టీలకు చెరి 4 ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు కూడా చైర్మన్ కాస్టింగ్ వోటుతో తెలుగుదేశం చైర్మన్ పదవిని గెలుచుకోవచ్చు.అయితే తె.దే. నుండి ఒకరిని బయటకు లాగి అతడికే చైర్మన్ పదవిని కట్టబెడతారని ఆ విధంగా తె.దే.పార్టీని మరోసారి ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది.

తెలుగుదేశం పార్టీ వాదిగా పిలవబడుతున్న 47వ వార్డు కార్పొరేటర్ శ్రీ సత్యనారాయణ ఇండిపెండెంట్‌గా ఎన్నికయ్యారు. ఆయన తెలుగుదేశం పార్టీ వాదిగా చేలామణి అవుతున్నారు. ఆయనకు స్థాయీ సంఘం చైర్మన్ అయ్యే అవకాశం లభించగలదని భావిస్తున్నారు.

'తేనెటీగ' రికార్డింగ్ సందర్భంలో ఎం.నంద్‌కుమార్, రాజేంద్రప్రసాద్, సురేష్, గురుప్రసాద్, బి.వి.రామారావు.

"తేనెటీగ" రికార్డింగ్ ప్రారంభం

సుప్రియా క్రియేషన్స్ 'తేనెటీగ' చిత్రం కోసం ఎ.వి.ఎం. 'జి' థియేటర్లో

"కిచ్చాం గిచ్చాంచ - కిచ్చాం గిచ్చాంచ.. "

అనే పాటతో రికార్డింగ్ ప్రారంభమయింది. వెన్నెలకంటి రాసిన ఈ గీతాన్ని నాగూర్‌బాబు, చిత్ర పాడగా విద్యాసాగర్ సంగీత సారథ్యం వహించారు.

విశాఖలో ఏప్రియల్ 21వ తేదీన షూటింగ్ ప్రారంభించి మే 20వ తారీఖు వరకు ఈ చిత్రం ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది. ఈ చిత్రాన్ని వినూత్న పద్ధతిలో తయారు చెయ్యడానికి కృషి చేస్తానని దర్శకులు నందకుమార్ చెప్పారు. ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్ పూర్తిగా ఒక పాటను పాడడం విశేషం.

రాజేంద్రప్రసాద్ సరసన రేఖ, ఖుష్‌బూ, సితార నాయికలుగా నటించే యీ చిత్రంలో డిస్కోశాంతి, కుయిలీ, బ్రహ్మానందం, 'కళ్లు' చిదంబరం ప్రధాన పాత్రలు నటిస్తున్నారు.

ఛాయ : వి. సురేష్ కుమార్, కళ : సూర్యకుమార్, నృత్యాలు : శివశంకర్, కళ, స్టిల్స్ : సెబాస్టియన్, అసోసియేట్ : టి.వి. రామకృష్ణ, సి. రవీంద్రనాథ్ గోపాల్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : బి. సురేష్.

నిర్మాతలు : జె.వి. రామారావు, ఉద్దండ గురుప్రసాద్, సమర్పణ : సి.ఆర్. రాజారెడ్డి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : ఎం.నందకుమార్.

సినిమా

"ప్రభుత్వం సహకరిస్తే స్టూడియో నిర్మిస్తా"

— రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్ 'ఎప్పుడూ నేను ఆంధ్రదేశం హీరోనే ఇంతకుముందు కూడా నా చిత్రాలు ఎక్కువగా ఆంధ్రలోనే షూటింగ్ జరుపుకునేవి' అన్నారు హీరో రాజేంద్రప్రసాద్ ఈమధ్య "మామ అల్లుడు" చిత్రం షూటింగ్‌లో కల్సినప్పుడు.

ప్రభుత్వం సహకరిస్తే విశాఖపట్నంలో కాని, విజయవాడలో కాని స్టూడియో నిర్మిస్తాను. ఈ స్టూడియో సరికొత్త పద్ధతిలో ఓపెన్ స్టూడియోగా ఉంటుంది అన్నారు రాజేంద్రుడు.

త్వరలోనే ఈ విషయం గురించి పెద్దలతో చర్చించనున్నట్లు రాజేంద్రప్రసాద్ చెప్పారు.

ఏప్రిల్ 1 నుండి రాజేంద్రప్రసాద్ విశాఖలోనే ఉంటారు.

- కె. ఉమామహేశ్వరరావు

అత్యాచారాలు పెరగడంపై ఆర్.పి.ఐ. ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 2 : రాష్ట్రంలో ఏ కులంవారు అధికారంలో వున్నా, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారిని పట్టించుకుంటున్న జాడలే దని అంటూ, వారిపై అత్యాచారాలు అధికం అవుతూ వుండటం పట్ల రివల్లికన్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.

యునైటెడ్ రివల్లికన్ పార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ ఇ.వి. చిన్నయ్య అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

సోమవారం పత్రికలవారికి ఆ తీర్మానాలను అధ్యక్ష కార్యదర్శులు శ్రీ చిన్నయ్య, శ్రీ పి. బాలకృష్ణ పత్రికల వారికి వెల్లడిస్తూ విజయవాడలో జూన్‌లో రాష్ట్రస్థాయి పార్టీ సదస్సు జరుగుతుందని, జాతీయ నాయకులు పాల్గొంటారని తెలియజేసారు.

పార్టీ అనుబంధ మహిళ, విద్యార్థి యువజన, కార్మిక, సమత సైనిక దళ్ విభాగాలను పునర్వ్యవస్థీకరించనున్నట్లు వారు చెప్పారు.

డా. అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ప్రకటనపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఆ మహామహునికి ఈ బిరుదు అతి చిన్నదని వారు వ్యాఖ్యానించారు.

భూమిశిస్తును రద్దు చేస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని, అయితే ఇప్పటి ప్రభుత్వం బలవంతంగా తిరిగి వసూళ్లు చేస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేసారు.

స్కూలర్ షిప్‌ల విడుదలలో జరుగుతున్న జాప్యం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

శ్రీ కోనాడ సూర్యప్రకాశరావు అధ్యక్షుడుగా, శ్రీ రామకృష్ణ కార్యదర్శిగా జూన్ మహోత్సవ నిర్వహణకు ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది.

హాస్పిస్‌సాగర్‌లో మునిగిపోయిన బుద్ధ విగ్రహాన్ని వెలికితీసి వైశాఖ పూర్ణిమనాడు ప్రతిష్ఠింపచేయాలని రివల్లికన్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

బోగస్ కుల సర్టిఫికెట్ల జారీని అరికట్టాలని, అదే సమయంలో సర్టిఫికెట్ల జారీని సులభతరం చేయాలని సమావేశం కోరింది.

పంజాబ్ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

ఉంటుందని అడుగగా, ప్రధాన మంత్రి, "మనం వారికి సబబయిన వ్యవధిని ఇవ్వాలి" అన్నారు.

మేహం విషయంలో దేవీలాల్ అజిత్ తగాదాపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించి, ప్రధానమంత్రి "పార్టీ వ్యవహారాలను పరిష్కరించుకోటానికి మేము, సమిష్ట వివేచనను వుపయోగించాలి, వుపయోగిస్తాము అని చెప్పారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ-సి.ఎ.సి.- ఏప్రిల్ 4 లేదా 5న సమావేశం అవుతుంది, అని చెప్పారు."

హర్యానాలో నాయకత్వం మార్పు చేయాలని సిఫార్సు చేస్తూ "మేహం"పై అజిత్‌సింగ్ కమిటీ తయారు చేసిన నివేదిక ఖరారు చేశారా, అనిఅడుగ్గా ప్రధాని "పార్టీ వ్యవహారాలు అన్నిటిలో, సి.ఎ.సి. ఖరారు నిర్ణయం చేస్తుంది" అని చెప్పారు.

సేషనల్ ఫ్రంట్ ప్రభుత్వపు ప్రప్రథమ బడ్జెట్ ప్రతిభావంతంగా లేదనీ బడ్జెట్ నూతన దృక్పథంతో కూడి లేదనే విమర్శను ప్రస్తావించి, ప్రధాని, "స్వల్పకాలిక చర్యలు గైకొనకుండా విరమించాము" అన్నారు. స్వల్పకాలిక చర్యలు తక్షణ ఉపశమన కారకాలు కావచ్చు గాని, ఆఖరికి ఆర్థిక స్వాతంత్ర్యం వదులుకోవలసిన ప్రమాదానికి దారితీయగలదని, ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

"అయినా అదే సమయంలో, పన్ను మినహాయింపు పరిమితిని, రు.22 వేలకు పెంచడం లాంటి మధ్యతరగతి ప్రజలకు ఉపశమకర చర్యలు కొన్ని తీసుకోటం జరిగిం"దని చెప్పారు.

వాగ్దానానికి అనుగుణంగా, ఆ పరిమితిని రు. 30 వేలకు ఎందుకు పెంచలేదు? అని అడుగ్గా, మినహాయింపు పరిమితికీ, తలసరి ఆదాయానికీ పొంతన వుండదని అన్నారు. తలసరి ఆదాయం చాలా తక్కువగా, ఏడాదికి రు. 468 మాత్రమే వుంది.

"ఎన్నికలలో చేసిన హామీలు, ఇచ్చిన మాటలకి కట్టుబడే వుంటాము, వాటిని మన్నిస్తాము, కాని నెమ్మదిగా నెమ్మదిగా ఒక్కొక్క అడుగు వేస్తూవెడతాము" అని ప్రధాన మంత్రి సృష్టం చేశారు.

14న అంబేద్కర్ ఉత్సవాలు జరపండి

అమలాపురం, ఏప్రిల్ 2 : (నవ వార్త): ఈ సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలు జరపాలని, అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల నిర్వాహణ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ మాక్ అమల్‌కుమార్, డాక్టర్ భీమారావు విజ్ఞప్తి చేసారు. ఈ ఉత్సవాలలో దేశాది సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు పాల్గొని దేశంలోని విజయవంతం చేయాలని వారు కోరారు.



ఉదయం:
6-00: యు.జి.సి. కార్యక్రమాలు
7-00: ఉదయంప్రసారాలు
9-00: టెలిస్కూల్
మధ్యాహ్నం:
1-00: మధ్యాహ్నం ప్రసారాలు
సాయంత్రం:
5-30: సీతాకళ్యాణం-హరికథ
6-30: ఆరోగ్యంపై కార్యక్రమం
6-45: వ్యవసాయదారుల కార్యక్రమం
7-00: సువర్ణ భారతం
7-30: తెలుగులో వార్తలు
7-45: 'ఓ యింటి గోల' తెలుగు నాటకం
7-55: అసెంబ్లీ కార్యక్రమాలు
8-05: నాటకం తరువాయి భాగం
జాతీయ కార్యక్రమాలు:
8-40: సమాచార్
9-00: మంజిల్ అప్నీ అప్నీ సీరియల్
9-30: ఆంగ్లంలో వార్తలు
9-50: సంసద్ సమాచార్
10-00: మౌలానా ఆజాద్ సీరియల్
10-30: పార్లమెంట్ వార్తలు
10-40: రామాయణపథ్
11-15: ముఖ్యాంశాలు

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Editorial Adviser S. Radhakrishna, Editor G. Sreeramamurthy, (Vijayawada), Phones:Business:61247, 61248, Editorial: 75667.

పాలిటెక్నిక్ & APRJC
గత 9 సం॥లుగా అనేక ఉన్నత రాంకులు సాధిస్తున్నామని సంతోషముతో తెలియజేయుచున్నాము
అనుభవజ్ఞులైన లెక్చరర్లచే శిక్షణ. 5-4-90 నాడు తరగతులు ప్రారంభం
S.S.C సప్లిమెంటరీ కోచింగ్. 9-4-90 నుండి 27-5-90 వరకు
ASM స్కూల్ ఆఫ్ మేథమాటిక్స్ & సైన్సెస్
వినాయక థియేటర్ వద్దనుండి
Ph: 470563 డైరెక్టర్. A.S.MANI. B.Sc., B.Ed., C.C.P.

Storming the Stalls Soon

A Handy Encyclopaedia of G.K.
PATRIKA YEAR BOOK 1990

THE PATRIKA YEAR BOOK IS OF COURSE full of Facts and Figures!

It gives plenty of them.
Important and up-to-date information about the countries of the world.

* Population
* Natural Resources
* Industrial Production
* Per Capita Income
* Life Expectancy
* Brief Histories
* Flags of the Nations

Social Sciences
* Economics



* History
* Geography
* Political Science

Also On
* Computers
* Pollution
* Noble Prizes
* Labour & Industrial Law
* Rural Development
* Sports and Games

Physical Sciences
* Chemistry
* Physics

Natural Sciences
* Botany
* Forestry
* Zoology

* Moreover a useful section on General Knowledge Highly improved over the earlier editions! This is not all!
* A large Question Bank is provided at the end of the book.
It is particularly useful for the candidates preparing for examinations like, IAS., Bank PO's, Service Commissions etc., Essays, we have produced-though concise, are well informative.
In one word say it.....
A handy encyclopaedia....!
* Above all the reading matter is electronically set up and printing is by Offset. The Year Book will be in the market by March 1990.

Single Copy Rs. 30/-

ANDHRA PATRIKA
Gandhi Nagar VIJYAWADA-520 003
Domalguda HYDERABAD-500 029